# శుభోదయం

ప్రతీ అక్షరం..ప్రజా సమరం......!

WWW.SUBHODAYAMDAILY.COM

అమరావతి,హైదరాబాద్, సంపుటి : 01, సంచిక : 335, పేజీలు : 08, ఎడిటర్ : వి. శ్రీనివాసరావు (6281773157) ఆదివారం - 16 - ఫిబ్రవరి - 2025




## ఇద్దరూ కలిసి రాష్ట్ర రైతులను నిండా ముంచారు: షర్మిల

- రైతుల ఆత్మహత్యల్లో ఏపీది మూడోస్థానం అని షర్మిల వ్యాఖ్యలు
- రైతులు గిట్టుబాటు ధరల్లేక అల్లాడుతున్నారని వెల్లడి
- చంద్రబాబు, జగన్ ధరల స్థిరీకరణ నిధి పేరిట మోసం చేశారని విమర్శలు

# రూ.1 లక్షతో టికెట్ కొంటేనే నన్ను అనుమతించారు

## ఎన్టీఆర్ ట్రస్ట్ ఆధ్వర్యంలో మ్యూజికల్ నైట్

అమరావతి: ఎన్టీఆర్ ట్రస్ట్ విజయవాడలో నిర్వహించిన యుఫోరియా మ్యూజికల్ నైట్ కార్యక్రమానికి ఏపీ సీఎం చంద్రబాబు హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ, తలసేమియా బాధితులకు సహాయం చేసేందుకు ఈ కార్యక్రమం ద్వారా నిధులు సేకరించాలన్న ఎన్టీఆర్ ట్రస్ట్ మేనేజ్ మెంట్ ను, సిబ్బందిని అభినందిస్తున్నానని తెలిపారు. ఈ మ్యూజికల్ నైట్ కార్యక్రమాన్ని చూసిన తర్వాత ఎన్టీఆర్ ట్రస్ట్ మేనేజింగ్ ట్రస్టీ నారా భువనేశ్వరిపై మరింత నమ్మకం పెరిగిందని అన్నారు. హెరిటేజ్ ను సమర్థవంతంగా నడిపించడమే కాదు, ఈ ఎన్టీఆర్ ట్రస్ట్ ను కూడా





సమర్థవంతంగా నడిపించే శక్తి ఆవిడకు తండ్రి నుంచి వచ్చింది అని వివరించారు. ఎన్టీఆర్ ఎంత మొండి ఘటమో, భువనేశ్వరి కూడా అంతే మొండి ఘటం అని చంద్రబాబు చమత్కరించారు. నాడు ఎన్టీఆర్ ఏ విపత్తు వచ్చినా ఆదుకోవడంలో



ముందుండేవారని కొనియాడారు. ఆయన స్ఫూర్తి మనలో ఉందని తెలిపారు. ఇవాళ ఈ కార్యక్రమంలో మాట్లాడే అవకాశం ఇచ్చిన ఎన్టీఆర్ ట్రస్ట్ మేనేజింగ్ ట్రస్టీ నారా భువనేశ్వరికి ధన్యవాదాలు తెలుపుకుంటున్నానని అన్నారు. ఇక, ఈ కార్యక్రమానికి వచ్చేందుకు తాను కూడా రూ.1 లక్షతో టికెట్ కొనుక్కుని వచ్చానని చంద్రబాబు వెల్లడించారు. టికెట్ కొనుక్కున్న తర్వాతే ఈ కార్యక్రమానికి అనుమతించారని సరదాగా వ్యాఖ్యానించారు. “నేను డబ్బులు చెల్లించింది ట్రస్ట్ కు కాదు... తలసేమియా బాధితులకు.... అదే నాకు తృప్తి. ఇవాళ వండ్రఫుల్ ఈవెనింగ్... ఇంక ఇంతకంటే ఎక్కువ మాట్లాడితే మీరు (సభికులు) నన్ను క్షమించరు... జై హింద్, జై ఎన్టీఆర్ మెమోరియల్ ట్రస్ట్” అంటూ చంద్రబాబు ప్రసంగం ముగించారు. కాగా, విజయవాడ ఇందిరా గాంధీ మున్సిపల్ స్టేడియంలో నిర్వహించిన ఈ భారీ ఈవెంట్ కు నారా, నందమూరి కుటుంబ సభ్యులు హాజరై సందడి చేశారు.



## యూపీలో ఘోర రోడ్డు ప్రమాదం.. 10 మంది దుర్మరణం!

యూపీలోని మీర్జాపూర్-ప్రయాగ్‌రాజ్ హైవేపై ప్రమాదం

ఛత్తీస్‌గఢ్ నుంచి కుంభమేళాకు వెళుతున్న భక్తులు

2లో

## 1994లోనే మోదీ కులాన్ని బీసీలో చేర్చారు

నరేంద్ర మోదీ కులంపై రేవంత్ రెడ్డి వ్యాఖ్యలు...

స్పందించిన కిషన్ రెడ్డి

అప్పుడు కాంగ్రెస్ పార్టీయే అధికారంలో ఉందని వెల్లడి

రేవంత్ రెడ్డి బాధ్యతారాహిత్యంగా మాట్లాడుతున్నారని విమర్శ



హైదరాబాద్: ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ కులంపై తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేసిన వ్యాఖ్యలపై కేంద్రమంత్రి కిషన్ రెడ్డి స్పందించారు. ముఖ్యమంత్రి స్థాయిలో ఉండి రేవంత్ రెడ్డి అలా మాట్లాడటం సరికాదని అన్నారు. బాధ్యతారాహిత్యంగా మాట్లాడుతున్నారని విమర్శించారు. 1994లోనే నరేంద్ర మోదీ కులాన్ని బీసీల్లో చేర్చారని చెప్పారు. అప్పుడు గుజరాత్‌లో కాంగ్రెస్ పార్టీయే అధికారంలో ఉందని గుర్తు చేశారు.కాంగ్రెస్ పార్టీ మండల్ కమిషన్ సిఫార్సులను తొక్కిపెట్టిందని ఆయన అన్నారు. మిగతా..2లో

## బీసీలపై చిత్తశుద్ధి ఉంటే జనగణనలోనే కులగణన చేయాలి

- మోదీ పుట్టుకతో బీసీ కాదని మాత్రమే చెప్పినట్లు వెల్లడి



నరేంద్ర మోదీ కులంపై వ్యాఖ్యల దుమారం... రేవంత్ రెడ్డి వివరణ

హైదరాబాద్: ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ కులం మీద తాను చేసిన వ్యాఖ్యలపై బీజేపీ నేతలు, బీసీ సంఘాల నేతలు విమర్శలు చేస్తుండటంతో తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పందించారు. నరేంద్ర మోదీపై చేసిన వ్యాఖ్యలపై ఆయన వివరణ ఇచ్చే ప్రయత్నం చేశారు. ఢిల్లీలో తమ పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీతో భేటీ అనంతరం ఆయన మీడియాతో మాట్లాడారు. మోదీని తాను వ్యక్తిగతంగా తిట్టలేదని అన్నారు. మిగతా..2లో



## ఇతర రాష్ట్రాలతో పోలుస్తూ తెలంగాణ రియల్ ఎస్టేట్ రంగంపై భట్టివిక్రమార్క వ్యాఖ్యలు

ఇతర రాష్ట్రాలతో పోలిస్తే స్థిరాస్థి రంగం ఆశించిన స్థాయిలోనే ఉందన్న ఉపముఖ్యమంత్రి

పర్యావరణ పరిరక్షణ కోసం పలు కీలక నిర్ణయాలు తీసుకున్నామన్న భట్టివిక్రమార్క



## ఎండలు బాబోయ్ ఎండలు.. ఇక నుంచి రికార్డులన్నీ బద్దలవుతాయట.. బయటకు వెళితే జాగ్రత్త

2లో



## రాహుల్ గాంధీతో తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి భేటీ

- టెన్ జన్‌పథ్‌లో పార్టీ అగ్రనేతను కలిసిన రేవంత్ రెడ్డి
- తెలంగాణలోని రాజకీయ పరిస్థితులపై చర్చించిన నేతలు
- సూర్యాపేట సభకు రాహుల్ గాంధీని ఆహ్వానించిన రేవంత్ రెడ్డి



## జగన్ ‘వ్యూహం’.. సక్సెస్ అయ్యేనా ..!

గత ఎన్నికల సమయంలో సామాజిక వర్గాల చూసుకుంటే.. కాపులు వైసీపీకి దూరమయ్యారు

వీరు దూరం అవకుండా జగన్ అనేక ప్రయత్నాలు చేశారు

కాపుల ఓటు బ్యాంకు మాత్రం వైసీపీ వైపు పడకపోవడం గమనార్హం

కాపులకు పదవులు ఇచ్చే ప్రక్రియకు శ్రీకారం చుట్టారన్న చర్చ

## విజయ్ ‘వై’ కేటగిరీ భద్రతపై రాజకీయ దుమారం

- నటుడు, రాజకీయనేత అయిన విజయ్ తో పాటు పలువురు ప్రముఖుల ప్రాణాలకు ముప్పు పొంచి ఉందని ఇంటెలిజెన్స్ ఏజెన్సీలు తాజాగా కేంద్ర హెూం శాఖకు నివేదిక
- ‘ఎక్స్, వై, జెడ్’ కేటగిరీల కింద ప్రత్యేక భద్రత కల్పించేందుకు కేంద్ర హెూం శాఖ ముందుకు
- ఒకరు లేదా ఇద్దరు కమాండోలతో పాటు 8-11 మంది సీఆర్పీఎఫ్ సిబ్బంది విజయ్‌కు భద్రత



చెన్నై: అగ్రనటుడు, టీవైకే పార్టీ అధినేత విజయ్‌కు కేంద్రం ‘వై’ కేటగిరీ భద్రతను కేటాయించింది. రాజకీయాల్లో ఆయన క్రియాశీలకంగా మారడం, పైగా తరచూ జనాల్లోకి వెళ్తుండడంతో మిగతా..2లో



## ‘ఇంకా కోట్ల మంది వస్తున్నారు.. మహా కుంభమేళాను పొడిగించండి’

ప్రపంచంలోనే అత్యంత భారీ ఆధ్యాత్మిక సమ్మేళనం

గతంలో మహా కుంభమేళా, కుంభమేళాల రద్దీ దృష్ట్యా 75 రోజులపాటు నిర్వహించిన దాఖలాలు

## ఎన్టీఆర్ ట్రస్ట్ కు రూ.50 లక్షల భారీ విరాళం ప్రకటించిన పవన్ కల్యాణ్

### విజయవాడలో యుఫోరియా మ్యూజికల్ నైట్ ఎన్టీఆర్ ట్రస్ట్ ఆధ్వర్యంలో కార్యక్రమం



విజయవాడ: విజయవాడలో ఎన్టీఆర్ ట్రస్ట్ నిర్వహించిన భారీ మ్యూజికల్ నైట్ కు ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ కూడా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన ఎన్టీఆర్ ట్రస్ట్ కు రూ.50 లక్షల భారీ విరాళం ప్రకటించారు. ఈవెంట్ లో ఆయన ప్రసంగించారు. “ఈ కార్యక్రమానికి హాజరయ్యేందుకు టికెట్ కొనాలని నాఇ సిబ్బందికి చెప్పాను. ఈ విషయం తెలిసి నారా భువనేశ్వరి గారు... టికెట్ ఎందుకండీ... మీరు కార్యక్రమానికి రండి చాలు అన్నారు. కానీ నాకు టికెట్ కొనకుండా రావడం గిల్టీగా అనిపిస్తోంది. అందుకే నా వంతుగా తలసేమియా బాధితుల సహాయార్థం ఎన్టీఆర్ ట్రస్ట్ కు రూ.50 లక్షల విరాళం ప్రకటిస్తున్నాను. నా దగ్గరికి కూడా కొందరు బాధితులు వస్తుంటారు. అలాంటి వారికి సాయం చేయాలని ముఖ్యమంత్రి చంద్రబాబు గారి కార్యాలయానికి లేఖ రాస్తే ఆయన స్పందన అద్భుతంగా ఉంటుంది. ఎంత సేపూ పనేనా... సహాయంలోనూ వినోదం పొందవచ్చని ఈ మ్యూజికల్ నైట్ ద్వారా నిరూపించారు. ఈ కార్యక్రమానికి సంగీతం అందిస్తున్న మ్యూజిక్ డైరెక్టర్ తమన్ కు అభినందనలు. ఇక, నారా భువనేశ్వరి గారంటే నాకు అమితమైన గౌరవం. ఆమె ఎంత దృఢసంకల్పం ఉన్న వ్యక్తో నాకు తెలుసు. కష్టనష్టాల్లో ఆమె వెనుకంజ వేయకుండా నిలిచిన తీరు స్ఫూర్తిదాయకం. బాలకృష్ణ గారి గురించి చెప్పాలంటే... ఆయనను ఎప్పుడు కలిసినా సర్ అని పిలవాలనిపిస్తుంది. కానీ ఆయన మాత్రం బాలయ్య అని పిలువు అంటుంటారు. బాలకృష్ణ గారి వ్యక్తిత్వం చాలా ప్రత్యేకం... ఆయన ఎవరినీ లెక్క చేసే మనిషి కాదు. తాను అనుకున్న దానిపై గట్టిగా నిలబడతారు. తన నటనతో తరతరాలుగా ప్రేక్షకులను అలరిస్తున్నారు. అటు సినిమాలు, ఇటు సేవలు... అందుకే ఆయనకు కేంద్రం పద్మభూషణ్ ప్రకటించింది” అని పవన్ కల్యాణ్ వివరించారు.

## రాహుల్ గాంధీతో తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి భేటీ

హైదరాబాద్: తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి లోక్ సభలో ప్రతిపక్ష నేత, కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీతో సమావేశమయ్యారు. ఢిల్లీలోని 10 జన్‌పథ్‌లో పార్టీ అగ్రనేతను ముఖ్యమంత్రి కలిశారు. తెలంగాణలో రాజకీయ పరిస్థితులపై వారి మధ్య చర్చ జరిగింది. తెలంగాణలో నిర్వహించిన కుల గణన అంశం కూడా వారి మధ్య చర్చకు వచ్చింది. కుల గణన, ఎస్సీ వర్గీకరణకు అనుకూలంగా తీసుకున్న నిర్ణయాలు, తదనంతర పరిణామాలపై చర్చించారని సమాచారం. పీసీసీ కార్యవర్గ కూర్పుపై కూడా రాహుల్ గాంధీతో చర్చించారని సమాచారం. త్వరలో సూర్యాపేట, గద్వాలలో బహిరంగ సభలను నిర్వహిస్తున్నామని రాహుల్ గాంధీ దృష్టికి తీసుకువెళ్లారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సూర్యాపేట సభకు రాహుల్ గాంధీని ఆహ్వానించారు.

## ఇతర రాష్ట్రాలతో పోలుస్తూ తెలంగాణ రియల్ ఎస్టేట్ రంగంపై భట్టివిక్రమార్క వ్యాఖ్యలు

హైదరాబాద్: ఇతర రాష్ట్రాలతో పోలిస్తే తెలంగాణలో స్థిరాస్థి రంగం ఆశించిన స్థాయిలోనే ఉందని ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క అన్నారు. రియల్ ఎస్టేట్ వ్యాపారులకు ప్రభుత్వం అండగా ఉంటుందని హామీ ఇచ్చారు. హైదరాబాద్‌లోని నోవాటెల్‌లో ఐజీబీసీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న గ్రీన్ తెలంగాణ సమ్మిట్‌ను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, హైదరాబాద్ నగర మౌలిక సదుపాయాలు పెంచేలా రూ.10 వేల కోట్లను కేటాయించినట్లు చెప్పారు. మూసీ సుందరీకరణ పనులు చేపట్టామని ఆయన అన్నారు. రాష్ట్ర ఆదాయం తగ్గుతుందని తెలిసినా, ప్రజల ఆరోగ్యాన్ని దృష్టిలో పెట్టుకొని ఈవీ పాలసీని తీసుకువచ్చామని అన్నారు. ఎలక్ట్రిక్ వాహనాల వినియోగం పెంచేలా మినహాయింపులు ఇచ్చామని వెల్లడించారు. పర్యావరణ పరిరక్షణ కోసం పలు కీలక నిర్ణయాలు తీసుకున్నట్లు చెప్పారు. రాష్ట్ర అభివృద్ధి, అన్ని వర్గాల భవిష్యత్తును దృష్టిలో పెట్టుకొని ప్రభుత్వ విధానపరమైన నిర్ణయాలు ఉంటాయని అన్నారు. ఫ్యూచర్ సిటీని నెట్ జీరో సిటీగా నిర్మించాలనేది తమ ప్రభుత్వం లక్ష్యమన్నారు. ప్రపంచానికే ఆదర్శంగా ఉండేలా ఫ్యూచర్ సిటీని నిర్మిస్తామని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం అంకితభావాన్ని చెప్పేందుకే ఐజీబీసీతో ఫ్యూచర్ సిటీపై ఎంవోయూ కుదుర్చుకున్నట్లు చెప్పారు.

## ఇద్దరూ కలిసి రాష్ట్ర రైతులను నిండా ముంచారు: షర్మిల

అమరావతి: "లక్షల్లో అప్పులు... రోజుకో ఆత్మహత్య... రైతల బలవన్మరణాల్లో మూడో స్థానం... ఇదీ మన రాష్ట్రంలో రైతుల దీనస్థితి" అంటూ ఏపీ కాంగ్రెస్ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల తీవ్రస్థాయిలో స్పందించారు. ప్రభుత్వాలు మారినా రైతుల తలరాతలు మాత్రం మారడంలేదని విచారం వ్యక్తం చేశారు. వైఎస్సార్ సీఎంగా ఉన్నప్పుడు రాష్ట్రం అన్నపూర్ణగా పేరొందిందని... పంట దిగుబడుల్లో రాష్ట్రాన్ని దేశానికే ఆదర్శంగా నిలిపిన రైతులు ప్రస్తుతం గిట్టుబాటు ధరల్లేక అల్లాడుతున్నారని షర్మిల విచారం వ్యక్తం చేశారు. "గత పదేళ్లుగా రైతులకు ప్రభుత్వాలు మాయమాటలు చెబుతూనే ఉన్నాయి. చంద్రబాబు మొదటి ఐదేళ్లు ఏడాదికి రూ.5 వేల కోట్లతో ధరల స్థిరీకరణ నిధి అని మాట తప్పారు. ఆ తర్వాత జగన్ ఏడాదికి రూ.3 వేల కోట్లతో నిధి అని మోసం చేశారు. ఇద్దరూ కలిసి రాష్ట్ర రైతులను నిండా ముంచారు. ధరల స్థిరీకరణ పేరుతో రాజకీయాలు చేశారే తప్ప... రైతుకు రూపాయి ఇచ్చింది లేదు. రాష్ట్రంలో వరి ధాన్యానికి బస్తాకు రూ.1,400 మించి ధర పలకడం లేదు... పత్తి ధర రూ.12 వేల నుంచి రూ.6 వేలకు పడిపోయింది. మిర్చి రూ.23 వేలు అందాల్సిన చోట రూ.11 వేల కంటే ఎక్కువ ధర అందడంలేదు. కంది రూ.10 వేల నుంచి రూ.7 వేలకు పడిపోయింది. రాష్ట్రంలో 55 లక్షల మంది రైతులకు గిట్టుబాటు ధర కల్పించేలా ఏడాదికి రూ.5 వేల కోట్లతో ధరల స్థిరీకరణ నిధిని తక్షణమే ఏర్పాటు చేయండి... గతంలో ఇచ్చిన మాటను నిలబెట్టుకోండి. అన్నదాత సుఖీభవ పథకంలో ఇస్తామని చెప్పిన రూ.20 వేల సాయాన్ని వెంటనే రైతుల ఖాతాల్లో జమ చేయాలని కూటమి ప్రభుత్వాన్ని కాంగ్రెస్ పార్టీ తరఫున డిమాండ్ చేస్తున్నాం" అని షర్మిల పేర్కొన్నారు.

## కాంగ్రెస్ నాయకుడు రాహుల్ గాంధీ ఏ కులం, ఏ మతం అనేది రేవంత్ రెడ్డి చెప్పాలి

సిద్దిపేట: ముఖ్యమంత్రి రేవంత్.. ప్రధాని గురించి మాట్లాడే ముందు ఒక్కసారి ఆలోచించుకోవాలని హితవు పలికారు కేంద్రమంత్రి బండి సంజయ్. దేశ ప్రధాని ఎవరైనా ఆయనను బాధ్యతతో గౌరవించాలి. కాంగ్రెస్ నాయకుడు రాహుల్ గాంధీ ఏ కులం, ఏ మతం అనేది రేవంత్ రెడ్డి చెప్పాలి అని డిమాండ్ చేశారు. కేంద్రమంత్రి బండి సంజయ్ తాజాగా ఓ కార్యక్రమంలో మీడియాతో మాట్లాడుతూ.. 'మన దేశ ప్రధానమంత్రిని ఎవరైనా గౌరవించాలి. రేవంత్ బాధ్యతారహితంగా మాట్లాడుతున్నారు. మోదీ కులాన్ని బీసీ జాబితాలోకి చేర్చింది కాంగ్రెస్ ప్రభుత్వమే. దేశంలో 27 మంది బీసీ ఎంపీలను కేంద్ర మంత్రులుగా ప్రధాని మోదీ చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం చేసిన సర్వే ప్రకారం 46 శాతం బీసీలు ఉన్నట్లు చెప్పారు. రాష్ట్రంలో ఎంత మంది బీసీలను మంత్రులుగా చేశారు?. అగ్రవర్ణాల్లో పేదలను మోదీ గుర్తించారు. కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీది ఏ కులం, ఏ మతం అనేది రేవంత్ రెడ్డి చెప్పాలి. రాహుల్ కుటుంబం గురించి చర్చ జరగాలి. కొరివితో తల గోక్కోవడం అంటే ఇదే. రాహుల్ గాంధీ కులం, మతం, దేశం మీద.. మూడు ఎమ్మెల్సీ ఎన్నికలకు వెళ్దామా?. ఆరు గ్యారంటీలు అమలు చేయకుండా డైవర్షన్ చేయడానికే ఈ చర్చ పెడుతున్నారు. కాంగ్రెస్, బీఆర్ఎస్ ఆరు గ్యారంటీలపై మాట్లాడటం లేదు. 317 జీవోపై మాట్లాడింది కేవలం బీజేపీ మాత్రమే. నిరుద్యోగ మార్చ్ చేసింది బీజేపీనే పార్టీనే. ఉద్యోగుల కోసం మేము పోరాటం చేశాం. పది శాతం ముస్లింలను తీసివేసి బీసీలకు రిజర్వేషన్లు ఇవ్వాలని కేంద్రానికి పంపితే మోదీని ఒప్పిస్తాం. స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు కేటాయించిన స్థానాలలో ముస్లింలే గెలిచే ప్రమాదం ఉంది. స్థానిక ఎన్నికల్లో బీసీలకు అన్యాయం జరుగుతోంది. ఘోరమైన తప్పిదాలు రేవంత్ రెడ్డి ప్రభుత్వం చేస్తోంది. కుల గణన సక్రమంగా చేస్తే రీ సర్వే ఎందుకు చేస్తారు?. కాంగ్రెస్ కుల గణన తప్పుల తడకగా ఉందన్నారు. ఇదే సమయంలో బీజేపీ ఎమ్మెల్యే రాజాసింగ్ అసంతృప్తి వ్యాఖ్యలపై బండి సంజయ్ స్పందించారు. ఈ క్రమంలో బండి సంజయ్ మాట్లాడుతూ..'వ్యక్తి కోసం పార్టీ రూల్స్ మారవు. పార్టీ అంతర్గతవిషయాల్లో కులాలు చూడరు. ఒక్క వ్యక్తిని ఉద్దేశించి పార్టీ నిర్ణయాలు మార్చుకోదు. ఏదైనా సమస్య ఉంటే పార్టీ దృష్టికి తీసుకెళ్లాలి. ఇలా బహిరంగంగా మాట్లాడటం కరెక్ట్ కాదు. రాజా సింగ్ మా పార్టీ ఎమ్మెల్యే ఆయనతో రోజు మాట్లాడతాను' అని అన్నారు.

## యూపీలో ఘోర రోడ్డు ప్రమాదం.. 10 మంది దుర్మరణం!

ఉత్తరప్రదేశ్: ఉత్తరప్రదేశ్‌లోని మీర్జాపూర్-ప్రయాగ్‌రాజ్ హైవేపై ఘోర ప్రమాదం జరిగింది. ఛత్తీస్‌గఢ్ నుంచి మహా కుంభమేళాకు భక్తులతో వెళుతున్న బొలెరో వాహనం ఓ ట్రావెల్ బస్సును ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో 10 మంది భక్తులు అక్కడికక్కడే చనిపోయారు. మరో 19 మంది గాయపడ్డారు. శుక్రవారం అర్ధరాత్రి సమయంలో మేజా సమీపంలో ఈ ప్రమాదం జరిగినట్లు పోలీసులు వెల్లడించారు. చనిపోయిన భక్తులు ఛత్తీస్‌గఢ్ లోని కోర్బాకు చెందినవారు. వారు త్రివేణి సంగమంలో పవిత్ర స్నానం చేయడానికి కుంభమేళాకు వెళుతున్న సమయంలో ఈ ప్రమాదం జరిగింది. ఇక ప్రమాదం జరిగిన బస్సులో మధ్యప్రదేశ్‌లోని రాజ్‌గఢ్ నుంచి వచ్చిన యాత్రికులు ఉన్నట్లు సమాచారం. ఈ ఘటనలో బొలెరో నుజ్జునుజ్జయింది. పోలీసులు ఘటనాస్థలికి చేరుకొని మృతదేహాలను బయటకు తీశారు. "ఛత్తీస్‌గఢ్ నుంచి మహా కుంభమేళాకు భక్తులతో వెళుతున్న కారు బస్సును ఢీకొట్టడంతో పది మంది మృతిచెందారు. ప్రయాగ్‌రాజ్-మిర్జాపూర్ హైవేపై అర్ధరాత్రి సమయంలో ఈ ప్రమాదం జరిగింది. మృతదేహాలను పోస్ట్ మార్టం కోసం స్వరూప్ రాణి మెడికల్ ఆసుపత్రికి తరలించాం. తదుపరి దర్యాప్తు కొనసాగుతోంది" అని ప్రయాగ్‌రాజ్ అదనపు ఎస్పీ వివేక్ చంద్ర యాదవ్ తెలిపారు. ప్రయాగ్‌రాజ్‌లో జరిగిన రోడ్డు ప్రమాదంపై ఉత్తరప్రదేశ్ సీఎం యోగి ఆదిత్యనాథ్ విచారం వ్యక్తం చేశారు. సహాయక చర్యలను వేగవంతం చేయాలని అధికారులను ఆదేశించారు. గాయపడిన వారికి మెరుగైన చికిత్స అందించాలని ముఖ్యమంత్రి సూచించారు. ఇక గత నెల 13న ప్రారంభమైన మహాకుంభమేళాకు భక్తులు పోటెత్తుతున్నారు. ఇప్పటికే 50కోట్లకు పైగా భక్తులు పుణ్య స్నానాలు ఆచరించారు. ఈ నెల 26 వరకు కుంభమేళా జరగనుంది.

## 'ఇంకా కోట్ల మంది వస్తున్నారు.. మహా కుంభమేళాను పొడిగించండి'



మహా కుంభమేళా: ప్రపంచంలోనే అత్యంత భారీ ఆధ్యాత్మిక సమ్మేళనం మరో 11 రోజుల్లో ముగియనుంది. ప్రయాగ్‌రాజ్ మహా కుంభమేళాను ఇప్పటిదాకా (శుక్రవారం సాయంత్రానికే) 50 కోట్ల మంది హాజరైనట్లు యూపీ ప్రభుత్వం ప్రకటించుకుంది. ఇది అమెరికా, రష్యా లాంటి అగ్రరాజ్యాల జనాభా కంటే అధికం. అయితే.. మహా కుంభమేళాలో పవిత్ర స్నానాలు ఆచరించేందుకు ఇంకా కోట్ల మంది ప్రయాగ్‌రాజ్ వైపు అడుగులేస్తున్నారు. ఈ క్రమంలో కుంభ మేళాను పొడిగించాలనే డిమాండ్ తెర మీదకు వచ్చింది. సమాజ్‌వాదీ పార్టీ అధినేత అఖిలేష్ యాదవ్ కుంభమేళాను మరికొన్ని రోజులు పొడిగించాలని ఉత్తర ప్రదేశ్ ప్రభుత్వాన్ని కోరుతున్నారు. గతంలో మహా కుంభమేళా, కుంభమేళాల రద్దీ దృష్ట్యా 75 రోజులపాటు నిర్వహించిన దాఖలాలు ఉన్నాయి!. కానీ, ఇప్పుడు నిర్వహిస్తున్న మహా కుంభమేళా తక్కువ రోజులు నిర్వహిస్తున్నారని అఖిలేష్ అంటున్నారు. మహా కుంభమేళా కోసం ఎంతో మంది ఆశగా ప్రయాగ్‌రాజ్ వైపు వస్తున్నారు. ఈ క్రమంలో వాళ్లను నిరాశపర్చడం సరికాదు. కుంభమేళాను మరికొన్ని రోజులు పొడిగించాలని ప్రభుత్వాన్ని కోరుతున్నా అని అన్నారాయన. ఇదిలా ఉంటే.. ఈసారి మహా కుంభమేళాలో తొక్కిసలాట విషాదం నెలకొంది. జనవరి చివరి వారంలో మౌనీ అమావాస్య సందర్భంగా భక్తులు ప్రయాగ్‌రాజ్ ఘాట్‌ల వద్ద ఎగబడడంతో బారికేడ్లు విరిగిపడ్డాయి. దీంతో తొక్కిసలాట జరగ్గా ముప్పై మంది మరణించారు. అయితే.. మృతుల సంఖ్యను యూపీ ప్రభుత్వం దాస్తోందని అఖిలేష్ ఆరోపించారు. అంతేకాదు.. నిర్వహణ విషయంలో యోగి సర్కార్ విఫలమైందని, భారత సైన్యానికి కుంభమేళా బాధ్యతలను అప్పగించాలని డిమాండ్ చేశారు కూడా. మహా కుంభమేళా కోసం క్యూ కడుతున్న భక్తుల సంఖ్య తగ్గడం లేదు. రైళ్లు, బస్సులు నిండిపోయిన దృశ్యాలు సామాజిక మాధ్యమాల్లో దర్శనమిస్తున్నాయి. కిందటి వారం ప్రపంచంలోనే అతిపెద్ద ట్రాఫిక్ జామ్ ప్రయాగ్ రాజ్ రూట్‌లో నెలకొనడం చూశాం. ఇంకోవైపు.. జనాల తాకిడితో ప్రయాగ్‌రాజ్ సంగమ రైల్వే స్టేషన్‌ను తాత్కాలికంగా మూసేశారు. ఇదిలా ఉంటే.. జనవరి 13వ తేదీన పౌష పూర్ణిమతో మహా కుంభమేళా ఆరంభమైంది. కుంభమేళా అయినా, మహా కుంభమేళా అయినా గ్రహాల స్థితిగతులు.. శాస్త్రాలను.. తదితరాలను అనుసరించి 45 రోజులపాటు కొనసాగుతాయి. ఈ ఏడాది మహా కుంభమేళా.. ఫిబ్రవరి 26 శివరాత్రి పర్వదినంతో ముగియనుంది.

# 'స్థానికం'లో బీసీ మంత్రం.. రేవంత్ వ్యూహం ఫలించేనా?



హైదరాబాద్ : తెలంగాణ ప్రభుత్వం.. బీసీ మంత్రం పఠిస్తోంది. బీసీలను తనవైపు తిప్పుకొనే ప్రయత్నాలను కూడా ముమ్మరం చేసింది. ఈ క్రమంలో ఇటీవల విడుదల చేసిన కుల గణన లెక్కలను బట్టి.. రాష్ట్రంలోని బీసీలకు 42 శాతం రిజర్వేషన్ ఇవ్వాలని తీర్మానం చేసిన విషయం తెలిసిందే. ఇక, దీనిని బడ్జెట్ అసెంబ్లీ సమావేశాల్లో ప్రవేశ పెట్టి.. ఆమోదించే దిశగా కూడా కార్యాచరణ ప్రారంభమైంది. అనంతరం.. దీనిని కేంద్రానికి పంపనున్నారు. అక్కడ కూడా ఆమోదం పొందితే.. చట్టంగా మారి అమలు ప్రక్రియ ప్రారంభమవుతుంది. ఇదంత తేలికగా అయ్యే ప్రక్రియ కాదు. తెలంగాణలోని కాంగ్రెస్ సర్కారుకు సహకరించి.. బీసీల బిల్లుకు ఆమోదం తెలిపేంత ఉదారత కేంద్రంలోని మోడీ సర్కారుకు కేంద్రంలోని మోడీ సర్కారుకు ఉంటుందని ఊహించలేం. సో.. ఇది కేవలం శాసన సభలో ఆమోదం అయితే పొందొచ్చు కానీ.. కేంద్రంలో ఆమోదం అంటే.. కేవలం మాటలకే పరిమితం కానుందన్న వాదన వినిపిస్తోంది. ఇదిలావుంటే.. బీసీ రిజర్వేషన్ బిల్లు ఆమోదం పొందే వరకు కూడా.. రాష్ట్రంలో స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించే యోచన కనిపించడం లేదు. ఇదిమరింత విచిత్రం. ఎందుకంటే.. రిజర్వేషన్ ప్రకటించినంత మాత్రాన.. అది ఆమోదం పొందాల్సిన అవసరం కేంద్రం వద్ద ఉంది. సో.. ఇప్పుడు రేవంత్‌రెడ్డి సర్కారు వేసిన అడుగులు కేవలం ఒకటి మాత్ర మే. కాబట్టి.. 42 శాతం బీసీలకు రిజర్వేషన్ కల్పించాకే.. ఎన్నికలకు వెళ్తామని ఆయన చెబుతున్నా.. దాని వల్ల ప్రయోజనం లేదని పరిశీలకులు చెబుతున్నారు. శాసన సభలో ఆమోదం పొందినా.. అదికేంద్రం వద్ద కూడా ముద్ర వేయించుకోవాల్సి ఉంటుందని.. కేవలం అసెంబ్లీలో ఆమోదం తెలిపి.. దీనిని తాయిలంగా చూపించి స్థానిక ఎన్నికలకు వెళ్లినా ప్రయోజనం ఉండదని చెబుతున్నారు. పైగా విపక్షాల నుంచి వ్యతిరేక ప్రచారం ఇప్పటికే ప్రారంభమైన నేపథ్యంలో ..రేవంత్‌రెడ్డి తీసుకున్న టర్న్ సరికాదన్న అభిప్రాయాలు కూడా వ్యక్తమవుతున్నాయి. బీసీలకు రిజర్వేషన్‌ను 42 శాతానికి పెంచారన్న ప్రచారం జరుగుతున్నా.. ఇదిఎప్పుడు 4అమలవుతుంది? అమలైనా.. ప్రభుత్వ ఉద్యోగాలకు, ఉపాధికి వర్తింపజేస్తారా? అన్న ప్రశ్నలు తెరమీదికి వస్తున్నాయి. సో.. ఎలా చూసుకున్నా.. బీసీ రిజర్వేషన్ కోసమే స్థానిక ఎన్నికలను నిలుపుదల చేయడం సరికాదని..ప్రభుత్వ పనితీరుపైనే ఎన్నికలు జరుగుతాయని అంటున్నారు. పాలనకే ప్రజలు మొగ్గు చూపుతారని చెబుతున్నారు.

# జగన్ 'వ్యూహం' .. సక్సెస్ అయ్యేనా ..!



అమరావతి : వైసీపీ అధినేత జగన్.. రాజకీయ అడుగులు నెమ్మదిగా పడుతున్నాయి. అయితే.. అడుగులు నెమ్మదిగా పడినప్పటికీ.. వ్యూహం మాత్రం జోరుగానే ఉందన్న ప్రచారం జరుగుతోంది. గత ఎన్నికల సమయంలో సామాజిక వర్గాల చూసుకుంటే.. కాపులు వైసీపీకి దూరమయ్యారు. వీరు దూరం అవకుండా జగన్ అనేక ప్రయత్నాలు చేశారు. కాపు ఉద్యమ నాయకులను తనవైపు తిప్పుకొన్నారు. అంతేకాదు.. వారితో జనసేన పార్టీపై విమర్శలు కూడా చేయించారన్న వాదన ఉంది. అదే సమయంలో ముద్రగడ పద్మనాభం వంటి కాపు ఉద్యమకారులను పార్టీలో చేర్చుకున్నారు. ఎన్నికల ప్రచారం బాధ్యతలను కూడా అప్పగించారు. అదేసమయంలో కాపు సంక్షేమ సేన అధ్యక్షులు మాజీ ఎంపీ హరిరామ జోగయ్య కూడా.. పరోక్షంగా వైసీపీకి సహకరించారన్న విమర్శలు వచ్చాయి. ఇక, ఇంత చేసినా కాపుల ఓటు బ్యాంకు మాత్రం వైసీపీ వైపు పడకపోవడం గమనార్హం. ఇక, ఆ తర్వాత.. కాపు నాయకులు కూడా. పార్టీకి రాంరాం చెప్పారు.కొందరు దూరంగా ఉండగా.. మాజీ మంత్రి ఆళ్ల నాని వంటి వారు వైసీపీకి దూరమయ్యారు. తాజాగా ఆళ్ల టీడీపీ కండువా కప్పుకొన్నారు. కట్ చేస్తే.. మరోవైపు కాపు ఓటు బ్యాంకు పూర్తిగా జనసేనకు అనుకూలంగా మారిందన్న వాదన కూడా బలపడుతోంది. %--%ఇప్పటికిప్పుడు పవన్ పై వ్యతిరేకత పెరగదు. ఇప్పటి వరకు వచ్చింది ఒక్క చాన్సే కదా! - అనే పాజిటివ్ టాక్ పవన్ విషయంలో వినిపిస్తోంది. అంటే.. ఎలా చూసుకున్నా.. జగన్ కు కాపుల మద్దతు దూరమవుతోందని స్పష్టంగా తెలుస్తోంది. ఈ నేపథ్యంలోనే కాపులను మచ్చిక చేసుకునేందుకు జగన్ ప్రయత్నాలు ప్రారంభించారు. దీనిలో భాగం గానే కాపులకు పదవులు ఇచ్చే ప్రక్రియకు శ్రీకారం చుట్టారన్న చర్చ తెరమీదికి వచ్చింది. దాడిశెట్టి రాజా, కురసాల కన్నబాబు వంటివారికి తాజాగా పదవులు ఇవ్వడం.. వారికి పార్టీలో ప్రాధాన్యం పెంచడం వంటివి కాపులను బుజ్జగించేందుకేనని అంటున్నారు పరిశీలకులు. కానీ, గ్రౌండ్ లెవిల్లో చూసుకుంటే.. కాపుల మనసులో పవన్ గూడుకట్టుకుని ఉండడం.. ఆయనపై ఎక్కడా వ్యతిరేకత లేకపోవడం.. వంటివి జగన్ వ్యూహానికి బెడిసి కొడుతున్నాయి. మరి ఏం జరుగుతుందో చూడాలి.

## 1994లోనే మోదీ కులాన్ని బీసీలో చేర్చారు

మొదటి పేజి తరువాయి

బీజేపీ అధికారంలోకి వచ్చాకే మండల్ కమిషన్ సిఫార్సులను అమలు చేసిందని ఆయన అన్నారు. అరవై ఏళ్లు అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ దేశవ్యాప్తంగా కుల గణన ఎందుకు చేయలేదని ప్రశ్నించారు. కుల గణనలలో అవకతవకలు జరిగాయని బీసీ సంఘాలే ఆరోపణలు చేస్తున్నాయని అన్నారు. తెలంగాణలో ఇప్పుడు బీఆర్ఎస్ కంటే కాంగ్రెస్ పైనే ఎక్కువ వ్యతిరేకత ఉందని కిషన్ రెడ్డి అన్నారు. నిరుద్యోగులకు జాబ్ క్యాలెండర్ పేరుతో ఇచ్చిన హామీని అమలు చేయలేదని విమర్శించారు. ఆరు గ్యారెంటీలు పూర్తిస్థాయిలో అమలు కావడం లేదని ఆయన అన్నారు. ఇచ్చిన గ్యారెంటీలను అమలు చేసే స్థోమత కాంగ్రెస్ పార్టీకి లేదని అన్నారు. పలు యూనివర్సిటీలను అప్ గ్రేడ్ చేస్తామని చెప్పి విస్మరించారని మండిపడ్డారు.

## బీసీలపై చిత్తశుద్ధి ఉంటే జనగణనలోనే కులగణన చేయాలి

మొదటి పేజి తరువాయి



మోదీ పుట్టుకతో బీసీ కాదని మాత్రమే చెప్పానని వెల్లడించారు. ఆయన పుట్టుకతో బీసీ కాదు కాబట్టే బీసీల పట్ల చిత్తశుద్ధి లేదని అన్నట్లు తెలిపారు. కానీ తన వ్యాఖ్యలను కేంద్రమంత్రులు కిషన్ రెడ్డి, బండి సంజయ్ వక్రీకరించారని ఆవేదన వ్యక్తం చేశారు. బీసీలపై ప్రధాన మంత్రికి చిత్తశుద్ధి ఉంటే జనగణనలోనే కులగణన చేయాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో కులగణన సమగ్రంగా నిర్వహించామని ఆయన అన్నారు. ఇందులోని వివరాల ఆధారంగా భవిష్యత్తులో కమిషన్ లేదా కమిటీ వేసి ప్రజలకు సంక్షేమ ఫలాలు ఎలా చేరువ చేయాలనే అంశంపై కసరత్తు చేస్తామని ముఖ్యమంత్రి తెలిపారు. తెలంగాణలో జరిగిన కుల గణన దేశానికి రోడ్డు మ్యాప్ అన్నారు. కుల గణన ద్వారా ప్రజా సంక్షేమానికి బాటలు వేస్తున్నామని అన్నారు. రాహుల్ గాంధీ చెప్పినట్లుగా కచ్చితంగా చేస్తానని ఆయన అన్నారు. రాహుల్ గాంధీతో జరిగిన భేటీలో మంత్రివర్గ విస్తరణ అంశం చర్చకు రాలేదని స్పష్టం చేశారు. బడ్జెట్ సమావేశాల్లో ఎస్సీ వర్గీకరణ బిల్లును తీసుకువస్తామని అన్నారు.

## విజయ్ 'వై' కేటగిరీ భద్రతపై రాజకీయ దుమారం

మొదటి పేజి తరువాయి



ఆయన ప్రాణాలకు ముప్పు కలగవచ్చని నిఘా వర్గాలు హెచ్చరించాయి. ఈ నేపథ్యంతోనే హోం శాఖ ఈ నిర్ణయం తీసుకుంది. అయితే ఈ వ్యవహారం ఇప్పుడు రాజకీయ దుమారం రేపుతోంది. నటుడు, రాజకీయనేత అయిన విజయ్ తో పాటు పలువురు ప్రముఖుల ప్రాణాలకు ముప్పు పొంచి ఉందని ఇంటెలిజెన్స్ ఏజెన్సీలు తాజాగా కేంద్ర హోం శాఖకు నివేదికలు ఇచ్చాయి. ఇంటెలిజెన్స్ బ్యూరో సూచనల మేరకు వాళ్లందరికీ 'ఎక్స్, వై, జెడ్' కేటగిరీల కింద ప్రత్యేక భద్రత కల్పించేందుకు కేంద్ర హోం శాఖ ముందుకు వచ్చింది. ఈ మేరకు ఫిబ్రవరి 13వ తేదీన ఓ నోటిఫికేషన్ కూడా రిలీజ్‌చేసింది. తాజా నిర్ణయంతో.. ఒకరు లేదా ఇద్దరు కమాండోలతో పాటు 8-11 మంది సీఆర్పీఎఫ్ సిబ్బంది విజయ్‌కు భద్రతగా ఉండనున్నారు. అయితే.. ఈ వ్యవహారం తమిళనాట రాజకీయ విమర్శలకు దారి తీసింది. విజయ్‌కు రాష్ట్ర ప్రభుత్వమే ఇలాంటి భద్రత ఎందుకు కల్పించలేకపోయిందని బీజేపీ ప్రశ్నలు సంధించింది. "విజయ్ తమిళనాట ప్రజాదరణ ఉన్న వ్యక్తి. అలాంటి వ్యక్తి భద్రతకు ముప్పు పొంచి ఉందనే సమాచారం ఉన్నప్పుడు.. ఇక్కడి ప్రభుత్వం ఎందుకు స్పందించడం లేదు. డీఎంకే ప్రభుత్వం ఆయనకు భద్రత కల్పించేందుకు ముందుకు రావొచ్చు కదా?" అని తమిళనాడు బీజేపీ చీఫ్ అన్నామలై ప్రశ్నించారు. దీనిపై డీఎంకే నుంచి బదులు రావాల్సి ఉంది. మరోవైపు.. వచ్చే ఏడాది అసెంబ్లీ ఎన్నికలు ఉండడంతో విజయ్‌ను ప్రసన్నం చేసుకోవడానికి బీజేపీ ఆడుతున్న డ్రామా ఇదని అన్నాడీఎంకే ఆరోపిస్తోంది. నిజాయితీగా విజయ్‌కు కేంద్రం భద్రతను ఇచ్చి ఉంటే ఫర్వాలేదు. కానీ, రాజకీయం కోసం చేసి ఉంటే మాత్రం.. తమిళనాడులో అలాంటి పాచికలు పారవు" అని అన్నాడీఎంకే నేత మునుస్వామి చురకలటించారు. కోలీవుడ్ స్టార్ హీరో విజయ్‌కు తమిళనాడులో భారీ ఫ్యాన్ ఫాలోయింగ్ ఉంది. కిందటి ఏడాది ఫిబ్రవరిలో తమిళగ వెట్రి కజగం అనే పార్టీని ప్రకటించారు. రాష్ట్రంలో డీఎంకే, కేంద్రంలోని బీజేపీకి తన పార్టీ ప్రత్యామ్నాయమని ప్రకటించారాయన. ఆ మధ్య నిర్వహించిన ఓ బహిరంగ సభకు అశేషమైన స్పందన లభించింది కూడా. తరచూ జనాల్లో వెళ్తున్నారు కూడా. ఇక విజయ్ కదలికలను రాజకీయ వర్గాలు నిశితంగా పరిశీలిస్తూ వస్తున్నాయి. అలాగే.. మాజీ రాజకీయ వ్యూహకర్త ప్రశాంత్ కిషోర్ తోనూ ఆయన తరచూ భేటీ అవుతూ వస్తున్నారు. వచ్చే ఏడాది జరగబోయే అసెంబ్లీ ఎన్నికలనే లక్ష్యంగా ఆయన టీవీకేను ముందుకు తీసుకెళ్తున్నారు.

## ఎండలు బాబోయ్ ఎండలు.. ఇక నుంచి రికార్డులన్నీ బద్దలవుతాయట.. బయటకు వెళితే జాగ్రత్త



అమరావతి: వేసవి కాలం మొదలైంది. ఎండలు ఠారెత్తిస్తున్నాయి. అయితే.. ఈ వేసవిలో పాత రికార్డులు తిరగరాసే అవకాశం ఉందని ఐఎండీ అంచనా వేస్తోంది. తెలుగు రాష్ట్రాల్లో మార్చి 15 నుంచి ఉష్ణోగ్రతలు భారీగా పెరుగుతాయని వాతావరణ శాఖ అధికారులు పేర్కొంటున్నారు. ఈ క్రమంలోనే.. కొన్ని ప్రాంతాల్లో ఉష్ణోగ్రతలు మరింత పెరిగే అవకాశం ఉందని.. బయటకు వెళ్లేటప్పుడు జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులు సూచించారు. వేసవి కాలం మొదలైంది. ఎండలు ఠారెత్తిస్తున్నాయి. అయితే.. ఈ వేసవిలో పాత రికార్డులు తిరగరాసే అవకాశం ఉందని ఐఎండీ అంచనా వేస్తోంది. తెలుగు రాష్ట్రాల్లో మార్చి 15 నుంచి ఉష్ణోగ్రతలు భారీగా పెరుగుతాయని వాతావరణ శాఖ అధికారులు పేర్కొంటున్నారు. ఇప్పటికే తెలంగాణలో రోజురోజుకు ఉష్ణోగ్రతలు పెరిగిపోతున్నాయి. ఫిబ్రవరిలోనే భాస్కరుడు తన ప్రతాపాన్ని చూపిస్తున్నాడు. దీంతో రాష్ట్రవ్యాప్తంగా ఉదయం 11 గంటలు దాటకముందే ఎండవేడిమి మొదలైంది. గత వారం రోజులుగా ఉష్ణోగ్రతలు పెరుగుతూనే ఉన్నాయి. మహబూబ్ నగర్, ఆదిలాబాద్, రామగుండలో, ఖమ్మం జిల్లాలో ఉష్ణోగ్రతలు సాధారణం కంటే 3డిగ్రీల పెరిగాయి. గాలిలో తేమ శాతం బాగా తక్కువగా ఉంటోంది. ఫిబ్రవరిలోనే ఇలా ఎండలుమండిపోతే.. ఇక మేనెల వచ్చేనాటికి పరిస్థితి మరింత దారుణంగా ఉండొచ్చన ఆందోళన చెందుతున్నారు. ఈ ఏడాది జనవరిలో పగలు, రాత్రి ఉష్ణోగ్రతలు సాధారణం కంటే ఎక్కువగా నమోదయ్యాయి. ఫిబ్రవరిలో గడిచిన 13 రోజుల్లో అనేక ప్రాంతాల్లో రికార్డు స్థాయి ఉష్ణోగ్రతలు నమోదు కాగా.. ఈ 13 రోజుల్లో 11 రోజులు దేశంలోనే అత్యధిక పగటి ఉష్ణోగ్రతలు తెలంగాణలోనే నమోదయ్యాయి. ఈ క్రమంలో బయటకు వెళ్లేటప్పుడు జాగ్రత్తలు తప్పనిసరి అని వాతావరణ శాఖ సూచించింది.

తెలంగాణ లోని మహబూబ్ నగర్, భద్రాచలం, ఖమ్మం, హనుమకొండ, హైదరాబాద్ జిల్లాలలో అత్యధిక ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి..

మహబూబ్ నగర్.. 37.5, భద్రాచలం..36.8, ఖమ్మం..36.6, మెదక్..35.6, హైదరాబాద్..35.2, హనుమకొండ.. 35, ఆదిలాబాద్..34, రామగుండం. 33.8, నిజామాబాద్..33.5, నల్లగొండ.. 33.2 డిగ్రీల పగలు ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి.. శనివారం గరిష్టంగా మహబూబ్ నగర్ లో 36.7, కనిష్టంగా నల్లగొండ లో 32 డిగ్రీల ఉష్ణోగ్రతలు నమోదయ్యే అవకాశం ఉందని వాతావరణ శాఖ అంచనా వేసింది. అటు ఆంధ్రప్రదేశ్ లో కూడా ఎండలు మండిపోతున్నాయి. రాష్ట్రంలో రాగల మూడు రోజుల వరకు ఎండల తీవ్రత పెరిగే అవకాశం ఉందని వాతావరణ శాఖ పేర్కొంది. గరిష్ట ఉష్ణోగ్రతలు సాధారణంగా కంటే 3 నుంచి 5 డిగ్రీల సెంటీగ్రేడ్‌ల ఎక్కువగా నమోదయ్యే అవకాశముందని అంచనా వేసింది.

## కులగణనలో పాల్గొనలేదా? ఫోన్ చేస్తే ఇంటికి ఎన్యుమరేటర్లు

### కులగణనలో పాల్గొనని వారి కోసం రేపటి నుండి మరోసారి సర్వే టోల్ ఫ్రీ నెంబర్‌కు ఫోన్ చేస్తే ఇంటికే రానున్న ఎన్యుమరేటర్లు ఎంపీడీవో కార్యాలయం, వార్డు కార్యాలయాలకు వెళ్లి కూడా నమోదు చేసుకునే వెసులుబాటు




హైదరాబాద్: తెలంగాణలో కుల గణనలో పాల్గొనని వారికి రాష్ట్ర ప్రభుత్వం మరో వెసులుబాటు కల్పించింది. ఇదివరకు చేసిన కుల గణన సర్వేలో పాల్గొనని వారికి రేపటి నుండి ఈ నెల 28వ తేదీ వరకు చేసే రీసర్వేలో పాల్గొనాలని ఇప్పటికే తెలిపింది. ఈ క్రమంలో మరో వెసులుబాటు కల్పించింది. కుల గణన సర్వే కోసం ఫోన్ చేస్తే ఎన్యుమరేటర్లు వస్తారని తెలిపింది. కుల గణన కోసం టోల్ ఫ్రీ నెంబర్ 040-211-11111ను ఏర్పాటు చేసింది. కుల గణన సర్వే కోసం ఎవరైనా ఫోన్ చేస్తే ఎన్యుమరేటర్లు వారి ఇంటికి వెళ్లి వివరాలను నమోదు చేసుకుంటారు. ఎంపీడీవో కార్యాలయం, వార్డు కార్యాలయాలకు వెళ్లి కూడా వివరాలను నమోదు చేసుకునే అవకాశం కల్పించినట్లు అధికారులు వెల్లడించారు.

## అయోడిన్ వాడకం మరియు మంచి ఆహారపు అలవాట్లు మీద అంగన్వాడి టీచర్లుకు శిక్షణా కార్యక్రమం..!!!




విజయనగరం, జిల్లా ప్రతినిధి బొద్దాన.శ్రీనివాస్.(శుభోదయం న్యూస్):విజయనగరం జిల్లా, బాడంగి మండలం ఐసిడిఎస్ పిఓ ఆఫీస్ నందు శుక్రవారం ఇన్స్టిట్యూట్ ఫర్ గ్లోబల్ డెవలప్మెంట్ ఢిల్లీ వారిచే అయోడిన్ లోపం వలన ఎటువంటి అనారోగ్యాలు వస్తాయనే దానిపై 14 మరియు15 వ తేదీన శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. అంగనవాడి టీచర్స్ కి అవగాహన సదస్సు రెండు రోజులు నిర్వహించారు. ఐ జి డి జిల్లా కోఆర్డినేటర్ యజ్జల అశోక్ గారు మాట్లాడుతూ విజయనగరం జిల్లా లో నాలుగు మండలాల నందు పైలెట్ ప్రాజెక్టుగా తీసుకుని ఐటీసీ వారి ఆర్థిక సహాయంతో (ఐ జి డి) చేస్తున్న కార్యక్రమాలను వివరించారు. శ్రీకాకుళం జిల్లా కోఆర్డినేటర్ శ్రీనివాసరావు గారు అయోడిన్ గురించి చాలా చక్కగా




విడమర్చి వివరించి ఇటువంటి కార్యక్రమాలు మరిన్ని జరగాలని ఆశించారు. విజయనగరం గవర్నమెంట్ మెడికల్ కాలేజ్ కి చెందిన డాక్టర్ ఎం . చైతన్య , ఎంబీబీఎస్ గారు అయోడిన్ లోపం వల్ల ఎటువంటి అనారోగ్యాలు వస్తాయని అయోడిన్ ఏ స్థాయిలో తీసుకోవాలి, అయోడిన్ లోపించడం వల్ల పిల్లలు గర్భిణీలు స్త్రీలు బాలింతలు ఎటువంటి అనారోగ్యానికి గురవుతారు అన్న విషయాలను వివరించారు. అయోడిన్ లోపం వల్ల థైరాయిడ్, క్రిటినిజం ,ఎదుగుదల లోపం బలహీనత రక్తహీనత అనేది ఏర్పడుతున్న అన్నారు. దాని నిర్మూలించుటకు అయోడిన్ సాల్ట్ ను మాత్రమే వాడాలని. ఆకుకూరలు, పప్పు దినుసులు,పాలు, గుడ్లు,డ్రై ఫ్రూట్స్, బీన్స్,క్యారెట్,బెల్లం,చిక్కిళ్ళు, నిత్యం తగు మోతాదులో తీసుకుంటే ఆరోగ్యాన్ని కాపాడుకోవచ్చు అన్నారు. అంతేకాకుండా ప్రభుత్వం అంగన్వాడి సెంటర్లో పౌష్టికాహారాన్ని అందిస్తుంది అని చెప్పారు. ఓ ఆర్ డబ్ల్యు సిబ్బంది,రామభద్రపురం, తెర్లాం, ఆరిక తోట ఐసీడీఎస్ సూపర్వైజర్స్ పాల్గొన్నారు.

## వేసవి ఎద్దడి లేకుండా చూడండి..!!
## రోజు కుళాయిల్లో సమయపాలన పాటించి నీరివ్వండి..!!!
### 24/7 పారిశుద్ధ్య పనులు చేపట్టాలి...



పార్వతీపురం, మన్యం జిల్లా, ప్రతినిధి, బొద్దాన. శ్రీనివాస్. (శుభోదయం న్యూస్):డంపింగ్ యార్డ్ తరలింపు చర్యలు చేపట్టాలి చెరువుల్లో కబ్జాలు తొలగించాలిదోమల నివారణకు చర్యలు చేపట్టాలిటిడ్కో గృహాలు లబ్ధిదారులకు అప్పగించాలి మున్సిపల్ కమిషనర్ చిహెచ్. వెంకటేశ్వర్లును కోరిన కాంగ్రెస్ పార్టీ నాయకులు. ఇప్పటికే వేసవి పొడచూపిన నేపథ్యంలో పార్వతీపురం మున్సిపల్ ప్రజలకు వేసవిలో నీటి ఎద్దడి లేకుండా చూడాలని పార్వతీపురం మున్సిపల్ కమిషనర్ సిహెచ్ వెంకటేశ్వర్లను భారత జాతీయ కాంగ్రెస్ పార్టీ నాయకులు కోరారు. శనివారం ఆ పార్టీ నాయకులు వంగల దాలినాయుడు, కోలాకిరణ్, శిరసపల్లి సాయు శ్రీనివాస్ తదితరులు పార్వతీపురం మున్సిపల్ కమిషనర్ ను కలిసి మున్సిపాలిటీ నివేదిస్తున్న పలు సమస్యలను పరిష్కరించాలని కోరారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వేసవిలో ప్రతిరోజు తాగునీటిని కుళాయిల్లో సమయపాలనతో సరఫరా చేయాలన్నారు. దీనికిగాను ముందస్తు చర్యలు చేపట్టాలన్నారు . ఇప్పటికే పార్వతీపురం ప్రజలు వారానికి, 10 రోజులకు ఒకసారి కుళాయినీరు చూస్తున్నారన్నారు. ఇంకా వాసవిలో ఎద్దడి లేకుండా చూడాలన్నారు. మున్సిపాలిటీని అపరిశుద్ధ్యం వేధిస్తోందని, అందుకే పట్టణంలో 24/7 పారిశుద్ధ్య పనులు చేపట్టాలని కోరారు. అవసరమైన సిబ్బందిని తక్షణమే నియమించి, పారిశుద్ధ్య సిబ్బందిపై పని భారాన్ని తగ్గించాలన్నారు. ఎన్నేళ్ల నుండో మున్సిపాలిటీని వేధిస్తున్న డంపింగ్ యార్డ్ సమస్య పరిష్కారానికి చర్యలు చేపట్టాలన్నారు. మున్సిపాలిటీ లో ఉన్న చెరువులన్నీ దాదాపు కబ్జాకు గురయ్యాయని, కబ్జాలను తొలగించి చెరువులను పరిరక్షించాలన్నారు. కబ్జా చేసిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలన్నారు. మున్సిపాలిటీలో దోమలు అధికంగా వేధిస్తున్నాయన్నారు. దోమల నివారణకు ఫాగింగ్ తో సహా తగు చర్యలు చేపట్టాలని కోరారు. లబ్ధిదారులు ఎదురుచూస్తున్న టిడ్కో గృహాలు అందజేయాలన్నారు. మున్సిపాలిటీ రోడ్డులు గోతులు లేకుండా చర్యలు చేపట్టాలన్నారు. మెయిన్ రోడ్ లో సంచరిస్తున్న పందులు, పశువులు సమస్యపై చర్యలు తీసుకోవాలన్నారు. మున్సిపాలిటీలో ఎటువంటి సమస్య లేకుండా తగు చర్యలు చేపట్టాలని కోరారు. ఈ సందర్భంగా కమిషనర్ కు వినతిపత్రాన్ని అందజేశారు.

## ఫేక్ పట్టాలు సృష్టించి లక్షల్లో అమ్ముకున్నారు..!!
## రెవెన్యూ వారూ,భూ కబ్జా దారులపై చర్యలు ఏవి...??





విజయనగరం, జిల్లా ప్రతినిధి, బొద్దాన. శ్రీనివాస్.(శుభోదయం న్యూస్):బొబ్బిలి మున్సిపాలిటీ లో ఉన్నటువంటి ఇందిరమ్మ కాలనీ లో స్థలాలు పేదవాడికి 16/33ధనవంతుడు కీ 30/60 అదికూడా పేద లకి ఇచ్చిన ఇళ్ళు కూడా కబ్జాలు చేసి ఫేక్ పట్టాలు సృష్టించి అమ్ముకున్నారు.కాలనీ పరిస్థితి.బొబ్బిలి ఇందిరమ్మ కాలనీ కబ్జాలు జరిగాయి అని ఆధారాలు తో చూపించిన.ఆధారాలు అధికారులు కీ ఇచ్చిన పట్టించుకోవడం లేదు అధికారులు ఎందుకు? ఏమైనా కబ్జాలు చేసే వారు మీకు ఏమైనా వత్తిడి తెస్తున్నారా?పేద వారికీ న్యాయం చెయ్యండి.ఇందిరమ్మ కాలనీ లో పేదలకి ఇచ్చిన ఇళ్ళు ఫేక్ పట్టాలు సృష్టించి లక్షల్లో అమ్ముకున్నారుఅసలు గతంలో కాలనీ లో ఎంక్వయిరీ చేసారు అప్పుడు ఖాళీ స్థలాలు 496 పునాదులు ఉన్నాయి అని అంటున్నారు అవి ఇప్పుడు లేవు. మొత్తం ఫేక్ పట్టాలు సృష్టించి అమ్ముకున్నారు కొంతమంది.వాటితాలుక ఆధారాలు ప్రభుత్వం అధికారులకి ఇవ్వడం జరిగింది .మా డిమాండ్ కబ్జాలు చేసిన స్థలాలు కాళీ చేసి పేదలకి ఇప్పించండి.ఇందిరమ్మ కాలనీ లో కబ్జాలు చేసిన స్థలానికి ఇంటి పన్నులు వెయ్యమని డిమాండ్ చేస్తున్నారు అధికారులు కీ దయచేసి అధికారులు కీ విన్నపం అలాంటి వాటికీ పన్నులు వెయ్యకండి. మరియు ఇంత వరకు అలాంటి వాటికీ వేస్తె కెన్సల్ చెయ్యండి...

## : అక్రమంగా మద్యం తరలిస్తుండగా
## “ఓ” వ్యక్తిని పట్టుకున్న బొబ్బిలి ఎక్సేంజ్ అధికారులు..!!!
### అక్రమంగా మద్యం తరలిస్తే కఠిన చర్యలు తీసుకుంటాం..!!!



విజయనగరం, జిల్లా ప్రతినిధి, బొద్దాన. శ్రీనివాస్. (శుభోదయం న్యూస్): విజయనగరం జిల్లా రామభద్రపురం మండలంలోని పాడి వాని వలస గ్రామానికి చెందిన ఒక వ్యక్తిని 13 మద్యం సీసాలతో అదుపులోకి తీసుకొని కేసు నమోదు చేయడం జరిగింది. ఈ సందర్భంగాప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ ఇన్స్పెక్టర్ పి. చిన్నం నాయుడు మాట్లాడుతూ, అక్రమంగా మద్యం తరలిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు.. ఈ కార్యక్రమంలో సిబ్బంది పాల్గొన్నారు...

## బొందిమడుగుల గ్రామంలో
## పరిసరాల పరిశుభ్రత తో సంపూర్ణ ఆరోగ్యం....




తుగ్గలి, మండల రిపోర్టర్ మాధవ్ (శుభోదయం న్యూస్ ): మండల పరిధిలోని బొంది మడుగుల గ్రామంలో పరిసరాలు పరిశుభ్రంగా ఉంటే ప్రజలందరూ సంపూర్ణ ఆరోగ్యంగా ఉంటారనే కారణం తో రాష్ట్ర ప్రభుత్వం ప్రతినెలా మూడో శనివారం ను స్వచ్ఛ ఆంధ్ర- స్వచ్ఛదివస్ కార్యక్రమాన్ని ప్రారంభించినట్లు బొందిమడుగుల సర్పంచ్ చౌడప్ప, బొందిమడుగుల,గ్రామ పంచాయతీల సర్పంచ్ సలహాదారులు ప్రతాప్ యాదవ్, గోపాల్ రెడ్డి, పంచాయతీ కార్యదర్శులు చిన్న వెంకటేశు, అలంకొండ వెంకటేష్ లు అన్నారు.




శనివారం బొందిమడుగుల, గ్రామ పంచాయతీ ల నందు చెత్త నుంచి సంపద తయారీ కేంద్రాలను వారు రీ ఓపెనింగ్ చేశారు. అనంతరం ప్రజలకు చెత్త బుట్టలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా గ్రామాలలో ముమ్మరంగా గ్రామ పంచాయతీ వారు పారిశుధ్య పనులను చేయించారు. ఈ కార్యక్రమంలో వారు మాట్లాడుతూ గ్రామాల లో పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకుంటే సంపూర్ణ ఆరోగ్యంగా ప్రజలందరూ ఉంటారని అన్నారు. అందువల్ల ప్రజల ఆరోగ్యం కోసం గ్రామపంచాయతీ వారు గ్రామంలో పారిశుద్ధ పనులను ముమ్మరంగా చేపడతామని తెలిపారు. అందుకు ప్రజలు కూడా తమ ఇళ్ల వద్ద పరిసరాలను పరిశుభ్రంగా పెట్టుకోవాలని సూచించారు.

## సీనియర్ అసిస్టెంట్ గా ప్రమోషన్ పై
## వెళ్లిన వెంకటరాముడుకు ఘనంగా సన్మానం...



తుగ్గలి, మండల రిపోర్టర్ మాధవ్ (శుభోదయం న్యూస్): తుగ్గలి మండలం బొందిమడుగుల వీఆర్వో గా పనిచేస్తున్న వెంకటరాముడుకు సీనియర్ అసిస్టెంట్ గా ప్రమోషన్ వచ్చి పత్తికొండ ఆర్డిఓ కార్యాలయానికి వెళుతున్న సందర్భంగా శనివారము స్థానిక రెవెన్యూ అధికారులు, వీఆర్వోలు, విఆర్ఏలు, వివిధ గ్రామాల ప్రజలు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా తహసిల్దార్ రమాదేవి మాట్లాడుతూ ప్రమోషన్ పై వెళ్లిన వెంకటరాముడు మండలంలో చాలా చక్కగా విధులు నిర్వహించి రెవెన్యూ శాఖకు మంచి పేరు తీసుకొచ్చారని తెలిపారు. అనంతరం సన్మాన గ్రహీత వెంకట్ రాముడు మాట్లాడుతూ తుగ్గలి మండలంలో విఆర్ఓ గా పని చేసిన సమయంలో ప్రతి ఒక్కరూ అందించిన సహకారం వల్ల తాను విధులు నిర్వహించి ప్రజలకు తన వంతు సేవ చేసి రెవెన్యూ శాఖకు మంచి పేరు తీసుకొచ్చానని తెలిపారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహసిల్దార్ నాగరాజు, మండల సర్వేయర్ సుధాకర్, విఆర్వోల సంఘం నాయకులు నాగేంద్ర, కాశి రంగస్వామి, తదితరులు పాల్గొన్నారు.

## అంటువ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి...
## జోనల్ మలేరియా ఆఫీసర్ డాక్టర్ లక్ష్మీనాయక్...



తుగ్గలి, మండల రిపోర్టర్ మాధవ్ (శుభోదయం న్యూస్ ): గ్రామీణ ప్రాంతాలలోనే ప్రజలు అంటువ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని జోనల్ మలేరియా నివారణ ఆఫీసర్ డాక్టర్ లక్ష్మనాయక్ అన్నారు. శనివారం తుగ్గలి ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆయన తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తుగ్గలి లో తాను మొట్టమొదటిసారిగా వైద్యాధికారిగా పని చేశానని తెలిపారు. గ్రామీణ ప్రాంతాల్లోనే ప్రజలు అంటువ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. అలాగే వైద్యులు, వైద్య సిబ్బంది గ్రామీణ ప్రజలకు వైద్య సేవలు అందించి వారి మన్నలను పొందాలని తెలిపారు. అలాగే దోమల నివారణకు తీసుకోవలసిన జాగ్రత్తలను ఆయన వివరించారు. ఈ కార్యక్రమంలో వైద్య అధికారులు డాక్టర్ ప్రవీణ్ కుమార్, డాక్టర్ ప్రతిమ, మలేరియా సబ్ యూనిట్ ఆఫీసర్ వెంకటేశ్వర్లు, పి హెచ్ ఎన్ సరస్వతి ,సూపర్వైజర్లు వెంకటరమణయ్య, నాగమ్మ, తదితరులు పాల్గొన్నారు.

# సైబర్ నేరాల పట్ల అవగాహన ఆటోలలో ప్రచార కార్యక్రమం







యాడికి ఫిబ్రవరి 15 మండల రిపోర్టర్ బండారు బాలకృష్ణ ( శుభోదయం న్యూస్ )రోడ్డు మాసోస్తవాలలో భాగంగా అనంతపురం జిల్లా ఎస్పీ జగదీష్ ఐపీఎస్ ఆదేశాల మేరకు, తాడిపత్రి ఏఎస్పి రోహిత్ కుమార్ చౌదరి ఉత్తర్వులు మేరకు శనివారం యాడికి గ్రామం చెన్నకేశవ స్వామి ఆలయం ముందు సైబర్ సురక్ష అవేర్నెస్ ప్రోగ్రాం టాం టా%శీ% లో భాగంగా రెండు ఆటోలకు సైబర్ సురక్ష బ్యానర్లు కట్టి అక్కడ ఉన్నటువంటి ప్రజలందరినీ సమకూర్చి సైబర్ సురక్ష గురించి వివరించడమైనది. ఈమధ్య ప్రజలు చాలామంది సైబర్ నేరాలకు గురవుతున్నందున యాడికి మండలంలోని అన్ని గ్రామాలకు మరియు అన్ని పట్టణాలలో సైబర్ నేరాలపై మైకు ద్వారా ప్రజలకు అవగాహన కల్పిస్తారు కాబట్టి ప్రజలందరూ సైబర్ నేరాలపై అవగాహన కలిగి వాటిని పాటించి సైబర్ నేరాలు పట్ల జాగ్రత్తగా ఉండవలెనని పోలీస్ వారు విజ్ఞప్తి చేయడమైనది.

## చేనేత కార్మికులు మోసపోవద్దు:: ఏడివో పూల శ్రీనివాసులు



యాడికి ఫిబ్రవరి 15 మండల రిపోర్టర్ బండారు బాలకృష్ణ ( శుభోదయం న్యూస్ )మండల కేంద్రంలో గత కొన్ని రోజుల కిందట చేనేత కార్మికులతో మీ అకౌంట్ కు అమౌంట్ వస్తుంది అని చేనేత కార్మికుల జిరాక్సు తీసుకున్న వ్యక్తి ఇంటి వద్దకు శనివారం జౌళి శాఖ అధికారుల ఆదేశాలతో ఏడిఓ పూల శ్రీనివాసులు అతనికి జిరాక్సు మరియు అమౌంట్ ఇచ్చిన చేనేత కార్మికులతో కలసి వెళ్లడం జరిగింది. అతను ఇంటిదగ్గర లేకుండా ఎక్కడికో వెళ్లిపోవడం జరిగింది. అతనిని ఫోను ద్వారా సంప్రదించి ఏడీవో పూల శ్రీనివాసులు మాట్లాడడం జరిగింది. అతనితో మాట్లాడుతూ తీసుకున్న జిరాక్స్ లన్నీ చేనేత కార్మికులకు వెనక్కి




ఇచ్చేయాలని వారితో వసూలు చేసిన వంద రూపాయలను కూడా వెనక్కి ఇవ్వాలని లేకపోతే ప్రభుత్వపరంగా చర్యలు తీసుకుంటామని ఇకమీదట ఇటువంటి పథకాలు ఏవైనా వస్తే అఫీషియల్ గా మా చేనేత జౌళి శాఖ ఆఫీసు నుంచి మీ ఊరికి వచ్చి మేమే చెబుతామని, ఇటువంటి అనధికార వ్యక్తులను నమ్మి ఎటువంటి జిరాక్సు అందజేయవద్దని చేనేత కార్మికులకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో చేనేత కార్మికులు ఆలూరు చంద్రశేఖర్ రెడ్డి, బడిగించల హేమంత్ కుమార్,బండారు హరికృష్ణ, చెన్నా వెంకటసుబ్బయ్య, సిరివెళ్ల హరికృష్ణ, కాసెట్టి శ్రీనివాసులు, బండారు లోకేష్, పబ్బా బాలకృష్ణ, తదితరులు పాల్గొనడం జరిగింది..

# స్వచ్ఛతకు ప్రతీకలుగా నిలవాలి




రెంటచింతల, మండల రిపోర్టర్ - శ్రీనివాసరావు (శుభోదయం న్యూస్) : మండల పరిధిలోని సత్రశాల ఏపీ జెన్కో సాగర్ టెయిల్ పాండ్ లో శనివారం ‘స్వర్ణాంధ్ర- స్వచ్ఛ ఆంధ్ర’ కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో పాల్గొన్న జెన్కో ఎస్ ఈ వెంకటరమణ, జనరల్ మేనేజర్ శ్రీనివాస్ రావులు సిబ్బందితో కలిసి స్వర్ణాంధ్ర-స్వచ్ఛ ఆంధ్ర పై అవగాహనా ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో వారు మాట్లాడుతూ స్వచ్ఛత మన ఆరోగ్యానికి చాలా ముఖ్యం అని, ప్రతి ఒక్కరూ తమ పరిసరాలను శుభ్రంగా ఉంచుకుని స్వచ్ఛతకు ప్రతీకలుగా నిలవాలన్నారు. పర్యావరణ పరిరక్షణ, పరిశుభ్రతల ప్రాముఖ్యతపై అవగాహన కల్పించి స్వచ్ఛ ఆంధ్ర ప్రతిజ్ఞ చేశారు. స్వర్ణ ఆంధ్ర- స్వచ్ఛ ఆంధ్రలో అందరూ భాగస్వాములై పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకుని ఆహ్లాదకర వాతావరణంలో పని చేద్దామని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో ఈఈ సుబ్రహ్మణ్యం, ఏడీలు గిరిబాబు, బోడయ్య, ఏ ఈ మల్లేష్, జయపాల్ జెన్ కో సిబ్బంది పాల్గొన్నారు.

# శ్రీ శ్రీశ్రీ కోదండ రామచంద్రస్వామి,




శుభోదయం న్యూస్ : చింతలపూడి మండలం ప్రగడవరం గ్రామంలో శ్రీ శ్రీశ్రీ కోదండ రామచంద్రస్వామి, సీతమ్మ తల్లి దేవాలయ పునః ప్రతిష్ట మహోత్సవానికి హాజరై పూజ కార్యక్రమంలో పాల్గొని పూజలు నిర్వహించిన శాసన సభ్యులు శ్రీ సొంగా రోషన్ కుమార్, ఆయనతో పాటు మాజీ ఏఎంసీ చైర్మన్ జగ్గవరపు. ముత్తారెడ్డి, ప్రగడవరం,కూటమి.నాయకులు, కార్యకర్తలు మరియు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ఉభయ గోదావరి జిల్లాల ఎమ్మెల్సీ అభ్యర్థి పేరాబత్తుల రాజశేఖరంకే మొదటి ప్రాధాన్యత ఓటును వేయండి

ఎమ్మెల్సీ ఎన్నికల ఏలూరు పార్లమెంటు సమన్వయకర్త రెడ్డి అప్పల నాయుడు..




ఉమ్మడి ఉభయగోదావరి జిల్లాల (శుభోదయం న్యూస్) : పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థిగా ఎన్డీఏ కూటమి తరపున పోటీ చేస్తున్న ఉమ్మడి కూటమి అభ్యర్థి పేరా బత్తుల రాజశేఖరం గారికి మొదటి ప్రాధాన్యత ఓటును వేయాలని ఎమ్మెల్సీ ఎన్నికల ఏలూరు పార్లమెంట్ సమన్వయకర్త, ఏపీఎస్ఆర్టీసీ జోనల్ చైర్మన్, ఏలూరు జనసేన ఇన్చార్జి రెడ్డి అప్పలనాయుడు పిలుపునిచ్చారు.. ఎమ్మెల్సీ అభ్యర్థి పేరాబత్తుల రాజశేఖరం గారికి తమ మొదటి ప్రాధాన్యత ఓటును 1 అనే సంఖ్యకు వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని ఆయన ఓటర్లను కోరారు.. ఈ సందర్భంగా పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ గత ఐదు సంవత్సరాలలో ఆంధ్ర రాష్ట్రం విధ్వంసానికి గురైందని, ఆంధ్ర రాష్ట్రాన్ని బాగు చేసుకునే బాధ్యత ఓటర్లందరూ తీసుకోవాలన్నారు.. ఆంధ్ర రాష్ట్ర అభివృద్ధిలో అందరూ భాగస్వాములు కావాలన్నారు.. గత వైసీపీ ప్రభుత్వంలో ఉద్యోగ ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించలేదన్నారు.. దీంతో ఉపాధ్యాయులు, ఉద్యోగులు సైతం కూటమి ప్రభుత్వం వైపు మొగ్గు చూపుతున్నారని పేర్కొన్నారు.. కూటమి ప్రభుత్వం వచ్చిన 8 నెలల కాలంలోనే ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ గారు దేశ ప్రధాని నరేంద్ర మోడీ గారి సహకారంతో అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టడం జరిగిందని, ఆంధ్ర రాష్ట్రం గణనీయమైన అభివృద్ధి వైపు దూసుకెళ్తుందన్నారు.. కావున ఈనెల 27 వ తేదీన జరిగే ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఓటర్ మహాశయులు అందరూ తమ తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని, కూటమి ప్రభుత్వం పై నమ్మకం ఉంచి ఉభయ గోదావరి జిల్లాల ఎమ్మెల్సీ అభ్యర్థి పేరాబత్తుల రాజశేఖరం గారికి తమ మొదటి ప్రాధాన్యత ఓటును 1 అనే సంఖ్యకు వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని ఆయన కోరారు.. మీడియా సమావేశంలో నగర ప్రధాన కార్యదర్శి సరిది రాజేష్, కార్యదర్శి ఎట్రించి ధర్మేంద్ర, మీడియా ఇంచార్జీ జనసేన రవి తదితరులు పాల్గొన్నారు..

## ముగిసినపోషణ్ బి- పడాయిబి శిక్షణాకార్యక్రమం



బిట్రగుంట (శుభోదయం న్యూస్) : బోగోలుమండలం విశ్వనాథరావుపేటజిల్లాపరిషత్ ఉన్నతపాఠశాలలోమహిళాశిశు సంక్షేమశాఖకావలిప్రాజెక్టుఅధికారికే.సౌజన్యఆధ్వర్యంలోఅంగన్వాడీ కార్యకర్తలకుమూడురోజులపాటునిర్వహించినపోషణ్ బి పడాయిబి శిక్షణాకార్యక్రమంశనివారంతోముగిసింది. ఈసందర్భంగాఆమె మాట్లాడుతూకేంద్రప్రభుత్వంఆదేశాలమేరకుఅంగన్వాడీకేంద్రాలను బలోపేతంచేయడంలోభాగంగామూడునెలలనుండిఆరు సంవత్సరాలలోపుపిల్లలకుపోషకాహారం,చదువుపైశ్రద్ధ,తల్లులకు ఆరోగ్యసూచనలుతదితరఅంశాలపైఈనెల13నుండి15వరకుప్రత్యేక శిక్షణతరగతులునిర్వహించామన్నారు.అంగన్వాడికేంద్రాలలోఈసిసిఈ కార్యక్రమంద్వారాపిల్లలలోఆరురకాలఅభివృద్ధినిసాధించేందుకు 1000రోజులసంరక్షణ,తల్లిపాలు, సమతుల్యఆహారం,వ్యక్తిగత పరిశుభ్రత,రక్తహీనత, స్వచ్ఛభారత్,దివ్యాంగుల పరిరక్షణకార్యక్రమాలపై కార్యకర్తలకుసమగ్రశిక్షణఇవ్వడం జరిగిందన్నారు. పైకార్యక్రమంలో అంగనవాడిపర్యవేక్షణ అధికారులుకే.కోటేశ్వరి,బి. సుభాషిణి,డి.సుప్రజఅంగన్వాడికార్యకర్తలుతదితరులుపాల్గొన్నారు.

## బోగోలులోస్వచ్ఛఆంధ్ర స్వచ్ఛదివాస్



బిట్రగుంట: (శుభోదయం న్యూస్) : ప్రభుత్వంప్రతిష్టాత్మకంగానిర్వహిస్తున్నస్వచ్ఛఆంధ్ర స్వచ్ఛదివాస్ కార్యక్రమంలోభాగంగాశనివారం మండల పరిషత్ అభివృద్ధిఅధికారిసుబ్రహ్మణ్యంఆధ్వర్యంలోమండలపరిషత్ కార్యాలయంఆవరణలోనిపరిసరాలనుకార్యాలయసిబ్బందిశుభ్రం చేశారు. ప్రతినెలఒకశనివారంకార్యాలయంపరిసరాలనుశుభ్రం చేయడంజరుగుతుందన్నారు.కార్యక్రమంలోఆయనతోపాటుపంచాయిరాజ్ ఎఇ శ్రీనివాసులు, కార్యాలయసిబ్బంది,గృహనిర్మాణశాఖసిబ్బందితదితరులుఉన్నారు.

## పచ్చాకు ట్రాక్టర్ బోల్తా ఒకరు మృతి :



లింగసముద్రం మండలం సురేష్ (శుభోదయం న్యూస్ ): లింగసముద్రం మండలం ఆర్ఆర్ పాలెం గ్రామంలో వచ్చాక కూలీలు పొలంలో పచ్చ కొట్టుకొని తిరిగి వస్తుండగా మార్గమధ్యంలో ట్రాక్టర్ బోల్తా పడి ఒకరు మృతి చెందగా మరొకరి కాలు వీరిగాయి మృతి చెందిన వారు లింగసముద్రం గ్రామానికి సంబంధించినటువంటి కేతినేని కుమారి గాయపడిన వారు అ అర్ధాకులా లక్ష్మి.



## : నేడే బ్రహ్మకుమారి ఈశ్వరీయ విశ్వవిద్యాలయం సిల్వర్ జూబ్లీ కార్యక్రమం!



టంగుటూరు మండల రిపోర్టర్ :- వెంకటేశ్వర్లు టి (శుభోదయం న్యూస్) :- మండల కేంద్రమైన టంగుటూరు వాణి నగర్ లోని బ్రహ్మకుమారి ఈశ్వరి విశ్వవిద్యాలయం శాఖ ఏర్పడి 26 సంవత్సరాలు పూర్తి అయిన సందర్భంగా నేడు (ఆదివారం) సిల్వర్ జూబ్లీ ఉత్సవాన్ని నిర్వహిస్తున్నట్లు స్థానిక శాఖ నిర్వాహకులు బ్రహ్మ కుమార్ కేశవ శనివారం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముందుగా సంస్థ కార్యాలయం నుండి ఉదయం 9 గంటల 30 నిమిషాల నుండి పురవీధుల్లో శాంతి యాత్ర మొదలవుతుందన్నారు. తదనంతరం శాఖ కార్యాలయం వద్ద ఏర్పాటు చేసిన సభా ప్రాంగణంలో మహాశివరాత్రి సందర్భంగా శివ పరమాత్ముని జెండా ఆవిష్కరణ జరుగుతుందన్నారు. అనంతరం జరిగే సభా కార్యక్రమంలో స్థానిక ప్రముఖులైన మాజీ శాసనసభ్యులు పోతుల రామారావు మాజీ సర్పంచ్ బెల్లం జయంత్ బాబు బెజవాడ వెంకటేశ్వర్లు స్థానిక ఎస్సై నాగమల్లేశ్వరరావు మరియు వివిధ ప్రాంతాల నుండి బ్రహ్మకుమారి కేంద్ర నిర్వాహకులు విచ్చేసి ప్రసంగించడం జరుగుతుందన్నారు. కనుక ప్రజలంతా ఈ కార్యక్రమాల్లో పాల్గొని ఈ కార్యక్రమాన్ని జయప్రదం చేయవలసిందిగా బ్రహ్మకుమార్ కేశవ కోరడం జరిగింది.

## యర్రగొండపాలెంలో స్వర్ణ ఆంధ్ర - స్వచ్ఛ ఆంధ్రప్రదేశ్ కార్యక్రమం - స్వయంగా పాల్గొని రోడ్లపై చెత్తను శుభ్రపరిచిన ఎరిక్షన్ బాబు



ఎర్రగొండపాలెం, మండల్ రిపోర్టర్ - నారాయణ (శుభోదయం న్యూస్):యర్రగొండపాలెం పట్టణంలోని పలు వీధులలో నిర్వహించిన స్వర్ణ ఆంధ్ర - స్వచ్ఛ ఆంధ్రప్రదేశ్ కార్యక్రమంలో యర్రగొండపాలెం నియోజకవర్గ టీడీపీ ఇంచార్జ్ గూడూరి ఎరిక్షన్ బాబు గారు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వీధులలో ఉన్న చెత్తను అయన స్వయంగా ఊడ్చి ఎత్తారు. ఎరిక్షన్ బాబు గారు మాట్లాడుతూ... స్వచ్ఛ ఆంధ్రప్రదేశ్ నినాదంతో




యర్రగొండపాలెం నియోజకవర్గ ప్రజలు తమ వీధులను ప్రరిశుభ్రంగా ఉంచుకునే బాధ్యత అందరిదీ అన్నారు. పంచాయతీ కార్మికులతో పాటు తాము కూడా తన పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకువాలని పిలుపునిచ్చారు. అనంతరం పంచాయతీ కార్యాలయ పారిశుధ్య కార్మికులకు ఎరిక్షన్ బాబు గారు శాలువాలు, పూల దండలతో సన్మానం చేసి వారి సేవలను కొనియాడారు అనంతరం పట్టణంలో స్వచ్చత ర్యాలీ నిర్వహించారు..కార్యక్రమంలో మండల ఎంపీడీఓ శ్రీనివాసులు గారు, పంచాయతీ కార్యదర్శి రాజశేఖర్ రెడ్డి గారు, టీడీపీ కూటమి నాయకులు, పంచాయతీ పారిశుధ్య కార్మికులు పాల్గొన్నారు..

## పెద్దదోర్నాల ప్రభుత్వ డిగ్రీ కళాశాల నందు స్వర్ణ ఆంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమం



దోర్నాల మండల రిపోర్టర్- ఆవులయ్య( శుభోదయం న్యూస్): ప్రకాశం జిల్లా పెద్ద దోర్నాల మండలం లోని ప్రభుత్వ డిగ్రీ కళాశాల నందు స్వర్ణ ఆంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమములో భాగంగా స్వచ్ఛ ఆంధ్ర ప్రతిజ్ఞను శనివారం చేశారు. కళాశాల ఆవరణ ప్రాంతాలను శుభ్రం చేశారు. డాక్టర్ కే విజయబాబు మాట్లాడుతూ మనం పరిసరాలను శుభ్రంగా ఉంచుకున్నప్పుడే మంచి ఆరోగ్యాన్ని పొందవచ్చు అన్నారు. ప్రతి ఒక్కరూ తమ గ్రామాన్ని పరి శుభ్రముగా ఉంచుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో అధ్యాపక సిబ్బంది అధ్యాపకేతర సిబ్బంది తదితరులు పాల్గొని కార్యక్రమాన్ని జయప్రదం చేశారు.

## స్వచ్ఛ ఆంధ్ర. స్వచ్ఛ దివస్ కార్యక్రమంలో పాల్గొన్న కనిగిరి ఎమ్మెల్యే ఉగ్ర




కనిగిరి రిపోర్టర్ జి. ప్రసాద్ రావు (శుభోదయం న్యూస్): ప్రభుత్వ జూనియర్ కాలేజీలో స్వచ్ఛ ఆంధ్ర - స్వచ్ఛ దివస్ కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్రనరసింహారెడ్డి ప్రత్యేకంగా పాల్గొని, ఇంటిగ్రేటెడ్ హాస్టల్ పరిసరాలను స్వచ్ఛంగా చేయడంలో పాల్గొన్నారు.పరిసరాలలో చెత్తను చీపురు పట్టి శుభ్రం చేసిన అనంతరం చెట్లను తొలగించి రాళ్ళు ఉండడంతో వాటిని ఒక గుంటలో వేసారు



పరిసరాలలో గుంతలమయంగా ఉండడంతో అవసరం ఐతే మట్టి తోలించాలని ఆదేశించారు.అనంతరం ప్రభుత్వ ఉన్నత పాటశాల, జూనియర్ కాలేజ్ విద్యార్థులకు డస్ట్ బిన్స్ వాడకం, పర్యావరణ పరిరక్షణ మరియు పరిశుభ్రత యొక్క ప్రాముఖ్యతపై అవగాహన కల్పించి స్వచ్ఛ ఆంధ్ర ప్రతిజ్ఞ చేశారు.ఆయన మాట్లాడుతూ, స్వచ్ఛత మన ఆరోగ్యానికి చాలా ముఖ్యం అని, ప్రతి ఒక్కరూ తమ పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలనే సందేశాన్ని ఇచ్చారు.ఈ కార్యక్రమంలో మునిసిపల్ అధికారులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు, నాయకులు, తెలుగు మహిళలు పాల్గొన్నారు.

## శివరాత్రి సందర్భంగా శ్రీశైలం దేవస్థానంలో జరిగే బ్రహ్మోత్సవాలకు వెళ్లే భక్తులకు శ్రీశైలం రహదారిలో 24 గంటలు అనుమతి



దోర్నాల మండల రిపోర్టర్- ఆవులయ్య(శుభోదయం న్యూస్): ప్రకాశం జిల్లా పెద్ద దోర్నాల మండలం నుండి శ్రీశైలం మహా పుణ్యక్షేత్రంలో జరిగే మహాశివరాత్రి బ్రహ్మోత్సవాల కు శ్రీశైలం కు వెళ్లేందుకు ఈనెల 19 వ తేదీ నుండి మార్చి 1వ తేదీ వరకు అటవీశాఖ చెక్ పోస్ట్ వారు24 గంటలు అనుమతించనున్నారు. పాదయాత్రగా వచ్చే భక్తులకు అన్ని ఏర్పాట్లు చేస్తున్నట్లు శ్రీశైలం సబ్ డి ఎఫ్ ఓ అబ్దుల్ రహుఫ్ శుక్రవారం తెలిపారు. అటవీ ప్రాంతంలోకి 2-5 వాటర్ బాటిల్స్ తీసుకు వెళ్ళవచ్చుని ప్లాస్టిక్ వ్యర్థ పదార్థాలను చెత్త కుండీలో వేయాలన్నారు. సాధారణ రోజుల్లో రాత్రి 9 గంటలు నుండి ఉదయం 6 గంటల వరకు శ్రీశైలం కు రోడ్డు మార్గంలో అనుమతించరు. శ్రీశైలంలో జరిగే బ్రహ్మోత్సవాలకు ఫారెస్ట్ శాఖ 24 గంటలు అనుమతి ఇవ్వనుందని డిఎఫ్ఓ తెలిపారు.

## స్వచ్ఛ ఆంధ్ర శనివారం కార్యక్రమంలో పాల్గొన్న ఉపసర్పంచ్ యాదాల






పామూరు మండల రిపోర్టర్ బండి రమేష్ (శుభోదయం న్యూస్): పామూరు పట్టణం నందు కందుకూర్ రోడ్ లోనే నిర్వహించిన ప్రతి మూడవ శనివారం స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా పామూరు గ్రామపంచాయతీ చెత్త నుండి సంపద కేంద్రం వద్ద స్వచ్ఛంద కార్యక్రమాన్ని ఉప సర్పంచ్ యాదాల సాయికిరణ్ ఆధ్వర్యంలో కనిగిరి డివిజన్ డివిల్డిఓ శ్రీనివాస్ రెడ్డి మరియు పంచాయితీ ఈవో అరవింద్ రెడ్డి మరియు పంచాయతీ సిబ్బంది స్వచ్ఛంద ప్రతిజ్ఞ ప్రమాణాలు చేసి స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమం లో పాల్గొన్నారు ఈ కార్యక్రమంలో సచివాలయం సిబ్బంది టిడిపి నాయకులు జనసేన నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## భైరవకోనలో అటవీశాఖ ఆధ్వర్యంలో స్వర్ణ ఆంధ్ర స్వచ్ఛఆంధ్ర

కనిగిరి రిపోర్టర్ జి. ప్రసాద్ రావు (శుభోదయం న్యూస్): ప్రకాశం జిల్లా సి.ఎస్.పురం మండలం భైరవ కోన లో శనివారం అటవీ శాఖ వారి ఆధ్వర్యంలో స్వర్ణ ఆంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమం ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి కనిగిరి క్షేత్రాధికారి టీ.ఉమా మహేశ్వరరావు మాట్లాడుతూ ఆలయ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని, ప్లాస్టిక్ వాడకాన్ని తగ్గించాలని కోరారు.ఈ కార్యక్రమము లో ఆలయ ఈ.ఓ శ్యామ్ సుందర్, కనిగిరి ఎఫ్.ఆర్.ఓ టీ.ఉమ మహేశ్వరావ్, అలీమ్ ఎఫ్. ఎస్. ఓ, జే.వెంకటేశ్వర్లు ఎఫ్.ఏస్. ఓ, బీట్ ఆఫీసర్లు డి.బ్రహ్మం, సి హెచ్. మృదుల భారతి, ఏ. కె వి.కిషోర్, కేశవ మరియు అటవీ సిబ్బంది పా ల్గొనడం జరిగింది.

## జనవిజ్ఞాన వేదిక 2025 క్యాలండర్ ఆవిష్కరణ




ఒంగోలు, శుభోదయం న్యూస్ : జనవిజ్ఞాన వేదిక 2025 క్యాలండర్ ను స్థానిక భారతి నర్సింగ్ హొమ్ నందు డాక్టర్ కొల్లా నాగేశ్వర రావుచే ఆవిష్కరణ చేసారు. ఈ సందర్భంగా డాక్టర్ కొల్లా నాగేశ్వర రావు మాట్లాడుతూ సైన్స్ ప్రచార ఉద్యమంలో జనవిజ్ఞాన వేదిక పాత్ర ప్రముఖమైనది. మెరుగైన సమాజం ప్రధాన లక్ష్యంగా పని చేస్తున్న జనవిజ్ఞాన వేదిక ఆశయాలు తెలుసుకొని సభ్యత్వం పొందాలని సూచించారు.ఈ కార్యక్రమంలో జన విజ్ఞాన వేదిక ప్రకాశం జిల్లా ప్రధాన కార్యదర్శి కంచర్ల వెంకటేశ్వర్లు, జనవిజ్ఞాన వేదిక రాష్ట్ర నాయకులు శ్రీ కొల్లా మధు,శ్రీమతి కొండమ్మ గారు,సమతా కమిటీ బాధ్యులు శ్రీమతి సమత గారు,శ్రీ చిగురుపాటి చిన్నాజి,శ్రీమతి మీనా మరియు శ్రీ ధనుంజయ్ పాల్గొన్నారు.

## దోస్తీ ఫౌండేషన్ ఆధ్వర్యంలో దివ్యాంగులకు నిత్యవసర వస్తువులు వితరణ




ఒంగోలు, శుభోదయం న్యూస్ : దోస్తీ ఫౌండేషన్ చైర్మన్ షేక్ మహబూబ్ ఆధ్వర్యం లో సంతపేట రంగభవన్ దగ్గర దివ్యాంగుల హాస్టల్ వద్ద దివ్యాంగులకు నిరుపేదలకు నెలకు సరిపడ బియ్యము, నిత్యవసర వస్తువులు పండ్లు కాయలు పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా ప్రభుత్వ వికలాంగుల శాఖఏడి అర్చన మాట్లాడుతూ దోస్తీ ఫౌండేషన్ చైర్మన్ షేక్ మహబూబ్ దివ్యాంగులకు నిత్యవసర వస్తువులు అందించడం మానవత్వంతో కూడిన మంచి కార్యక్రమం అని గతంలో దివ్యాంగులకు జీవనోపాధికి కుట్టుమిషన్లు అందించారని తెలిపారు. దోస్తీ ఫౌండేషన్ చైర్మన్ మహబూబ్ మాట్లాడుతూ పేద విద్యార్థులకు వృద్ధులకు దివ్యాంగులకు మా వంతు సహకారం ఎప్పుడూ ఉంటుందని తెలిపారు .ఒంగోలు నగర అభివృద్ధి కమిటీ అధ్యక్షుడు మారెళ్ళ సుబ్బారావు మాట్లాడుతూ దోస్తీ ఫౌండేషన్ నిస్సయిలైన ఎందరో పేదలకు ఆర్థికంగా అండగా నిలిచారు తెలిపారు ఒంగోలు నగరంలో దోస్తీ ఫౌండేషన్ సేవలు విస్తరించి ఎక్కువమంది పేదలకు సేవ చేయాలని కోరారు. ఈ సేవ కార్యక్రమంలో నత్తన శ్రీనివాస రావు దివ్యాంగుల హాస్టల్ నిర్వాహకులు శివ కృష్ణారెడ్డి. రమణయ్య నరాల కృష్ణ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.



### టంగుటూరులో ప్రత్యేక ఆధార్ నమోదు కేంద్రాన్ని ఏర్పాటు చేయండి!

# తీవ్ర పరిస్థితులను ఎదుర్కొంటున్న ప్రజానీకం.

### నిమ్మకు నిరీతినట్లు వ్యవహరించడం దారుణం.

టంగుటూరు మండల రిపోర్టర్ :- వెంకటేశ్వర్లు టి (శుభోదయం న్యూస్) :- టంగుటూరులో ప్రత్యేక ఆధార్ నమోదు కేంద్రాన్ని సంబంధిత ప్రభుత్వ అధికారులు ఏర్పాటు చేయాలని ప్రజలు కోరుతున్నారు. నిమ్మకు నీరెత్తినట్టు వ్యవహరించడం దారుణమన్నారు. ఈ క్రమంలో భాగంగా గత పరిస్థితిని వివరించినట్లయితే.. స్థానిక పోస్ట్ ఆఫీస్ లోనో కొండపి రోడ్డులోని ఆంధ్ర బ్యాంకులోనో ఆధార్ కార్డు నమోదు జరిగింది. కానీ ఆ రెండు కేంద్రాల సర్వర్లు పనిచేయక లేక ఇతర కారణాల రీత్యా ఎత్తివేయడం జరిగింది. దీనివలన ఆధార్ లబ్ధిదారులు ఆధార్ కార్డులను అప్ గ్రేడ్ చేసుకోవడానికి ఇబ్బందులకు గురవుతున్న విషయం చాలా స్పష్టం. ఈ క్రమంలో ఆధార్ నమోదు చేసుకోవాలంటే ప్రధానంగా మహిళలు సైతం చిన్నపిల్లలను వెంటబెట్టుకొని ఒంగోలు నగరానికి ప్రయాణించాల్సిన పరిస్థితులు ఏర్పడ్డాయని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఈ పరిస్థితి కారణంగా ఆర్థిక రీత్యా ఆరోగ్యరీత్యా ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారనేది చాలా స్పష్టమని విశ్లేషకులు భావిస్తున్నారు. ఈ క్రమంలో ఆధార్ కార్డు యొక్క నేపథ్యాన్ని తీసుకున్నట్లయితే ప్రభుత్వ పథకాలు అందాలన్న ప్రధానంగా బ్యాంకు సేవలు పొందాలన్నా ఇతర విషయాల్లో కూడా ఆధార్ కార్డ్ ప్రధాన పాత్ర వహిస్తుందనేది చాలా స్పష్టంగా ఉంది. ఈ క్రమంలో ఈ మీనమేషాలు ఎందుకు?! అనేది ప్రశ్నార్థకంగా మారింది అనేది విశ్లేషకుల భావనగా ఉంది. ఇకనైనా సంబంధిత ప్రభుత్వాధికారులు తక్షణమే స్పందించి తాత్కాలిక నమోదు ప్రక్రియకు స్వస్తి పలికి ప్రజల సౌకర్యార్థం టంగుటూరులో పూర్తిస్థాయి ప్రత్యేక ఆధార్ కార్డు నమోదు కేంద్రాన్ని ఏర్పాటు చేయాలని పరిసర ప్రాంతాల ప్రజలు కోరుతున్నారు.

## గుత్తి శ్రీధర్ కి డాక్టరేట్ అవార్డు ఇచ్చిన ఇంటర్నేషనల్ హ్యూమన్ రైట్స్ డెవలప్మెంట్ యూనివర్సిటీ




కనిగిరి రిపోర్టర్ జి ప్రసాదరావు (శుభోదయం న్యూస్): ఇస్కాన్ సెంట్రల్ కమిటీ సభ్యులుమరియు పలు ఆధ్యాత్మిక సేవల దాత, ఎన్ హెచ్ ఆర్ సి కో కన్వీనర్ అయిన గుత్తి శ్రీధర్ గారు శనివారం ఢిల్లీ నందు మానవ మరియు ఆధ్యాత్మిక సేవలకు గుర్తుగా ఢిల్లీలోని ఇంటర్నేషనల్ హ్యూమన్ రైట్స్ డెవలప్మెంట్ యూనివర్సిటీవారు గౌరవ డాక్టరేట్ అవార్డు అందజేశారు. ఈ సందర్బంగా స్నేహితులు, పలు ఆధ్యాత్మిక సంస్థలు శుభాకాంక్షలు తెలిపారు.

## పొదిలి పట్టణంలో బీసీ ఉద్యోగ, ఉపాధ్యాయ, పెన్షనర్స్, జేఏసీ బృందం పర్యటన....



పొదిలి, శుభోదయం న్యూస్ :ఈరోజు పొదిలి పట్టణంలో ఉపాధ్యాయులు సజీవరావు గారి హౌస్ లో ఆంధ్రప్రదేశ్ బీసీ ఉద్యోగ, ఉపాధ్యాయ, పెన్షనర్స్, జేఏసీ సమావేశం జరిగింది..ఈ సమావేశం ఉపాధ్యాయులు సజీవరావు అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా ఆంధ్రప్రదేశ్ బీసీ ఉద్యోగ, ఉపాధ్యాయ, పెన్షనర్స్, జేఏసీ చైర్మన్ : మాదాసు రంగనాయకులు, వైస్ చైర్మన్ : నల్ల పోతుల శ్రీనివాసరావు, డిప్యూటీ సెక్రటరీ : దేవలూటి శంకర్ హాజరైనారు. ఈ సమావేశంలో బీసీ ఉద్యగుల యూనిటీ గురించి సుదీర్ఘంగా చర్చించడం జరిగింది..ఉద్యోగ,ఉపాధ్యాయ, పెన్షనర్స్, సభ్యత్వ నమోదు కార్యక్రమం అట్టహసంగా జరిగింది. ఈ సమావేశంలో 25 మంది ఉపాధ్యాయులు పాల్గొని సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని విజయవంతంగా ముందుకు తీసుకెళ్లే విధంగా కార్యాచరణ సిద్ధం చేయడం జరిగింది. ఈ సమావేశంలో యూ. శ్రీనివాసరావు, ఒ%శీ%గూరి సీతారామయ్య, గోనె శ్రీనివాసులు, వి. కృష్ణంరాజు, ఎం.ఎన్. నాగార్జునరావు, వై. హరిబాబు, సిహెచ్ శేషారావు,జె. వెంకటేశ్వర్లు, పి. కిరణ్ కుమార్, సి.హెచ్ వి. మురళీకృష్ణ, ఎస్ శ్రీనివాసరావు తదితర ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## పేద ప్రజల జీవితాలను మార్చేది చదువు ఒక్కటే వెంకటగిరి జూనియర్ సివిల్ కోర్టుజడ్జి ఓ.అనూష






వెంకటగిరి నియోజకవర్గం ఇన్చార్జ్ - వీసీ.సుబ్బరాయుడు (శుభోదయం న్యూస్): తిరుపతి జిల్లా దక్కిలి మండలం డి వడ్డిపల్లి ఫిబ్రవరి 15 సమాజంలో పేద ప్రజల జీవితాలను మార్చేది చదువు ఒక్కటేనని వెంకటగిరి జూనియర్ సివిల్ కోర్టు జడ్జి ఓ అనూష పేర్కొన్నారు, దక్కిలి మండలంలోని డి వడ్డిపల్లి గ్రామంలో శనివారం మండల లీగల్ సర్వీసెస్ కమిటీ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఈ కమిటీ సుప్రీంకోర్టు ఆధ్వర్యంలో పనిచేస్తుందని పేద ప్రజలు భూ వివాదాలు గాని కుటుంబ కలహాలు గాని ఉంటే పోలీస్ స్టేషన్లో పరిష్కారం గాని సమస్యలు ఒక తెల్ల కాగితంపై కోర్టులో అర్జీ ఇస్తే లాయర్లని పెట్టుకోలేని వారికి మేమే ఇరు వర్గాలను పిలిపించి సమస్య పరిష్కరించేందుకు సహాయం చేస్తామని తెలిపారు. ఇందుకు కోర్టు ఫీజు చెల్లించఅవసరం లేదని సంవత్సరాల తరబడి కోర్టు లచుట్టూ తిరగాల్సిన పని లేదన్నారు రెండు మూడు నెలల్లోనే సమస్య పరిష్కరించేందుకు కృషి చేస్తామన్నారు. పిల్లలు బాగా చదవాలని చదువు ఒక్కటే జీవితాలను మార్చే ఆయుధం అన్నారు. గ్రామాలను అభివృద్ధి చేసేందుకు ప్రతి ఒక్క ఇంటి నుండి ఒక్కొక్కరు తయారు కావాలన్నారు. ఆడపిల్లల్ని జడ్జి స్థానంలో కూర్చోబెట్టే సహకారం కుటుంబాల నుండి రావాలన్నారు. ఆడపిల్లలకి అత్తవారింట్లో సమస్యలు వచ్చినప్పుడు పోలీస్ స్టేషన్ కి వెళ్ళాలి అన్నారు అక్కడ పరిష్కారం కాకపోతే కోర్టులకి రావాలన్నారు. పోలీస్ స్టేషన్ కి కోర్టులకి వెళ్లటం పరువు తక్కువ కాదని తెలిపారు. కోర్టులలో పనిచేస్తుంది ఆడవారమేనని ,భయపడాల్సిన అవసరం లేదన్నారు. అనంతరం ఢీ వడ్డీపల్లి బీసీ కాలనీ లోని విద్యార్థుల హాస్టల్ ను తనిఖీ చేశారు వారితో మాట్లాడి వారి సౌకర్యాలు మరియు ఆహారం సక్రమంగా అందుతుందా క్వాలిటీ ఏ విధంగా ఉంది అని అడిగి తెలుసుకున్నారు తదుపరి హాస్టల్ కాంపౌండ్ లో రెండు చెట్లను నాటారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ 2 జగదీష్ బాబు మాట్లాడుతూ చదువు విద్యార్థుల జీవితాలకు మార్చే ఆయుధమన్నారు. ఎస్సై శివ శంకర్రావు మాట్లాడుతూ డి వడ్డీపల్లిలో మండల లీగల్ సర్వీస్ కమిటీ తరపున జడ్జిగారు రావడం గ్రామస్తుల అదృష్టమన్నారు. పేద ప్రజలకు కోర్టు అందిస్తున్న సేవలను సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. మాజీ ఎంపీపీ వెలికంటి.చెంచయ్య. తమ గ్రామంలో పేద ప్రజల సాగు చేసుకుంటున్నప్రభుత్వ భూములకు 87 మందిపై రెవెన్యూ అధికారులు కేసులు పెట్టి కోర్టుల చుట్టూ తిప్పుతున్నారని కేసు సమస్య పరిష్కరించాలని సమావేశంలో తెలిపారు. ఈ సమావేశంలో లోకథాలత్ సభ్యులు సుంకర రాజేష్. లాయర్లు రాజారావు అనుపమ స్వప్న. తాసిల్దార్ కార్యాలయ సీనియర్ అసిస్టెంట్ సుధీర్ విఆర్ఓ రామ్మోహన్ సచివాలయ సర్వేయర్ జగదీష్ పంచాయతీ సెక్రటరీ వెంకటేష్ గ్రామ సచివాలయ అధికారులు. గ్రామ సర్పంచి వేపమాను చెంచమ్మ. టిడిపి సీనియర్ నాయకుడు వెంకటపతి గ్రామ పెద్దలు అధిక సంఖ్యలో గ్రామ ప్రజలు పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి ఎస్ఐ శివశంకరరావు తమ సిబ్బందితో బందోబస్తు కల్పించారు.

# విద్యార్థులకు కంటి పరీక్షలు.

## 18 విద్యార్థులకు కంటి అద్దాలు పంపిణి





తనకల్లు, మండల రిపోర్టర్, రవీంద్ర (శుభోదయం న్యూస్): సత్య సాయి జిల్లా తనకల్లు మండలం కొక్కంటి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలోని తనకల్లు 2 సచివాలయం నందు గల కస్తూరిబా గాంధీ విద్యాలయం లో మండల కన్వీనర్ రెడ్డి శేఖర్ రెడ్డి హాస్పిటల్ డైరెక్టర్ నాగభూషణం, ఎస్ ఓ అమిధాబి, డీపీఎం డాక్టర్ అనురాధ మరియు డాక్టర్లు లోకేశ్వర్ రెడ్డి ధర్మరాజు గారి ఆధ్వర్యంలో స్కూల్ పిల్లలకు 18 మందికి ఉచితంగా అద్దాలు పంపిణీ చేయడం జరిగింది. ఈ స్కూల్ నందు 223 మందికి గాను కంటి పరీక్షలు నిర్వహించగా 18 మంది దృష్టిలోపం ఉన్నదని ఆప్తాల్మిక్ ఆఫీసర్ టి. గణేష్ రెడ్డి తెలిపారు. ఈరోజు శ్రీ సత్యసాయి జిల్లా నుండి విచ్చేసిన డి పి ఎం డాక్టర్ అనురాధ మాట్లడుతూ కన్నుల గురించి తీసుకోవలసిన జాగ్రత్తలు తినవలసిన కాయగూరలు పండ్లు పౌష్టికాహారం గురించి విద్యార్థులకు తెలియజేయడం జరిగింది. స్వచ్ఛ ఆంధ్ర ప్రదేశ్ గురించి పిల్లలకు తెలియజేసి అలాగే పిల్లలతో స్వచ్ఛ ఆంధ్ర ప్రతిజ్ఞ కూడా చేయించడం జరిగింది పరిసరాలు పరిశుభ్రత పాటించాలని మనము పాటిస్తూ ఇతరులకు కూడా పరిసరాల పరిశుభ్రత గురించి తెలియజేసి పరిసర ప్రాంతాలన్నిటిని శుభ్రంగా ఉంచుకోవాలని తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో తనకల్లు మండలం తెలుగుదేశం మండల కన్వీనర్ రెడ్డి శేఖర్ రెడ్డి ,తనకల్లు ఆసుపత్రి డైరెక్టర్ నాగభూషణం, సూపర్వైజర్ సూర్యనారాయణ రెడ్డి, హెల్త్ అసిస్టెంట్ ముసల్ రెడ్డి ఎం ఎల్ హెచ్ పి ధనలక్ష్మి ఏఎన్ఎం హసీనా,ఆశా కార్యకర్తలు రామకృష్ణమ్మ మరియు రమాదేవి ఉపాధ్యాయునులు, పిల్లలు మీడియా మిత్రులు పాల్గొనడం జరిగింది.






## ప్రభుత్వ ఉద్యోగి జయ నాయక్ గుండెపోటుతో మృతి.

లేపాక్షి, మండల రిపోర్టర్ అమరేష్ (శుభోదయం న్యూస్ ) లేపాక్షి మండల పరిషత్ కార్యాలయంలో సీనియర్ అసిస్టెంట్ గా విధులు నిర్వహిస్తున్న జయ నాయక్ కొద్దిసేపటి క్రితం గుండెపోటుతో మృతి.గతంలో గోరంట్ల మండల పరిషత్ కార్యాలయం లో కొన్ని సంవత్సరాలపాటు విధులు నిర్వహించారు.

## పార్టీ మారనందుకే సొసైటీ ఛైర్మన్ పై అవినీతి ఆరోపణలు

### -కాంగ్రెస్ అవినీతి ఆరోపణల్లో వాస్తవం లేదు

### -అధికారులపై రాజకీయ ఒత్తిడి

### -పొంతన లేని విధంగా రికవరీ ఉత్తర్వులు



టేక్మాల్ మండలం రిపోర్టర్ కృష్ణ (శుభోదయం న్యూస్) కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆరోపిస్తున్నట్లుగా సొసైటీలో ఎలాంటి అవినీతి జరగలేదని, తనపై చేస్తున్న ఆరోపణలు కేవలం రాజకీయ దురుద్దేశ్యంతో చేస్తున్నవేనని టేక్మాల్ పీఏసీఎస్ ఛైర్మన్ యశ్వంత్ రెడ్డి పేర్కొన్నారు. సొసైటీలో రూ.23,34,933 అవినీతి జరిగిందని, అట్టి డబ్బును రికవరీ చేయాలని అధికారులు ఆదేశించారని, అవినీతికి పాల్పడిన ఛైర్మన్ రాజీనామా చేయాలని కాంగ్రెస్ పార్టీ శ్రేణులు ఆరోపించారు. ఈ నేపథ్యంలో ఛైర్మన్ యశ్వంత్ రెడ్డి, బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు వీరప్ప, పార్టీ నాయకులు శనివారం ప్రెస్ మీట్ ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ నాయకులు ఆరోపిస్తున్నట్లు సొసైటీలో ఎలాంటి అవినీతి జరగలేదన్నారు. ధాన్యం కొనుగోలుకు సంబంధించిన రూ.11,46,325 అవినీతి జరిగినట్లుగా చెప్పిందంట్లో ఏ మాత్రం నిజం లేదన్నారు. సొసైటీకి సంబంధించిన పాత గోదాం రిపేరు, ప్రహరిగోడ నిర్మాణం, సీసీ, నీటి సౌకర్యం కోసం వేసిన బోరు ఖర్చులను కొత్తగా నిర్మించిన భవనానికి సంబంధించిన బిల్లులో విచారణ అధికారులు చూపడం వల్లనే ఈ తేడా ఉందన్నారు. 2019లో పెట్రోల్ బంకు ఏర్పాటు కోసం తీర్మానం చేయడం జరిగిందని, 2020లో బంకు ప్రారంభించినట్లు చెప్పారు. పెట్రోల్ బంకు నిర్మాణం కోసం అయిన ఖర్చును ఎంబి ప్రకారమే బిల్లులు తీసుకోవడం జరిగిందన్నారు. అయితే బంకు నిర్మాణం పూర్తి చేసి, పెట్రోల్ తెచ్చినప్పటికి అమ్మకానికి అనుమతికి 18నెలలు ఆలస్యం కావడం, అదే సమయంలో పెట్రోల్ ధర తగ్గడం వల్ల వ్యత్యాసం వచ్చిందన్నారు. పెట్రోల్ బంకు నిర్వహణ అధికారులకు సంబంధించినది. పెట్రోలు ఎంత కొనుగోలు చేశారు, ఎంత అమ్మకం జరిగింది, మిగులు ఉన్న పెట్రోల్ ఎంతా అనేది పూర్తిగా లెక్కలు చూడకుండానే రూ.5,14,167 అక్రమాలు జరిగాయని చెప్పడం సరికాదన్నారు. రుణాలు ఇచ్చినప్పుడు రైతుల నుంచి షేర్ అమౌంట్ తీసుకునేది బ్యాంకు. దీనికి ఛైర్మన్ కు ఏమీ సంబంధం లేదు. రైతుల నుంచి 10శాతం కంటే ఎక్కువగా షేర్ అమౌంట్ తీసుకుంటున్న విషయం నాకు తెలియదన్నారు. కేవలం రాజకీయ దురుద్వేశ్యంతో చేస్తున్న ఆరోపణలు తప్ప ఇందులో ఏమాత్రం నిజం లేదన్నారు. కాంగ్రెస్ పార్టీలో చేరితే అవినీతి విచారణ ఉండదని, పార్టీలో చేరాలని తనపై ఎంతటి ఒత్తిడి చేసిన తాను పార్టీ మారే ప్రసక్తే లేదన్నారు. తాను కాంగ్రెస్ ఉన్న సమయంలో కనిపించని అవినీతి, బిఆర్ఎస్ లో చేరాక, అది కూడ కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక తెలిసిందా అన్నారు. రైతుల సమక్షంలో బహిరంగ సమావేశం నిర్వహించి అవినీతిపై చర్చిద్దామన్నారు. విచారణ పూర్తి స్థాయిలో లేదని, అసంపూర్తిగా ఉందన్నారు. లేనిపోని ఆరోపణలు చేస్తూ అభివృద్ధి పథంలో ఉన్న సొసైటీలో విచారణ పేరిట రైతులకు లోన్లు ఇవ్వకుండా కాంగ్రెస్ పార్టీ ఆగం చేసిందన్నారు. జిల్లాలోని సొసైటీలన్ని రూ.5లక్షల వ్యయంతో భవనం కడితే గతంలో ఉన్న సొసైటీ ఛైర్మన్, ప్రస్తుత కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రూ.6.32లక్షల వ్యయంతో భవనం కట్టారని చెప్పారు. జిల్లాలో అంతట రూ.5లక్షలు ఐతే టేక్మాల్ లో మాత్రం రూ.6.32లక్షలు తీసుకున్నవాళ్లు అవినీతి గురించి మాట్లాడటమా? అని ప్రశ్నించారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిక అధికారులపై ఒత్తిడి తెచ్చి చేయించనట్లుగా విచారణ ఉందని బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు భక్తుల వీరప్ప అన్నారు. పొంతన లేదని విధంగా ఉన్న రికవరీ ఉత్తర్వులే ఇందుకు నిదర్శనమన్నారు. రాజకీయంగా ఎదుర్కోలేక ఇలాంటి అవినీతి ఆరోపణలు చేయడం శోచనీయమన్నారు.

## ధర్మ బిక్షం ఆశయాలను కొనసాగిద్దాం -సిపిఐ మండల కార్యదర్శి పోలపాక యాదయ్య



వలిగొండ మండల రిపోర్టర్ (శుభోదయం న్యూస్)యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల కేంద్రంలో కామ్రేడ్ బొమ్మగాని ధర్మ బిక్షం 103 వ జయంతి సందర్భంగా వారి చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించిన సిపిఐ మండల కార్యదర్శి పోలేపాక యాదయ్య అనంతరం మాట్లాడుతూ అప్పటి నైజాం రాచరిక వ్యవస్థ పై తిరుగుబాటు చేసిన గొప్ప మహాయోధుడు, పీడిత ప్రజల విముక్తికై తెలంగాణ సాయుధ పోరాటాన్ని కొనసాగించి ఆనాటి నైజం నవాబును ఎదిరించిన వీర యోధులు ఆ రోజుల్లో ఆర్య సమాజంతో పాటు 1940 విద్యార్థుల సమస్యలు పాస్టర్ల సమస్యలు, దున్నేవాడికి భూమి అన్నట్లుగా గీసే వాడిదే చెట్టు అనే నినాదం కూడా ఇచ్చాడు. అనేక ఉద్యమాలు చేసి ప్రజలను చైతన్య పరచి రాచరిక వ్యవస్థను కూలదొయ్యడంలో ప్రముఖమైన నాయకులని అన్నారు, అప్పటి నైజాం రాచరిక వ్యవస్థ పై ప్రజలను చైతన్య పరచి తిరుగుబాటు చేశారు. పీడిత ప్రజల విముక్తికై తెలంగాణ సాయుధ పోరాటాన్ని కొనసాగించి ఆనాటి నైజం నవాబును ఎదిరించిన వీర యోధుడు కామ్రేడ్ ధర్మ బిక్షం అని అన్నారు. మూడుసార్లు ఎమ్మెల్యేగా , రెండుసార్లు పార్లమెంటు సభ్యులుగా , కమ్యూనిస్టు పార్టీ సిపిఐ నాయకులుగా ప్రజలకు అనేకమైన సేవలు అందించరాని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షులు ఎల్లంకి మహేష్, సిపిఐ పట్టణ కార్యదర్శి సుద్దాల సాయికుమార్,మచ్చ లక్ష్మీనారాయణ, బొడిగ సుదర్శన్, పారుపల్లి నరసింహ, చొప్పరి వెంకటేష్, తదితరులు పాల్గొన్నారు.

## కుల గణన సర్వేలో పాల్గొనని వారికి అవకాశం కల్పించిన ప్రభుత్వం



వలిగొండ మండల రిపోర్టర్ (శుభోదయం న్యూస్)యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండలసామాజిక ఆర్థిక,విద్య ,ఉపాధి, రాజకీయ, కులగణన సర్వేలో గతంలో సర్వే లో నమోదు చేసుకొనని వారు,తిరిగి నమోదు చేసుకొనుటకుటొల్ ఫ్రీ నెంబర్ 040-21111111ద్వారా పేరు నమోదు చేసుకుంటే వారి ఇంటికి వచ్చి సర్వే ఫారంను పూర్తి చేయడం జరుగుతుందని మండల పరిషత్ అభివృద్ధి అధికారి జితేందర్ రెడ్డి అన్నారు,ఈ కుల గణనను నమోదు కార్యక్రమం మండల పరిషత్ కార్యాలయంలో ఏర్పాటు చేసి ప్రజాపాలన సేవా కేంద్రంలో ప్రత్యక్షంగా హాజరై వారి కుటుంబ సభ్యుల వివరాలు తీసుకొని సర్వే ఫారం నింపి అప్లోడ్ చేసుకోవలెను. అదేవిధంగా ఆన్లైన్లో సామాజిక కులగణన సర్వే ఫారం డౌన్లోడ్ చేసుకొని పూర్తి స్థాయిలో ఫారం నింపిన దరఖాస్తులు ప్రజాపాలన సేవా కేంద్రం ఎంపీడీవో కార్యాలయంలో సమర్పించి అప్లోడ్ చేసుకోవచ్చును. కావున వలిగొండ మండలంలోని వివిధ గ్రామాల ప్రజలు ఈ అవకాశాన్ని వినియోగించవలసిందిగా మండల ప్రజలకు తెలియజేయునైనది. గతంలో సర్వేలో పాల్గొనని కుటుంబ సభ్యులు మిగిలి ఉన్న వారు దయచేసి ఈ అవకాశాన్ని వినియోగించుకొని 100% సర్వే పూర్తి చేసుకొనుటకు సహకరించవలసిందిగా మండల పర్యాపరిషత్ అభివృద్ధి అధికారి జితేందర్ రెడ్డి ఒక ప్రకటనలో తెలియజేశారు.

## సంతు సేవాలాల్ మహారాజ్ 286వ జయంతి కార్యక్రమంలో పాల్గొన్న డాక్టర్ చీమ శ్రీనివాస్



వలిగొండ మండల రిపోర్టర్ (శుభోదయం న్యూస్)యాదాద్రి భువనగిరి జిల్లా, బీబీనగర్ మండలం, గుర్రాల దండి గ్రామంలో శనివారం జరిగిన సంత్ సేవాలాల్ మహారాజ్ 286వ జయంతి కార్యక్రమానికి తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర చైర్మన్ చీమ శ్రీనివాస్ హాజరై ఆయనకు ఘన నివాళులర్పించారు. అనంతరం జయంతి ఉత్సవాలలో సేవాలాల్ మహారాజును కొనియాడారు. ఈ సందర్భంగా తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర ఉపాధ్యక్షురాలు శ్రీమతి జానకి రెడ్డి, సేవాలాల్ ప్రముఖ సేవకుడు బంజారా నాయకుడు ధరావత్ చంద్రభాను నాయక్ సంత సేవాలాల్ మందిరంలో సేవాలాల్ బంజారా సమాజానికి అందించిన ఆర్తిని అందిపుచ్చుకొని ముందుకు సాగుతామని మాట్లాడినారు. సేవాలాల్ ఘన కీర్తిని నిరంతరం రాబోయే తరాలకు అందిస్తామని చెప్పినారు. ఈ సందర్భంగా బంజారా నాయకులు బంజారా మహిళలు సంత సేవాలాల్ మందిరం వద్ద పెద్ద ఎత్తున పాటలు పాడుతూ నృత్యాలు చేశారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం, అనంతపురం జిల్లా, గుత్తి మండంలోని సేవాఘడ్లో తేదీ 15 ఫిబ్రవరి 1739న బంజారాల ఆరాధ్య దైవం సంతు సేవాలాల్ మహారాజ్ రాంజీ నాయక్ తండాలో, తండ్రి భీమా నాయక్, తల్లి ధర్మనీ మాత లకు జన్మించారు. నేటికీ 284 సంవత్సరాల సందర్భంగా దేశవ్యాప్తంగా బంజారా లు అత్యంత భక్తిశ్రద్ధలతో ఘనంగా జయంతి ఉత్సవాలు జరుపుతున్నారు. సంత్ సేవాలాల్ పుట్టి తెలివి వస్తున్న క్రమంలోనే, సమాజంలోని రుగ్మతలను పరిశీలనగా చూస్తూ, వాటి పరిష్కారం కోసం ఆలోచనలు పెంచుకున్నాడు. ఒకచోట స్థిరనివాసం లేని పరిస్థితిని నాడు బంజారా సమాజం దేశవ్యాప్తంగా ఎదుర్కొన్నది. నాటి రాజుల యుద్ధాలలో యుద్ధ సామాగ్రిని తరలించే బానిసలుగా అనుభవిస్తున్న బాధలను చూసి సంతు సేవాలాల్ చెల్లించిపోయాడు. ధూమపానం మత్తు పదార్థాల వాడకంతో తండాలు తల్లడిల్లుతున్న అవస్థను చూసి దానిని రూపుమాపాలని, అందుకు బంజారాలను అనేక విధాలుగా చైతన్యం చేసే కార్యక్రమాలను నిరంతరం నిర్వహించాడు. దీంతో దేశవ్యాప్తంగా బంజారా సమాజం బయటి సమాజమంతా కూడా సంతు సేవాలాల్ సుగుణాలను గమనించి బంజారా సమాజమంతా ఆయనను అనుసరిస్తూ ప్రతి ఏడు తమ మార్గదర్శిని మననం చేసుకుంటున్నారు. బంజారా సమాజంలో చైతన్యం కల్పించిన మహోన్నత మానవతా మూర్తికి నేడు 286వ జయంతిని అత్యంత భక్తిశ్రద్ధలతో బంజారా సమాజం జరుపుకుంటున్నది. మహోన్నత మానవతామూర్తి సంతు సేవాలాల్ బోధనలు సమాజానికి అవసరమని సందర్భంగా పాల్గొన్న వారంతా అభిప్రాయపడ్డారు.

## పనిముట్లు ఇవ్వరు,రక్షణ కల్పించరు కానీ పని చేయాలని ఒత్తిడి చేస్తారు. ఇదెక్కడి న్యాయం?

### మున్సిపల్ కాంట్రాక్ట్ పారిశుధ్య కార్మికుల జాయింట్ యాక్షన్ కమిటీ



రామగుండం మండలం రిపోర్టర్- తిరుపతి, (శుభోదయం న్యూస్) మున్సిపల్ కాంట్రాక్ట్ పారిశుద్ధ్య కార్మికుల జాయింట్ యాక్షన్ కమిటీ ఆధ్వర్యంలో ఈరోజు మార్కండేయ కాలనీలోని లక్ష్మీ ఫంక్షన్ హాల్ లో జనరల్ బాడీ సమావేశం జరిగింది. దీనికి ముఖ్య అతిథులుగా బి.ఆర్.టి.యూ. మున్సిపల్ యూనియన్ గౌరవ అధ్యక్షులు మురళీధర్ రావు, సీఐటీయూ జిల్లా కార్యదర్శి ఎ.ముత్యం రావు లు హాజరై మాట్లాడుతు రామగుండంలో పని చేస్తున్న మున్సిపల్ పారిశుద్ధ కార్మికులపై అధికారులు కక్ష సాధింపు చర్యలకు పాల్పడుతున్నారని అన్నారు. అంతే కాకుండా పనిముట్లు అయిన చీపుర్లు,పారలు,గంపలు,మరియు రక్షణ పరికరాలు అయిన చెప్పులు, మాస్కులు, గ్లౌజులు తో పాటు బెల్లం, సబ్బులు, కొబ్బరి నూనె ఇవ్వకుండా అధికారులు పనులు చేయించుకుంటున్నారని అన్నారు. ఇవి ఇవ్వాలని అంటే మీకు ఇష్టం ఉంటే పని చేయండి,లేదంటే పనులకు రాకండి అంటున్నారని అన్నారు. కమీషనర్ ట్రాన్స్ ఫర్ అయినప్పటికీ ఇప్పటివరకు కొత్త కమీషనర్ గారిని కార్పొరేషన్ కు నియమించలేదన్నారు. కమీషనర్ గారి స్థానంలో వచ్చిన జిల్లా డిప్యూటీ కలెక్టర్ అరుణ శ్రీ గారు కార్మికుల పట్ల నిర్లక్ష్యం వహిస్తున్నారని అన్నారు. కార్మికులు తమ సమస్యలు పరిష్కరించాలని కోరితే కనీసం వినడానికి కూడా %% ఇష్టం చూపడం లేదని అన్నారు. వారు తన విధానాన్ని మార్చుకోవాలని అన్నారు. అదేవిధంగా కార్మికులకు పండుగ మరియు జాతీయ సెలవులు అమలు చేయాలని డిమాండ్ చేశారు. అసెంబ్లీ ఎన్నికల్లో పని చేసిన కార్మికులకు అన్ని ఏరియాల్లో వేతనాలు ఇచ్చారని కానీ రామగుండం మున్సిపల్ లో మాత్రం ఇప్పటి వరకు వేతనాలు ఇవ్వకపోవడం చూస్తుంటే కార్మికుల పట్ల అధికారులకు ఎంత నిర్లక్ష్యం ఉందో తెలుస్తుందని అన్నారు. అదేవిధంగా కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీలు అమలు చేయాలని అన్నారు. మోడీ ప్రభుత్వం 29 కార్మిక చట్టాలను మార్చి 4 లేబర్ కోడ్లు తీసుకు వచ్చారని వాటిని ఏప్రిల్ ఒకటి నుంచి అమలు చేయడానికి ప్రయత్నాలు చేస్తున్నారని వీటిని అడ్డుకోవాలని అన్నారు. ఈ సమావేశంలో సీఐటీయూ మున్సిపల్ గౌరవ అధ్యక్షులు వై.యాకయ్య, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జనగామ రాయమల్లు జిల్లా అధ్యక్షులు వేల్పుల కుమారస్వామి,నాయకులు కిషన్ నాయక్,రాదా కృష్ణ,నాగమణి,సారయ్య,సునీత,రామలక్ష్మి,పోసమ్మ,బోయిని రవీందర్,మంథని లింగయ్య,రాజేందర్, వేల్పుల రాయమల్లు, రూప,పద్మ, లత,లక్ష్మీ, లతోపాటు మున్సిపల్ కాంట్రాక్ట్ పారిశుధ్య కార్మికులు 300 మంది పాల్గొన్నారు.

## యుక్తి 2025 పోస్టర్ విడుదల చేసిన స్కూల్ ఆఫ్ మేనేజ్మెంట్ స్టడీస్, సీబిఐటీ హైదరాబాద్




హైదరాబాద్, శుభోదయం న్యూస్ : చైతన్య భారతి ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ (సీబిఐటీ), హైదరాబాద్ లోని మార్చి 4 మరియు 5 తేదీల్లో జరుగనున్న సుదీ లో భాగంగా స్కూల్ ఆఫ్ మేనేజ్మెంట్ స్టడీస్ (ఎస్ఎంఎస్) యొక్క వార్షిక మేనేజ్మెంట్ ఫెస్ట్ "యుక్తి 2025" కోసం అధికారిక పోస్టర్‌ను ఈ రోజు విడుదల చేసింది. పోస్టర్ విడుదల కార్యక్రమం సీబిఐటీ ప్రిన్సిపల్ ప్రొఫెసర్ సి.వి. నరసింహులు, ఎస్ఎంఎస్ హెడ్ డాక్టర్ ఎస్. సరస్వతి, మరియు యుక్తి 2025 కోఆర్డినేటర్లు డాక్టర్ టి. వెంకట రమణ మరియు డాక్టర్ రాకీ రేణాపూర్కర్ గార్ల సమక్షంలో జరిగింది. ఎస్ఎంఎస్ యొక్క ఫ్యాకల్టీ సభ్యులు మరియు విద్యార్థులు ఈ ఎదురుచూస్తున్న ఫెస్ట్‌ను ప్రారంభించడానికి సమావేశమయ్యారు. యుక్తి 2025 ఒక మేధో సంపన్నమైన అనుభవంగా రూపొందించబడింది, ఇందులో పాల్గొనేవారి విశ్లేషణాత్మక, వ్యూహాత్మక మరియు సృజనాత్మక నైపుణ్యాలను సవాలు చేసే వివిధ పోటీ ఈవెంట్‌లు ఉంటాయి. ఫెస్ట్‌లో ఈ క్రింది ఈవెంట్‌లు ఉంటాయి: పేపర్ ప్రెజెంటేషన్ పరిశోధన మరియు ఆవిష్కరణాత్మక ఆలోచనలకు వేదిక. పోస్టర్ ప్రెజెంటేషన్ ప్రభావవంతమైన వ్యాపార భావనలు మరియు వ్యూహాలను ప్రదర్శించడం. ఫిన్‌ఫ్లేర్ ఆర్థిక పరిజ్ఞానాన్ని పరీక్షించే ఫైనాన్స్-ఆధారిత పోటీ. డేటా డజిల్ డేటా-ఆధారిత నిర్ణయ తీసుకోవడంపై పోరాటం. యంగ్ ఆర్కాన్స్ %-% నాయకత్వం మరియు నిర్ణయ తీసుకోవడం సవాలు. బిజ్ మాస్టర్ వ్యాపార సిమ్యులేషన్ పోటీ. హెచ్ఆర్ మావెరిక్ మానవ వనరుల నిర్వహణ సవాలు. మార్కెటింగ్ రెబెల్స్ లీగ్ ఆవిష్కరణాత్మక మరియు విఘాతక మార్కెటింగ్ వ్యూహాల పరీక్ష. యుక్తి 2025 మేనేజ్మెంట్ విద్యార్థులకు పరిశ్రమ నిపుణులు మరియు సహచరులతో ఇంటరాక్ట్ అవడానికి, పోటీ పడటానికి మరియు నెట్‌వర్క్ చేయడానికి ఒక డైనమిక్ వేదికను అందించడం లక్ష్యంగా పెట్టుకుంది. స్కూల్ ఆఫ్ మేనేజ్మెంట్ స్టడీస్, సీబిఐటీ, అన్ని సంస్థల నుండి విద్యార్థులను ఈ గ్రాండ్ ఫెస్ట్‌లో పాల్గొనమని ఆహ్వానిస్తోంది మరియు దీనిని ఒక గొప్ప విజయంగా మార్చమని కోరుతోంది.

## ఎంసిఏ విభాగం సుధీ 2025లో భాగంగా టెక్యన్ పోస్టర్ విడుదల




హైదరాబాద్, శుభోదయం న్యూస్ : సుధీ 2025లో భాగంగా చైతన్య భారతి ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ (సీబిఐటీ) యొక్క ఎంసిఏ విభాగం, "టెక్యన్" అనే ప్రతిష్ఠాత్మక సాంకేతిక కార్యక్రమాన్ని నిర్వహించనుంది. , ఈ జాతీయ స్థాయి విద్యార్థి సాంకేతిక ఫెస్ట్, 2025 మార్చి 4-5 తేదీల్లో జరగనుందిని కళాశాల పబ్లిక్ రిలేషన్స్ ఆఫీసర్ డాక్టర్ జి ఎన్ ఆర్ ప్రసాద్ తెలిపారు. టెక్యన్ యొక్క అధికారిక పోస్టర్‌ను ఈ రోజు ఫ్యాకల్టీ సభ్యులు, విద్యార్థి కోఆర్డినేటర్లు మరియు గౌరవనీయ అతిథుల సమక్షంలో విడుదల చేసారు. ఈ కార్యక్రమంలో పేపర్ మరియు పోస్టర్ ప్రెజెంటేషన్, సౌండ్ ఇంజినీర్, టెక్‌టాక్ట్, కోడ్ సైఫర్, ల్యాన్ గేమింగ్, టెక్ మ్యాట్రిక్స్, ది మెమరీ మాస్టర్, ట్రెజర్ హంట్, స్క్రీమ్ టు విన్, గెస్ ది ఫ్లిక్ మరియు మరెన్నో సరదా గేమ్‌లు ఉంటాయి. సీబిఐటీ ప్రిన్సిపల్ ప్రొఫెసర్ సి.వి. నరసింహులు గారు ఇలాంటి కార్యక్రమాలు విద్యార్థులలో సాంకేతిక జ్ఞానాన్ని పెంపొందించడం, ఆవిష్కరణలను ప్రోత్సహించడం మరియు సహకారాన్ని పెంపొందించడంలో కీలక పాత్ర పోషిస్తాయని అన్నారు. "టెక్నియన్" యువ మనస్సులకు కోడింగ్ సవాళ్లు, మరియు సాంకేతిక చర్చలలో పాల్గొనడానికి ఒక వేదికను అందిస్తుంది, ఇది వారి ప్రాబ్లమ్-సాల్వింగ్ నైపుణ్యాలను మెరుగుపరచడంలో మరియు తాజా సాంకేతిక అభివృద్ధులతో అప్-టు-డేట్‌గా ఉండడంలో సహాయపడుతుంది. ఇలాంటి ప్రయత్నాలు సీబిఐటీ యొక్క సాంకేతిక విద్య మరియు పరిశోధనలో శ్రేష్ఠతను ప్రోత్సహించే దృష్టికి అనుగుణంగా ఉంటాయి. ఈ సందర్భంగా మాట్లాడుతూ, ఎంసిఏ విభాగాధిపతి డాక్టర్ బి. ఇందిరా గారు టెక్నియన్ విద్యార్థులు తమ నైపుణ్యాలను ప్రదర్శించడానికి, ఆవిష్కరణాత్మక ఆలోచనలపై సహకరించడానికి మరియు నవీన సాంకేతికతల గురించి అవగాహన పొందడానికి ఒక డైనమిక్ వేదికను అందిస్తుందని అన్నారు. కళాశాల పి ఆర్ ఓ డాక్టర్ జి.ఎన్.ఆర్. ప్రసాద్ గారు సీబిఐటీ ఎప్పుడూ సాంకేతిక శ్రేష్ఠత మరియు పరిశోధన-ఆధారిత అభ్యాసాన్ని ప్రోత్సహించడంలో ముందంజలో ఉందని మరియు "టెక్నియన్" ఆ దిశలో మరొక అడుగు అని అన్నారు. నూతన యుగ సాంకేతికతలు, కోడింగ్ సవాళ్లు మరియు ఇంటరాక్టివ్ సెషన్‌లను అన్వేషించడానికి యువ మనస్సులను కలిపినందుకు ఎంసిఏ విభాగం మరియు ఆర్గనైజింగ్ టీమ్ ప్రయత్నాలను నేను ప్రశంసిస్తున్నాను. అన్ని పాల్గొనేవారికి నా శుభాకాంక్షలు తెలియజేస్తున్నాను మరియు ఈ కార్యక్రమం తీసుకువచ్చే ఉత్సాహం, సృజనాత్మకత మరియు ఆవిష్కరణను చూస్తున్నందుకు ఆతృతగా ఉన్నాను. ఈ కార్యక్రమం యొక్క ఫ్యాకల్టీ కోఆర్డినేటర్లు డాక్టర్ ఎం. రామచందర్ మరియు శ్రీ పి. కృష్ణ ప్రసాద్ మరియు విద్యార్థి కోఆర్డినేటర్లు పి. నెహాల్ రెడ్డి మరియు టి. సాయి ప్రియ. ఎంసిఏ విభాగం వివిధ సంస్థల నుండి విద్యార్థులను ఈ ఉత్తేజకరమైన అవకాశాన్ని పూర్తిగా ఉపయోగించుకోవడానికి మరియు వారి సాంకేతిక జ్ఞానం మరియు ప్రాబ్లమ్-సాల్వింగ్ నైపుణ్యాలను మెరుగుపరచుకోవడానికి ఆహ్వానిస్తోంది.

## మానసిక ఒత్తిడిని అధిగమించాలి
## తెలంగాణ సైకలాజికల్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు ప్రముఖ సీనియర్ సైకాలజిస్ట్ డాక్టర్ ఎం.ఏ.కరీం



హైదరాబాద్, శుభోదయం న్యూస్ : పోటీ ప్రపంచంలో మారుతున్న కాలంతో పాటు నేటి యువతీ యువకుల ఆలోచనాసరళిలో మార్పు ఎంతైనా అవసరం ఉందని, జీవితంలో విజయాలు సాధించాలంటే చేసే పనిమీద శ్రద్ధ పట్టుదల ఉండాలని చేసే ప్రయత్నంలో ఎన్నో అవాంతరాలు ఎదురవుతాయని అలాంటి సమయంలో ఎదురయ్యే మానసిక ఒత్తిళ్లను అధిగమించాలని తెలంగాణ సైకలాజికల్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు ప్రముఖ సీనియర్ సైకాలజిస్ట్ డాక్టర్ ఎం.ఏ.కరీం అన్నారు. శనివారం హైదరాబాద్ రాజేంద్రనగర్ లోని తెలంగాణ కో-అపరేటివ్ ట్రైనింగ్ ఇనిస్టిట్యూట్ లో యువజన మరియు క్రీడా మంత్రిత్వశాఖ నెహ్రూ యువ కేంద్రం ఆధ్వర్యంలో యువత మనోవికాసానికి దోహదపడే విధంగా నిర్వహించిన మానసిక అవగాహన సదస్సులో సీనియర్ సైకాలజిస్ట్ డాక్టర్ ఎం.ఏ.కరీం ప్రధాన శిక్షకులుగా పాల్గొని యువతకు కెరీర్ ప్లానింగ్, గోల్ సెట్టింగ్ వంటి అంశాలపై అవగాహన కల్పించారు. ఆధునిక జీవనశైలికి అలవాటు పడిన యువత ఉద్వేగ నియంత్రణ కోల్పోయి మానసిక రుగ్మతవైకల్యానికి గురవుతున్నారని అన్నారు. యువత భావి జీవితంలో ఇతరుల మీద ఆధారపడకుండా స్వతంత్రంగా జీవించడానికి తగిన ప్రాథమిక నైపుణ్యాలను ఎలా పెంపొందించుకోవాలో ప్రయోగాత్మక ప్రదర్శన రూపంలో బోధించారు. జీవన క్రియలలో ఏర్పడే అసమానతలను తనకు తాను గుర్తుంచుకోవాలని హితవు పలికారు. యువత తమ మానసిక క్షయాకరణను ముందే గుర్తించి నివారించుకునే విధి విధనాలపై సమగ్ర అవగాహన కల్పించారు. ఉన్నత మైన లక్ష్యాలను సాధించేందుకు చేసే ప్రయత్నంలో తమ సామర్థ్యస్థాయిని అంకిత భావం, శ్రమించే తత్వాన్ని బలపర్చుకొని ఛాలెంజ్ గా తీసుకోవాలని ఆయన అన్నారు. కార్యక్రమంలో భాగంగా మైండ్ పవర్, జ్ఞాపక శక్తి సామర్థ్యాలను ఏకాగ్రతతో మనసుని అదుపులో ఉంచడానికి దోహదం చేసే ఆధునిక ప్రయాసాలను డెమో రూపంలో అందరిచేత చేయించారు. మానసిక ఆరోగ్య సమస్యల పరిష్కారం కొరకు ఆన్ లైన్ లో ప్రతి రోజు ఉదయం పది గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు ఫోన్ 9440488571 నెంబర్ పై మానసిక నిపుణులు అందుబాటులోఉంటారని డాక్టర్ కరీం తెలిపారు. ఈ కార్యక్రమంలో హైదరాబాద్ జిల్లా యువజన అధికారిని ఖుష్బూ గుప్తా, ప్రోగ్రాం అధికారి యాదగిరి, యువజన సర్వీసుల శాఖ అధికారులు సిబ్బందితోపాటు యువతీ యువకులు పాల్గొన్నారు.

### నూతనంగా నిర్మిస్తున్న
## పోచమ్మ తల్లి ఆలయ నిర్మాణానికి 1,20,000 విరాళం అందజేత
### - ఈదుల నాగులపల్లి తాజా మాజీ వైస్ చైర్మన్ రాములు గౌడ్



జిన్నారం: (శుభోదయం న్యూస్)జిన్నారం మండల కేంద్రంలో నూతనంగా నిర్మిస్తున్న పోచమ్మ తల్లి ఆలయ నిర్మాణానికి ఈదుల నాగులపల్లి తాజా మాజీ వైస్ చైర్మన్ రాములు గౌడ్ ఒక లక్ష ఇరవై వేల రూపాయలు విరాళంగా అందజేయడం జరిగింది ఆయనకు కమిటీ సభ్యులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఆయన మాట్లాడుతూ అమ్మవారి కృప అందరిపై ఉండాలని ఆలయ నిర్మాణానికి తన వంతు సహకారం అందించానని అందరికీ దైవభక్తి కలిగి ఉండాలని ఆ తల్లిని వేడుకుంటూ జిన్నారం గ్రామస్తులు నిర్మిస్తున్న పోచమ్మ తల్లి ఆలయానికి వారికి ఉన్న దైవభక్తిని వారికున్న శ్రద్ధను కమిటీ సభ్యులకు గ్రామస్తులకు ఎల్లవేళలా అమ్మవారి ఆశీస్సులు ఉంటాయని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ రాష్ట్ర నాయకులు వెంకటేశం గౌడ్, మాజీ ఎంపిటిసి శ్రీనివాస్ రెడ్డి, నరసింహారెడ్డి, మంద రమేష్, లింగం, బండి శ్రీకాంత్ గౌడ్, బ్రహ్మేందర్ గౌడ్, గాండ్ల బ్రహ్మేందర్, నర్సింగ్ రావు, భాస్కర్, చంద్రారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## : ఫేక్ పట్టాలు సృష్టించి లక్షల్లో అమ్ముకున్నారు..!!
## రెవెన్యూ వారూ,భూ కబ్జా దారులపై చర్యలు ఏవి...??



విజయనగరం, జిల్లా ప్రతినిధి, బొద్దాన. శ్రీనివాస్.(శుభోదయం న్యూస్):ఈ సందర్భంగా బోను గంగరాజు మాట్లాడుతూ,బొబ్బిలి మున్సిపాలిటీ లో ఉన్నటువంటి ఇందిరమ్మ కాలనీ లో స్థలాలు పేదవాడికి 16/33ధనవంతుడు కీ 30/60 అదికూడా పేద లకి ఇచ్చిన ఇళ్ళు కూడా కబ్జాలు చేసి ఫేక్ పట్టాలు సృష్టించి అమ్ముకున్నారు.కాలనీ పరిస్థితి.బొబ్బిలి ఇందిరమ్మ కాలనీ కబ్జాలు జరిగాయి అని ఆధారాలు తో చూపించిన.ఆధారాలు అధికారులు కీ ఇచ్చిన పట్టించుకోవడం లేదు అధికారులు ఎందుకు? ఏమైనా కబ్జాలు చేసే వారు మీకు ఏమైనా వత్తిడి తెస్తున్నారా?పేద వారికీ న్యాయం చెయ్యండి.ఇందిరమ్మ కాలనీ లో పేదలకి ఇచ్చిన ఇళ్ళు ఫేక్ పట్టాలు సృష్టించి లక్షల్లో అమ్ముకున్నారుఅసలు గతంలో కాలనీ లో ఎంక్వయిరీ చేసారు అప్పుడు ఖాళీ స్థలాలు 496 పునాదులు ఉన్నాయి అని అంటున్నారు అవి ఇప్పుడు లేవు. మొత్తం ఫేక్ పట్టాలు సృష్టించి అమ్ముకున్నారు కొంతమంది.వాటితాలుక ఆధారాలు ప్రభుత్వం అధికారులకి ఇవ్వడం జరిగింది .మా డిమాండ్ కబ్జాలు చేసిన స్థలాలు కాళీ చేసి పేదలకి ఇప్పించండి.ఇందిరమ్మ కాలనీ లో కబ్జాలు చేసిన స్థలానికి ఇంటి పన్నులు వెయ్యమని డిమాండ్ చేస్తున్నారు అధికారులు కీ దయచేసి అధికారులు కీ విన్నపం అలాంటి వాటికీ పన్నులు వెయ్యకండి. మరియు ఇంత వరకు అలాంటి వాటికీ వేస్తే కెన్సల్ చెయ్యండి. ఈ కార్యక్రమంలో,గోపి రమణ లక్ష్మీ తదితరులు పాల్గొన్నారు,

## కర్మన్ ఘాట్ ఆంజనేయస్వామి సేవలో శంకర్‌పల్లి మహిళలు




శుభోదయం ప్రతినిధి/ శంకర్‌పల్లి : శంకర్‌పల్లి మున్సిపాలిటీకి చెందిన మహిళలు శనివారం నగరంలోని కర్మన్ ఘాట్ ఆంజనేయ స్వామి ఆలయంలో ఒకరోజు సేవలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మహిళలు మాట్లాడుతూ హనుమాన్ ఆలయంలో సేవ చేయడం ఎంతో అనుభూతినిచ్చిందని, చాలా ఆనందంగా ఉందని తెలిపారు. సమయం, ఓపిక ఉన్నప్పుడే మహిళలు స్వామివారి సేవలలో పాల్గొనాలని పిలుపునిచ్చారు.

## శంకర్పల్లి పరిధిలో పలు హెూటల్లో తనిఖీలు చేసిన మున్సిపల్ కమిషనర్ యోగేష్



శంకర్ పల్లి, శుభోదయం న్యూస్ : పురపాలక సంఘం శంకర్ పల్లి పరిధిలో నేడు ఉదయం 12 గం. లకు పలు హెూటల్స్ యందు తనిఖీలు నిర్వహించి పరిశుభ్రంగా, లేనందుకుమరియు స్టోరేజ్ ఫుడ్( మిగిలిపోయిన చికెన్, అల్లం పేస్టులు మరియు అన్నము) ను వాడినందుకు అట్టి హెూటల్స్ కి జరిమానాలు విధించడం జరిగింది. ఇట్టి కార్యక్రమము నందు మున్సిపల్ కమిషనర్ యోగేష్ వార్డు ఆఫీసర్ లు,



ఎన్విరాన్మెంట్ ఇంజనీరి ఆనంద్, శానిటేషన్ జవాన్ లు పాల్గొనడం జరిగింది.జరిమానాలు విధించడం జరిగింది.పల్లె రుచులు హెూటల్:5000/మసుల్దార్ మండి:30000/ఎస్వీఆర్ బెకిరి మిగతా బేకరీస్ కి అండ్ హెూటల్స్ కి :5000/-

## క్లస్టర్ సమావేశాల సమయం పెంచడాన్ని నిరసిస్తూ పెనుకొండలో ఉపాధ్యాయ సంఘాల నిరసన



శ్రీసత్యసాయి జిల్లా బ్యూరో వై. పోతులయ్య (శుభోదయం న్యూస్): క్లస్టర్ సమావేశాల సమయం పెంచడాన్ని నిరసిస్తూ పెనుగొండలో ఉపాధ్యాయ సంఘాలు నిరసన చేపట్టాయి.ఐదు గంటల వరకూ క్లస్టర్ కాంప్లెక్స్ జరుగుతాయని చెప్పి, సాయంత్రానికల్లా ఐదున్నర వరకు ఉండాలని నియంతృత్వ ధోరణితో ప్రభుత్వం కానీ,అధికారులు కానీ చెప్పడం సరైన నిర్ణయం కాదని, ఇది మీకు ఎంతవరకు భావ్యమో అర్థం కాలేదని యుటిఎఫ్ శ్రీసత్యసాయి జిల్లా శాఖ, ఏపీఎస్ టి ఏ ఆధ్వర్యంలో ప్రభుత్వ ఉన్నత పాఠశాల క్లస్టర్ రిసోర్స్ సెంటర్ పెనుకొండ నందు క్లస్టర్ సమావేశాలకు హాజరైన ఉపాధ్యాయులతో కలసి పెద్ద ఎత్తున నిరసన తెలియచేయడం జరిగింది. ఈకార్యక్రమం లో యుటిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి, ఎం. సుధాకర్, ఏపీఎస్ టిఏ రాష్ట్ర అధ్యక్షులు, కాడిశెట్టి శ్రీనివాసులు, జి.రమేష్, సి నరేష్, పి. కృష్ణ నాయక్, పి. హసీనా బేగం,విజయ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

## కెనరా బ్యాంకు సేవలు సద్వినియోగం చేసుకోవాలి
## డిపాజిట్లు చేసి బ్యాంక్ అభివృద్ధికి ఖాతాదారులు సహకరించాలి
## ఇంటింటికి బ్యాంక్ పథకాలను ఇంటింటి ప్రచారం లో కెనరా బ్యాంక్ సిబ్బంది




సింగరాయకొండ, మండల రిపోర్టర్ పసుమర్తి జాలయ్య (శుభోదయం న్యూస్ ):-కెనరా బ్యాంక్ పథకాలు, ఖాతాదారులకు అందించే బ్యాంక్ సేవలను సద్వినియోగం చేసుకుంటూ కెనరా బ్యాంక్ లో డిపాజిట్లు చెయ్యాలని ఖాతాదారులు, ప్రజలకు కెనరా బ్యాంక్ రీజినల్ మేనేజర్ బరూరి నారసింహ మారుతి శశి ధర రావు పిలుపు ఇచ్చారు. కెనరా బ్యాంక్ రీజినల్ స్థాయిలో చేపట్టిన బ్యాంకు పథకాల ఇంటింటి ప్రచార కార్యక్రమాన్ని సింగరాయకొండ బ్రాంచ్ లో ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా కెనరా బ్యాంక్ పథకాల ప్రచార కరపత్రాన్ని ఆయన విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ బ్యాంకు చేపడుతున్న కస్టమర్ సేవలు, కొత్త కొత్త పథకాలు గురించి వివరిస్తూ ఖాతాదారులు డిపాజిటర్లు, ప్రజల లో అవగాహన కల్పించేందుకు ప్రత్యేకంగా ఇంటింటి ప్రచారం చేపట్టామన్నారు. విద్యార్థులు, ఔత్సాహిక పారిశ్రామిక వేత్తలకు, విద్యార్థులకు, జీరో అకౌంట్ తో సేవలు అందించేందుకు కెనరా బ్యాంక్ సిద్ధంగా ఉందన్నారు. ఖాతాదారులు కెనరా బ్యాంక్ సేవలను సద్వినియోగం చేసుకోవాలని శశిధర్ కోరారు.ఈ



సందర్భంగా సింగరాయకొండ బ్రాంచ్ మేనేజర్ మాట్లాడుతూ రామాంజనేయులు గ్రామీణ, తీర ప్రాంతంలో కెనరా బ్యాంకు సేవలను ఖాతాదారులకు ప్రజలకు అందుబాటు లోకి తెచ్చిందని బ్యాంకు పథకాలను సద్వినియోగం చేసుకుని అభివృద్ధికి బాటలు వేసుకోవాలని కోరారు. బ్యాంకు పథకాలు, సేవల గురించి ప్రజలలో అవగాహన కల్పిస్తూ కెనరా బ్యాంక్ సిబ్బంది పాకల రోడ్డు లోని కెనరా బ్యాంక్ బ్రాంచ్ నుండి ట్రంక్ రోడ్డు లో ర్యాలీ నిర్వహించారు. ప్రజలకు అవగాహన కలిగే విధంగా బ్యాంకు సేవలు అందించే పథకాల గురించి అవగాహన కల్పిస్తూ కరపత్రాల తో ప్రచారం చేశారు. ఈ కార్యక్రమంలో బ్యాంకు సిబ్బంది తో పాటు బ్యాంకు ఖాతా దారులు, రీజినల్ ఆఫీస్ వివిధ విభాగాల డిఎం లు శ్రీనివాస రావు,రాఘవేంద్ర రావు,రమేష్, తరుణ్, సింగరాయకొండ అసిస్టెంట్ మేనేజర్ విజయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## ఆదం భరత్ కుమార్ ఘనంగా జరుపుకున్న జన్మదిన వేడుకలు
## జన్మదిన వేడుకల్లో పాల్గొన్న కాంగ్రెస్ సీనియర్ నాయకులు
## దొమ్మాటి శివకుమార్ దంపతులు



తెలంగాణ స్టేట్ బ్యూరో, దొమ్మాటి శివకుమార్, ( శుభోదయం న్యూస్): సికింద్రాబాద్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్, ఆదం సంతోష్ కుమార్ సోదరుడు,ఆదం భరత్ కుమార్ జన్మదిన వేడుకలు ఘనంగా జరుపుకున్నారు. ఈ యొక్క కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ దొమ్మాటి శివకుమార్ దంపతులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆదం భరత్ కుమార్ కి నిండు నూరేళ్లు భగవంతుని ఆశీస్సులు ఉండాలని కోరుకున్నారు. అదేవిధంగా సికింద్రాబాద్ నియోజకవర్గంలో ఆదం కుటుంబం ప్రజలకు అండగా ఉంటూ, ఏ ఆపద ఉన్న మేమున్నామంటూ ముందుకు వచ్చే ఆదం కుటుంబం కు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ యొక్క కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు,రామిల్ల రాము,మరియు బోయిన్పల్లి మార్కెట్ కమిటీ డైరెక్టర్ ఆమెర్, అడ్డగుట్ట డివిజన్ అధ్యక్షులు గణేష్ యాదవ్,



సంతోష్ యాదవ్, శ్రీనివాస్, శాంతినగర్ కిరణ్, జగదీష్, వెంకట్, కోటి, ఉపేందర్, విజయ్ కుమార్, గణేష్, రవి, అబ్దుల్ నిస్సార్, జయరాజ్, రాజ రామ్, భూపతి హరి, సేవాదళ్ రామ లీలా, దొమ్మాటి నాగమణి, వరలక్ష్మి, హమీద్, ముజ్జు, ఆరిఫ్, అరుణ్ కుమార్, రవికుమార్, హరికృష్ణ, వెంకటేష్ ముదిరాజ్, మహేష్, కాంగ్రెస్ కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## విద్యార్థులకు కంటి పరీక్షలు.
## 18 విద్యార్థులకు కంటి అద్దాలు పంపిణీ



తనకల్లు, మండల రిపోర్టర్, రవీంద్ర (శుభోదయం న్యూస్). సత్య సాయి జిల్లా తనకల్లు మండలం కొక్కంటి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలోని తనకల్లు 2 సచివాలయం నందు గల కస్తూరిబా గాంధీ విద్యాలయం లో మండల కన్వీనర్ రెడ్డి శేఖర్ రెడ్డి హాస్పిటల్ డైరెక్టర్ నాగభూషణం, ఎస్ ఓ అమిధాబి, డీపీఎం డాక్టర్ అనురాధ మరియు డాక్టర్లు లోకేశ్వర్ రెడ్డి ధర్మరాజు గారి ఆధ్వర్యంలో స్కూల్ పిల్లలకు 18 మందికి ఉచితంగా అద్దాలు పంపిణీ చేయడం జరిగింది. ఈ స్కూల్ నందు 223 మందికి గాను కంటి పరీక్షలు నిర్వహించగా 18 మంది దృష్టిలోపం ఉన్నదని ఆప్తాల్మిక్ ఆఫీసర్ టి. గణేష్ రెడ్డి తెలిపారు. ఈరోజు శ్రీ సత్యసాయి జిల్లా నుండి విచ్చేసిన డి పి ఎం డాక్టర్ అనురాధ మాట్లడుతూ కన్నుల గురించి తీసుకోవలసిన జాగ్రత్తలు తినవలసిన కాయగూరలు పండ్లు పౌష్టికాహారం గురించి విద్యార్థులకు తెలియజేయడం జరిగింది. స్వచ్ఛ ఆంధ్ర ప్రదేశ్ గురించి పిల్లలకు తెలియజేసి అలాగే పిల్లలతో స్వచ్ఛ ఆంధ్ర ప్రతిజ్ఞ కూడా చేయించడం జరిగింది పరిసరాలు పరిశుభ్రత పాటించాలని మనము పాటిస్తూ ఇతరులకు కూడా పరిసరాల పరిశుభ్రత గురించి తెలియజేసి పరిసర ప్రాంతాలన్నిటిని శుభ్రంగా ఉంచుకోవాలని తెలియజేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో తనకల్లు మండలం తెలుగుదేశం మండల కన్వీనర్ రెడ్డి శేఖర్ రెడ్డి ,తనకల్లు ఆసుపత్రి డైరెక్టర్ నాగభూషణం, సూపర్వైజర్ సూర్యనారాయణ రెడ్డి, హెల్త్ అసిస్టెంట్ ముసల్ రెడ్డి ఎం ఎల్ హెచ్ పి ధనలక్ష్మి ఏఎన్ఎం హసీనా,ఆశా కార్యకర్తలు రామకృష్ణమ్మ మరియు రమాదేవి ఉపాధ్యాయునులు, పిల్లలు మీడియా మిత్రులు పాల్గొనడం జరిగింది.



## మరో ముగ్గురు బందీలను విడుదల చేసిన హమాస్



గాజా : గాజా కాల్పుల విరమణ ఒప్పందంలో భాగంగా ఇజ్రాయెల్‌కు చెందిన మరో ముగ్గురు బందీలను హమాస్ శనివారం విడుదల చేసింది. ఆ ముగ్గురిని రెడ్ క్రాస్‌కు అప్పగించింది. సాగుయ్ డెకెల్ చెన్ (36), అలెగ్జాండర్ ట్రుఫనోవ్ (29), య్యైర్ హార్న్ (46)లను విడుదల చేసినట్లు అధికారులు తెలిపారు. కాల్పుల విరమణను ఇజ్రాయెల్ ఉల్లంఘిస్తుందని ఆరోపిస్తూ బందీల విడుదలను ఆలస్యం చేస్తున్నట్లు ఇటీవల హమాస్ ప్రకటించిన విషయం విదితమే. అయితే దీనిని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌తో సహా ఇజ్రాయెల్ తీవ్రంగా పరిగణించింది. ఈ వారాంతంలో తమ బందీలను విడుదల చేయకపోతే.. తీవ్ర పరిణామాలు ఎదుర్కోవాల్సి ఉంటుందని ఇజ్రాయెల్ హెచ్చరించింది. ముగ్గురు బందీలను హమాస్ విడుదల చేయగా, దీనికి ప్రతిగా ఇజ్రాయెల్ 369 మంది పాలస్తీనియన్లను విడుదల చేసింది. ఖతర్, ఈజిప్టు మధ్యవర్తిత్వంతో గత నెల ఇజ్రాయెల్- హమాస్ ల మధ్య కాల్పుల విరమణ ఒప్పందం అమల్లోకి వచ్చింది. ఇందులో భాగంగా.. హమాస్ తమ చెరలోని 94 మంది బందీల్లో 33 మంది బందీలను విడుదల చేయనుంది. ప్రతిగా దాదాపు 1700 మందికి పైగా పాలస్తీనీయులకు తమ జైళ్ల నుంచి ఇజ్రాయెల్ విముక్తి కల్పించనుంది. ఈ ఒప్పందంలో భాగంగా ఇప్పటివరకు పలు దఫాలుగా 21 మంది బందీలను హమాస్ విడుదల చేయగా, 730 మంది పాలస్తీనా ఖైదీలకు టెల్‌అవీవ్ విముక్తి కల్పించింది.

## జయలలిత ఆస్తులు తమిళనాడు సర్కారుకు అప్పగింత



తమిళనాడు : ఆదాయానికి మించిన ఆస్తుల కేసుకు సంబంధించి తమిళనాడు మాజీ ముఖ్యమంత్రి జయలలితకు చెందిన ఆస్తులు, పత్రాలను ఆ రాష్ట్ర ప్రభుత్వానికి బెంగళూరులోని కోర్టు అధికారులు శుక్రవారం అప్పగించారు. బెంగళూరు పరప్పన అగ్రహార కారాగారంలో ఇప్పటివరకు జయలలిత ఆస్తులు, పత్రాలను భద్రపరిచారు. 10 వేల చీరలు, 750 జతల చెప్పులు, 27 కిలోల బంగారం, వజ్రాభరణాలు, రత్నాలు, 601 కిలోల వెండి వస్తువులు, 1,672 ఎకరాల వ్యవసాయ భూముల పత్రాలు, నివాసాలకు సంబంధించిన దస్తావేజులు, 8,376 పుస్తకాలు, తదితరాలను తీసుకెళ్లడానికి భారీ భద్రతతో అధికారులు ఆరు ట్రంకు పెట్టెలను తీసుకువచ్చారు. న్యాయమూర్తి హెచ్‌ఎన్ మోహన్ సమక్షంలో వాటన్నిటినీ అధికారులకు అప్పగించారు. జయలలిత అక్రమార్జనకు సంబంధించిన కేసు 2004 లో తమిళనాడు నుంచి కర్నాటకకు బదిలీ అయినప్పుడు అక్కడ జప్తు చేసిన ఆస్తులు, పత్రాలను ఇక్కడికి తీసుకువచ్చి భద్రపరిచారు. మరోవైపు తాము జయలలితకు వారసులమని, ఆ ఆస్తులను తమకే అప్పగించాలని జె.దీపక్, జె.దీప అనే వ్యక్తులు వేసుకున్న అర్జీని కర్నాటక హైకోర్టు ఇదివరకే కొట్టివేసింది. దాన్ని సవాల్ చేస్తూ వారు సుప్రీం కోర్టులో వేసిన పిటిషన్‌నూ అక్కడి ధర్మాసనం తోసిపుచ్చింది. జప్తు చేసుకున్న సమయంలో ఈ ఆస్తుల విలువను రూ.913.14 కోట్లుగా అధికారులు వెల్లడించారు. ఈ క్రమంలో ఆస్తులను కోర్టు, ప్రభుత్వ అధికారుల సమక్షంలో తమిళనాడు ప్రభుత్వానికి అప్పగించారు. ఈ విలువైన వస్తువులను స్వీకరించడానికి తమిళనాడు హోంశాఖ సంయుక్త కార్యదర్శి కోర్టుకు హాజరయ్యారు. కట్టుదిట్టమైన భద్రత మధ్య ట్రెజరీ అధికారులు ఆస్తులను జాగ్రత్తగా అప్పగించారు. ఆ ఆస్తులకు సంబంధించిన రికార్డులను నమోదు చేసే మొత్తం ప్రక్రియను తమిళనాడు అధికారులు వీడియో రికార్డింగ్ చేశారు. ఈ మొత్తం ప్రక్రియ ఒక మూసి ఉన్న గదిలో జరిగింది. చట్టపరమైన విధానాలను అనుసరించి విలువైన వస్తువులను అధికారికంగా తమిళనాడు అధికారులకు అప్పగించారు.

## 'ఇంకా కోట్ల మంది వస్తున్నారు.. మహా కుంభమేళాను పొడిగించండి'



ప్రపంచంలోనే అత్యంత భారీ ఆధ్యాత్మిక సమ్మేళనం మరో 11 రోజుల్లో ముగియనుంది. ప్రయాగ్‌రాజ్ మహా కుంభమేళాను ఇప్పటిదాకా(శుక్రవారం సాయంత్రానికే) 50 కోట్ల మంది హాజరైనట్లు యూపీ ప్రభుత్వం ప్రకటించుకుంది. ఇది అమెరికా, రష్యా లాంటి అగ్రరాజ్యాల జనాభా కంటే అధికం. అయితే.. మహా కుంభమేళాలో పవిత్ర స్నానాలు ఆచరించేందుకు ఇంకా కోట్ల మంది ప్రయాగ్‌రాజ్ వైపు అడుగులేస్తున్నారు. ఈ క్రమంలో కుంభ మేళాను పొడిగించాలనే డిమాండ్ తెర మీదకు వచ్చింది. సమాజ్‌వాదీ పార్టీ అధినేత అఖిలేష్ యాదవ్ కుంభమేళాను మరికొన్ని రోజులు పొడిగించాలని ఉత్తర ప్రదేశ్ ప్రభుత్వాన్ని కోరుతున్నారు. గతంలో మహా కుంభమేళా, కుంభమేళాల రద్దీ దృష్ట్యా 75 రోజులపాటు నిర్వహించిన దాఖలాలు ఉన్నాయి!. కానీ, ఇప్పుడు నిర్వహిస్తున్న మహా కుంభమేళా తక్కువ రోజులు నిర్వహిస్తున్నారని అఖిలేష్ అంటున్నారు. మహా కుంభమేళా కోసం ఎంతో మంది ఆశగా ప్రయాగ్‌రాజ్ వైపు వస్తున్నారు. ఈ క్రమంలో వాళ్లను నిరాశపర్చడం సరికాదు. కుంభమేళాను మరికొన్ని రోజులు పొడిగించాలని ప్రభుత్వాన్ని కోరుతున్నా అని అన్నారాయన. ఇదిలా ఉంటే.. ఈసారి మహా కుంభమేళాలో తొక్కిసలాట విషాదం నెలకొంది. జనవరి చివరి వారంలో మౌనీ అమావాస్య సందర్భంగా భక్తులు ప్రయాగ్‌రాజ్ ఘాట్‌ల వద్ద ఎగబడడంతో బారికేడ్లు విరిగిపడ్డాయి. దీంతో తొక్కిసలాట జరగ్గా ముప్ఫై మంది మరణించారు. అయితే.. మృతుల సంఖ్యను యూపీ ప్రభుత్వం దాస్తోందని అఖిలేష్ ఆరోపించారు. అంతేకాదు.. నిర్వహణ విషయంలో యోగి సర్కార్ విఫలైమందని, భారత సైన్యానికి కుంభమేళా బాధ్యతలను అప్పగించాలని డిమాండ్ చేశారు కూడా. మహా కుంభమేళా కోసం క్యూ కడుతున్న భక్తుల సంఖ్య తగ్గడం లేదు. రైళ్లు, బస్సులు నిండిపోయిన దృశ్యాలు సామాజిక మాధ్యమాల్లో దర్శనమిస్తున్నాయి. కిందటి వారం ప్రపంచంలోనే అతిపెద్ద ట్రాఫిక్ జామ్ ప్రయాగ్ రాజ్ రూట్‌లో నెలకొనడం చూశాం. ఇంకోవైపు.. జనాల తాకిడితో ప్రయాగ్‌రాజ్ సంగమ రైల్వే స్టేషన్‌ను తాత్కాలికంగా మూసేశారు. ఇదిలా ఉంటే.. జనవరి 13వ తేదీన పౌష పూర్ణిమతో మహా కుంభమేళా ఆరంభమైంది. కుంభమేళా అయినా, మహా కుంభమేళా అయినా గ్రహాల స్థితిగతులు.. శాస్త్రాలను.. తదితరాలను అనుసరించి 45 రోజులపాటు కొనసాగుతాయి. ఈ ఏడాది మహా కుంభమేళా.. ఫిబ్రవరి 26 శివరాత్రి పర్వదినంతో ముగియనుంది.

## టీ అమ్మితే తప్పేంటి?: లక్ష్మణ్



కరీంనగర్ జిల్లా: ఒక పేదవాడు కుటుంబ ఆదాయం కోసం టీ అమ్మాడు తప్పేంటి? అంటూ ప్రశ్నించారు బీజేపీ ఎంపీ లక్ష్మణ్. మోదీ కులాన్ని, వేసుకునే బట్టలను, తినే తిండిని, రాహుల్ గాంధీ విమర్శించారంటూ ఆయన మండిపడ్డారు. కరీంనగర్‌లో బీజేపీ ఎమ్మెల్సీ అభ్యర్థి అంజిరెడ్డితో కలిసి రాజ్యసభ సభ్యుడు లక్ష్మణ్, కామారెడ్డి ఎమ్మెల్యే వెంకటరమణారెడ్డి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా లక్ష్మణ్ మీడియాతో మాట్లాడుతూ, సబ్కా సాత్ సబ్ కా వికాస్ ద్వారా అన్ని వర్గాల ప్రజలకు ఉపయోగపడే అనేక సంక్షేమ పథకాలను మోదీ ప్రభుత్వం అమలు చేస్తుందన్నారు. 5 వేల 700 కోట్లు తెలంగాణాలో రైల్వే అభివృద్ధికి కేటాయించారు. చర్లపల్లిలో కొత్త టెర్మినల్ ను కట్టింది బీజేపీ కాదా?. స్వతంత్రం వచ్చిన తర్వాత మొదటిసారిగా సికింద్రాబాద్ నాంపల్లి రైల్వే స్టేషన్లను రిస్ట్రక్చర్ చేసిన ఘనత బీజేపీది కాదా?. మెదక్, సిద్ధిపేట, కొమురవెల్లికి రైల్వేస్టేషన్లు ఇచ్చింది మోదీ ప్రభుత్వమే" అని లక్ష్మణ్ చెప్పుకొచ్చారు. "12 లక్షల 70 వేల మెట్రిక్ టన్నుల యూరియాను మోదీ ప్రభుత్వం ఉత్పత్తి చేస్తోంది. జహిరాబాద్‌లో ఇండస్ట్రియల్ కారిడర్‌ను తీర్చిదిద్దాం. 82 లక్షల మందికి ఆయుష్మాన్ భారత్ పథకం అమలు చేస్తున్నాం. తెలంగాణ భవిష్యత్ నిర్ధేశించే ఎన్నికలు కాబట్టి అందరూ అలోచించి ఓటు వేయాలి. మోస పూరితమైన రేవంత్ రెడ్డి మాటల తూటాలకు ప్రజలు మోసపోవద్దు" అంటూ లక్ష్మణ్ వ్యాఖ్యానించారు.

# బలపడిన మైత్రీబంధం!



ఎవరి అంచనాలకూ అందని తన ఆచరణతో, మాటలతో దిగ్భ్రమపరిచే డోనాల్డ్ ట్రంప్ అమెరికా అధ్యక్ష పదవి స్వీకరించి నెల్లాళ్లు కాకుండానే ప్రధాని నరేంద్ర మోదీ ఆ దేశాన్ని సందర్శించారు. మోదీ రెండు రోజుల అమెరికా పర్యటనపై మన దేశంలో మాత్రమే కాదు, అనేక దేశాల అధినేతలు సైతం ఎంతో ఉత్కంఠ కనబరిచారు. అందుకు కారణం ఉంది. వేరే దేశాలు తమ ఉత్పత్తులపైఎంత సుంకం విధిస్తాయో తామూ వారి ఉత్పత్తులపై అదే స్థాయిలో ప్రతిచర్యాత్మక సుంకం వసూలు చేస్తామని ట్రంప్ చెబుతున్నారు. అదే అమలైతే అన్ని దేశాల వ్యాపార, వాణిజ్యాలుతీవ్రంగా ప్రభావితమవుతాయి. ట్రంప్ తొలి ఏలుబడిలో ఆయనతో మోదీకున్న సాన్నిహిత్యం ఎవరికీ తెలి యనిది కాదు. చర్చల్లో ఆయన సుంకాల విషయంలో ట్రంప్‌ను ఒప్పిస్తే, తాము కూడా భారత్ కిచ్చిన వెసులుబాట్లను చూపి గండం నుంచి గట్టెక్కవచ్చని వారి ఆశ. ప్రమాణస్వీకారం చేసింది మొదలుకొని సన్నిహిత మిత్రులా... 'నువ్వా నేనా' అని పోటీపడే ప్రత్యర్థులా అనే విచక్షణ లేకుండా అందరికీ సుంకాల వడ్డింపు తప్పదని ఆయన హెచ్చరిస్తున్నారు. అయితే ఈ అంశంపై ఇరుదేశాల మధ్యా అధికారుల స్థాయి చర్చలు జరిగితే గానీ స్పష్టత రాదు. అధినేతలిద్దరూ నాలుగు గంటల సుదీర్ఘ చర్చల అనంతరం నిర్వహించిన మీడియా సమావేశం గమనిస్తే వారిద్దరి మధ్యా గతం మాదిరే సౌహార్ద సంబంధాలున్నాయని అర్థమవుతుంది. మోదీ 'చాలా ప్రత్యేకమైన వ్యక్తి' అని అభివర్ణించటంతో పాటు 2020లో భార్యాసమేతంగా భారత్ వెళ్లినప్పుడు ఆయన ఇచ్చిన ఆతిథ్యం మరువలేనని ట్రంప్ అన్నారు. మోదీ సైతం 'మీతో ఉన్న అతి గొప్ప స్నేహబంధాన్ని ఇప్పటికీ మా ప్రజలు గుర్తు చేసుకుంటార'ని చెప్పారు. బైడెన్ హయాంలో రెండు దేశాల సంబంధాలకూ నష్టం కలిగే రీతిలో అవాంఛనీయ పరిణామాలు చోటు చేసుకున్నాయని ట్రంప్ అనటం గమనించదగ్గది. అయితే మోదీ పర్యటనకు కొన్ని గంటల ముందే సుంకాల పెంపుదల ఉత్తర్వులపై ట్రంప్ సంతకం చేశారు. దీన్నిబట్టే అంచనాలకు దొరకని ట్రంప్ మనస్తత్వాన్ని గ్రహించవచ్చు. ప్రతిచర్యాత్మక సుంకాలపై ట్రంప్ అభీష్టం నెరవేరితే సంపన్న రాజ్యాల మధ్య అవగాహన ఫలితంగా దాదాపు 80 ఏళ్ల నుంచి ప్రపంచ వ్యాపార, వాణిజ్యాల్లో కొనసాగుతూ వస్తున్న విధానాలకు తిలోదకాలిచ్చినట్టవుతుంది. మధ్యలో ప్రపంచ దేశాల మధ్య సుంకాలు, వాణిజ్యాలపై కుదిరిన గాట్ ఒప్పందం, అటు తర్వాత ప్రపంచ వాణిజ్య సంస్థ (డబ్ల్యూటీవో) నిబంధనల కింద వర్ధమాన దేశాలకు సుంకాల విషయంలో వెసులుబాట్లు లభించాయి. ఫలితంగా వాటి ఉత్పత్తులపై సంపన్న దేశాల్లో తక్కువ సుంకాలున్నాయి. అదే సమయంలో సంపన్న దేశాల ఉత్పత్తులపై వర్ధమాన దేశాలు అధిక సుంకాలు విధించగలిగాయి. ఇందువల్ల అమెరికా, ఇతర సంపన్న దేశాలకు కలిగిన నష్టమేమీ లేదు. ఎందుకంటే ఆ దేశాల కంపెనీలకు పరిశ్రమల స్థాపన కోసం నామమాత్ర ధరకు భూములు, అనేక ఇతర సదుపాయాలు లభించాయి. వాటి యుద్ధ విమానాలు, డ్రోన్‌లు, ఇతరేతర రక్షణ ఉత్పత్తులు వర్ధమాన దేశాలు కొనుగోలు చేస్తున్నాయి. ఒకచోట కనిపించే లోటు మరోచోట భర్తీ అవుతోంది. వాటి వ్యాపార వాణిజ్యాలు వందల రెట్లు పెరుగుతున్నాయి. కానీ ట్రంప్‌కు ఇవేం పట్టవు. అమెరికాలోని సంపన్న రైతులకు భారీ సబ్సిడీలిస్తున్న కారణంగా వారి సాగు ఉత్పత్తులు కారుచౌకగా ఉంటాయి. ఆ ఉత్పత్తులు భారత్ మార్కెట్‌లో అడుగుపెడితే మన ఉత్పత్తు లకు గిరాకీ పడిపోతుంది. అందువల్ల రైతులు తీవ్రంగా నష్టపోతారు. ట్రంప్ తరచు చెప్పే అత్యంత ఖరీదైన హార్లీ%-%డేవిడ్ సన్ బైక్‌కి కూడా ఇది వర్తిస్తుంది. చవగ్గా లభించే విదేశీ ఆహారోత్పత్తులూ, విలాసవంతమైన వస్తువులూ కొనడానికి జనం ఎగబడితే మన విదేశీ మారకద్రవ్యమూ కరిగిపో తుంది. మన ఆర్థిక వ్యవస్థను కుంగదీస్తుంది. కనుకనే మనం భారీ సుంకాలు విధించాల్సి వస్తుంది. సుంకాల సంగతలా వుంచితే ఇరు దేశాలకూ అనేక అంశాల్లో భావసారూప్యత ఉంది. ఉమ్మడి లక్ష్యాలున్నాయి. ప్రపంచవ్యాప్తంగా పెరుగుతున్న ఉగ్రవాదాన్ని అదుపు చేయటం, చైనా దుందు డుకు పోకడలను నియంత్రించటం అందులో ముఖ్యమైనవి. మన దేశం నుంచి చట్టవిరుద్ధంగా 7,25,000 మంది అమెరికాకు వలస పోయారని గణాంకాలు చెబుతున్నాయి. వీరందరినీ వెనక్కి పంపితే తమకు అభ్యంతరం లేదని మోదీ అమెరికాకు స్పష్టంగా చెప్పారు. ఇక మన ప్రయోజ నాలకు ఎంతగానో తోడ్పడే ఇరాన్‌లోని చాబహార్ పోర్టుతో తెగతెంపులు చేసుకోవాలని ట్రంప్ పట్టుబడుతున్నారు. పాకిస్తాన్‌తో ప్రమేయం లేకుండా అఫ్గాన్‌కు చేరడానికి, పశ్చిమాసియా దేశా లతో వాణిజ్యం నెరపడానికి దోహదపడుతుందని చాబహార్ పోర్టు నిర్మాణంలో మన దేశం భారీగా పెట్టుబడులు పెట్టింది. ఇరాన్ తమ శత్రువు గనుక ఆ పోర్టును వదులుకోవాలని ట్రంప్ చెబుతున్నారు. ఇన్నాళ్లుగా భారత్‌కి స్తున్న మినహాయింపు రద్దు చేశారు. ఇదెక్కడి న్యాయం! మోదీ పర్యటన వల్ల అమెరికా తయారీ ఎఫ్%-%35 ఫైటర్ జెట్ విమానాల కొనుగోలు, చమురు, సహజవాయు కొనుగోళ్లు, కృత్రిమ మేధ, ఇతర సాంకేతికతలు, అంతరిక్ష అన్వేషణ, అణు ఇంధనం వగైరా అంశాల్లో సహకారం పెంపుపై అవగాహన కుదిరింది. పరస్పర ప్రయోజనకరంగా ఒప్పందాలు కుదుర్చుకోవాలనుకోవటం, ఇరు దేశాల మధ్య వాణిజ్యం మరింత పెరగనుండటం బల పడుతున్న మైత్రీబంధానికి చిహ్నం. అయితే అసంబద్ధమైన సుంకాలతో, అడ్డగోలు విధానాలతో ఈ బంధాన్ని దెబ్బ తీయరాదని అమెరికా గ్రహించాలి. మోదీ పర్యటన అందుకు దోహదపడాలని అందరూ కోరుకుంటారు.

# సేవాలాల్ బంజారాలకు గురువు, దైవం



బంజారాల విశ్వగురు సేవాలాల్ మహారాజ్ భారత్ దేశంలో సుమారు 12 నుంచి 15 కోట్లు, తెలంగాణలో 30 లక్షల బంజారాలు దైవంతో సమానంగా భావించే సంత్ శ్రీ సేవాలాల్ మహారాజ్ 286వ జయంతిని దేశంలో, విదేశాలలో ఉండే బంజారా జాతి ప్రజలు అంగరంగ వైభవంగా జరుపుకుంటున్నారు. బంజారా జాతి దిక్సూచి, మార్గదర్శి, ఆధ్యాత్మిక గురువు, తాత్వికవేత్త బంజారా జాతి సాధకబాధలను ముందే పసిగట్టి జాతి ప్రజలను జాగ్రత్త పరిచారు. సంత్ శ్రీ సేవాలాల్ మహారాజ్ ఫిబ్రవరి 15న 1739 నాడుఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లోని రాంజీ నాయక్ తండా గుత్తి, బళ్లారి ప్రాంతంలో తండ్రి భీమా నాయక్, తల్లి ధర్మనిభాయీ దంపతులకు జన్మించారు. సేవాలాల్‌కు జగదాంబ మాతకి మధ్య జరిగిన కొన్ని సంభాషణలను బంజారాలు బాగా విశ్వసిస్తారు. అది ఒక చిన్న కథ రూపంలో విందాం. సేవాలాల్ తండ్రి భీమా నాయకు జగదాంబ మాత ప్రత్యక్షమై సేవాలాల్‌ను నాకు అప్పజెప్పమని కోరుతుంది, సేవాలాల్ దాన్ని ఒప్పుకోరు. నేను శాకాహారిని, జగదాంబ మాత మాంసాహారి కనుక నేను ఎలాంటి జీవాలను బలి చేయదలచుకోలేదని కారాఖండిగా చెప్తారు. అప్పుడు మేరమ్మ సేవాలాల్‌కు ఎన్నో కష్టాలకు గురిచేస్తుంది. అయినా సేవాలాల్ చలించడు. చివరకు తండాలను అమ్మవారు కష్టాలపాలు చేస్తుంది. ఇదంతా సేవాలాల్ వల్లనే జరుగుతుందని తండవాళ్లు తండా రాజ్యం నుంచి సేవాలాల్ ను బహిష్కరిస్తారు. తండావాసులు అందరూ అమ్మవారికి మేకలను బలిస్తే శాంతిస్తుందని ఏడుగురు అమ్మవారులకు ఏడుగురు మేకలను బలి చేస్తారు. కానీ సేవాలాల్ దీన్ని ఒప్పుకోడు. ఇది ఒక మూఢ నమ్మకమని భావించి అమాయక మూగజీవులను బలి చేస్తా ఉంటే చూడలేక ఒకవేళ అమ్మవారికి బలే ఇష్టమైతే నేనే బలైపోతానని సేవాలాల్ తండా ప్రజల సమక్షంలో తన తలను ఖండించుకొని అమ్మవారి కాళ్ళ దగ్గర పడేస్తారు. నా రక్తాన్ని నైవేద్యంగా స్వీకరించి బంజారాలకు వరాలు ఇచ్చి ఆదుకోమని ప్రార్థిస్తాడు. జగదాంబ మాత సేవాలాల్ శిరస్సును తిరిగి అతని శరీరానికి జోడించి జీవం పోస్తుంది. ఇన్నాళ్లు నేను పెట్టే పరీక్షలో సేవాలాల్ నెగ్గాడు నిజమైన భక్తుడు, సమాజానికి సేవకుడు, ఆయన నాయకత్వంలో బంజారా ప్రజలు ప్రయాణించండి అని జగదాంబ మాత ఆశీర్వదిస్తుంది. అప్పటి నుండి సేవాలాల్ జగదాంబ మాతనే తన మార్గదర్శకురాలిగా, గురువుగా స్వీకరించి అన్ని విద్యలను నేర్చుకుని బంజారాలకు సేవ చేయడంలో నిమగ్నమైనారు. నిజాం పాలనలో కొన్ని నియంత్రణలు ఉండేవి, అందులో హిందూ సంప్రదాయాలకు విరుద్ధంగా కొన్ని ఆదేశాలు ఉండేవి. గోవధ నియంత్రణ లేకుండా గోవులను వధించడం ఆ పాలనలో ఓ సమస్యగా మారింది. జంగి బంగి భూక్య అనే నాయకులు గోవులను రక్షించడానికి ముందుకు వచ్చారు. వీరు నిజాం ప్రాంతంలోని ఆదివాసీ తెగలకు చెందినవారు. వీరు ధర్మానికి కట్టుబడి, తమ సంప్రదాయాలను కాపాడాలని నిర్ణయించుకున్నారు. కానీ నిజాం పాలకులు గోవుల సంరక్షణకు వ్యతిరేకంగా ఉండటంతో, వీరి ప్రయత్నాలకు అడ్డంకులు ఏర్పడ్డాయి. ఈ పరిస్థితుల్లో జంగి బంగి భూక్య, ఆయన అనుచరులు సేవాలాల్ మహారాజ్‌ను ఆశ్రయించారు. వారు మహారాజ్‌ను కలిసి మా గోవులను రక్షించండి, పాలకుల నుంచి మేము అన్యాయానికి గురవుతున్నాం అని వేడుకున్నారు. సేవాలాల్ మహారాజ్ ధర్మపరిరక్షణకర్త కాబట్టి, ఆయన వారికి సహాయంగా నిలిచారు. సేవాలాల్ మహారాజ్ ప్రభావం పెరుగుతుండటంతో నిజాం పాలకులకు ఆయనకు వ్యతిరేకంగా కుట్ర పన్నాలనిపించింది. అందుకోసం మహారాజ్‌కు విషం కలిపిన ఆహారం అందించాలని నిర్ణయించారు. అమ్మవారి వరంతో విషం అమృతం అవుతుంది. అయితే సేవాలాల్ మహారాజ్ అమ్మవారి కృపతో రక్షణ పొందారు. ఆయనకు భక్తులు అందించే భోజనంలో విషం కలిపినా, అది ఆయనకు అమృతంగా మారిపోయింది. ఇది చూసి నిజాం పాలకులు ఆశ్చర్యపోయారు. ఈ సంఘటన తర్వాత, నిజాం పాలకులు సేవాలాల్ మహారాజ్ గొప్పతనాన్ని అంగీకరించి, ఆయనపై మరింత గౌరవం చూపారు. సంతి శ్రీ సేవాలాల్ మహారాజ్ ప్రవచనాలు ముఖ్యంగా

# బ్రిక్స్ దేశాలకు ట్రంప్ అక్కసు



బ్రిక్స్ దేశాలపై ట్రంప్ మరోసారి అక్కసు వెళ్లగక్కారు. అంతర్జాతీయ మార్కెట్‌లో అమెరికా డాలర్ ఆధిపత్యాన్ని తగ్గించడానికి ప్రత్యామ్నాయంగా ఉమ్మడి కరెన్సీని తీసుకువచ్చేందుకు బ్రిక్స్ కూటమి దేశాలు ప్రయత్నిస్తుండటమే ట్రంప్ ఉక్రోషానికి కారణం. బ్రిక్స్ కూటమిలో భారత్ సభ్యదేశం అన్న సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో భారత ప్రధాని అమెరికా పర్యటనలో అమెరికా అధ్యక్షుడు ట్రంప్‌తో భేటీకి కొన్ని గంటల ముందే ట్రంప్ బ్రిక్స్ దేశాలను హెచ్చరించడం గమనార్హం. బ్రిక్స్ తీసుకొచ్చిన ఉమ్మడి కరెన్సీ ప్రతిపాదన చాలామందికి ఇష్టం లేదని, డాలర్‌తో వారు ఆడుకోవాలనుకుంటే కఠిన చర్యలు తీసుకుంటానని వారు భయపడుతున్నట్టు ట్రంప్ చెప్పడం కలవరం కలిగిస్తోంది. అమెరికాకు వ్యతిరేకంగా ఆయా దేశాలు ఏమైనా చర్యలు తీసుకుంటే ఆ దేశాల దిగుమతులపై 100 శాతం సుంకాలు విధిస్తానని హెచ్చరించారు. అంతేకాదు నా బెదిరింపులతో 'బ్రిక్స్ అంతమైంది' అని ఎద్దేవా చేశారు. 2011లో బ్రిక్స్ కూటమి ఏర్పాటైంది. ఈ కూటమిలో బ్రెజిల్, రష్యా, భారత్, చైనా, సౌతాఫ్రికా, ఈ ఐదు దేశాలకు సభ్యత్వం ఉండగా, ఈజిప్టు, ఇథియోపియా, ఇరాన్, యునైటెట్ అరబ్ ఎమిరేట్స్ దేశాలు కొత్తగా చేరాయి. మున్ముందు 130 దేశాలు కూటమిలో చేరే అవకాశం ఉందని అంచనా. పశ్చిమ దేశాల ఆర్థిక వ్యవస్థపై ఆధారపడడాన్ని తగ్గించడానికి, కూటమి దేశాలు ఆర్థిక లావాదేవీల్లో అమెరికా డాలర్‌పై ఆధారపడకుండా ఉండడానికి బ్రిక్స్ దేశాలు యోచిస్తున్నాయి. ఇప్పటికే బ్రిక్స్ దేశాలు 65% లావాదేవీలను తమ దేశీయ కరెన్సీలో జరుపుతున్నాయి. డాలర్‌కు, బంగారానికీ సంబంధాన్ని తొలగించిన అమెరికాకు భిన్నంగా బంగారం మద్దతు గల ట్రేడింగ్ కరెన్సీతోపాటు, మల్టీ కరెన్సీ ప్లాట్‌ఫామ్‌ను బ్రిక్స్ ఆవిష్కరించే అవకాశం కనిపిస్తోంది. అమెరికా డాలర్‌పై ఆధారపడడాన్ని తగ్గించుకోడానికి ఉమ్మడి కరెన్సీ ప్రతిపాదనను బ్రెజిల్ అధ్యక్షుడు లూలాడాసిల్వా 2023లో తెరపైకి తెచ్చారు. ఉక్రెయిన్‌పై దాడి తర్వాత ఆర్థిక ఆంక్షలతో సతమతమవుతున్న రష్యాకు, డాలర్ ఆధిపత్యాన్ని సవాలు చేసే చైనాకు ఈ ప్రతిపాదన నచ్చింది. 2024 అక్టోబర్ 22 నుంచి 24 వరకు రష్యాలోని కజాన్‌లో 16వ బ్రిక్స్ సదస్సు జరిగింది. భౌగోళిక, ఆర్థిక, రాజకీయపరంగా అనేక మార్పులు వస్తున్న తరుణంలో ఈ సదస్సు ఆర్థిక వ్యవస్థలపై విస్తృతంగా చర్చించింది. బ్రిక్స్ నేతృత్వం లోని అంతర్జాతీయ ఆర్థిక చెల్లింపుల వ్యవస్థను బలోపేతం చేయాలని ప్రతిపాదించాయి. అలాగే స్థానిక కరెన్సీల వినియోగాన్ని ఉమ్మడి కరెన్సీ ద్వారా విస్తరింప చేయడానికి బ్రిక్స్ నాయకులు తమ నిబద్ధతను పునరుద్ఘాటించారు. ఈ సందర్భంగా రష్యా అధ్యక్షుడు పుతిన్ అనేక సూచనలు చేశారు. ఉమ్మడి కరెన్సీ రూపొందించడంపై దృష్టిపెట్టాలని పిలుపునిచ్చారు. అయితే బ్రిక్స్ 10 దేశాలకు ఉమ్మడి కరెన్సీ తీసుకువచ్చేందుకు సమయం ఇంకా ఆసన్నం కాలేదన్నారు. ఈ దిశలో నెమ్మదిగా అడుగులు వేయకుంటే ఐరోపా సమాఖ్యకు ఎదురైన సమస్యల కంటే పెద్దవే ఎదురవుతాయని హెచ్చరించారు. ప్రస్తుతం కూటమిలోని దేశాలు డిజిటల్ కరెన్సీని వాడుకునేందుకు భారత్‌తో కలిసి రష్యా పని చేస్తోందని చెప్పారు. సభ్యదేశాలు కొత్త ఆర్థిక సాధనాలు వినియోగించుకోవాలని, సెంట్రల్ బ్యాంకులతో ఆయా దేశాలకు సంబంధాలు ఏర్పడాలని సూచించారు. డాలర్ వాడకం సరైనదేనా అన్న ఆలోచనలో యావత్ ప్రపంచం ఉందని, అందుకే చెల్లింపుల్లో రిజర్వుల్లో డాలరు పరిమాణం తగ్గుతోందని ఉదహరించారు. అమెరికా మిత్రదేశాలు కూడా డాలర్ నిల్వల్ని తగ్గించుకుంటున్నాయని స్పష్టం చేశారు. ఈ కూటమి దేశాల అభిప్రాయాలను పరిశీలిస్తే అమెరికా డాలర్ చెలామణిపై ఎంత నిరాసక్తతతో ఉన్నాయో తెలుస్తుంది. ఈ పరిస్థితులన్నిటినీ మొదటి నుంచి గమనిస్తున్న అమెరికా అధ్యక్షుడు ట్రంప్ తాను దేశాధ్యక్షునిగా బాధ్యతలు చేపట్టక ముందునుంచీ బ్రిక్స్ దేశాల ప్రయత్నాలను తూర్పారబడుతున్నారు. గత డిసెంబర్‌లో కూడా ఆయన బ్రిక్స్ దేశాల ప్రయత్నాలను ఖండించారు. బ్రిక్స్ దేశాలపై గురి పెట్టారు. మీరు అమెరికాకు రావొచ్చు, పోవొచ్చు.. కానీ విదేశీ మారకం మాత్రం డాలర్లలోనే ఉండాలి. అమెరికాలో ఎగుమతులు, దిగుమతులు లావాదేవీలు మాత్ర ఫక్కాగా డాలర్లలోనే జరగాలని కుండబద్దలు కొట్టినట్టు స్పష్టం చేశారు. అలా కూడదంటే వందశాతం

## ప్రజాస్వామ్య భారతంలో అద్భుతంగా జీవిస్తున్నాం



మ్యూనిచ్ : భారత్ ప్రజాస్వామ్య దేశమని, ఇక్కడ తాము అద్భుతంగా జీవిస్తున్నామని విదేశాంగ శాఖ మంత్రి ఎస్ జైశంకర్ చెప్పారు. వోటింగ్‌లో పాల్గొని ప్రభుత్వాలను ఎన్నుకుంటున్నామని మంత్రి తెలిపారు. ఇటీవలి అసెంబ్లీ ఎన్నికల్లో తాను వోటు హక్కు వినియోగించుకున్నానని జైశంకర్ చెబుతూ తన వేలికి ఉన్న సిరా చుక్కను చూపించారు. జర్మనీలోని మ్యూనిచ్ నగరంలో 61వ మ్యూనిచ్ భద్రత మహాసభ జరుగుతోంది. ఆ మహాసభలో పాల్గొన్న జైశంకర్ మాట్లాడుతూ, ప్రపంచవ్యాప్తంగా ఉన్న ప్రజాస్వామ్యం కష్టాల్లో కూరుకుపోయిందా అన్న ప్రశ్నకు సమాధానంగా ఆ వ్యాఖ్యలు చేశారు. ప్రపంచవ్యాప్తంగా ప్రజాస్వామ్యం ప్రమాదంలో పడిందనే వాదనతో తాను ఏకీభవించనని ఆయన చెప్పారు. భారత ఎన్నికల ప్రక్రియపై తనకు విశ్వాసం ఉందని మంత్రి తెలియజేశారు. భారత్‌లో ఎన్నికల ఫలితాలు వెలువడిన తరువాత ఎటువంటి వివాదాలూ ఉండవని జైశంకర్ చెప్పారు. ప్రజాస్వామ్యం మన అవసరాలు తీర్చదని ఒక సెనేటర్ వ్యాఖ్యానించారు. దీనికి జైశంకర్ సమాధానం ఇస్తూ, ప్రజాస్వామ్య భారత్ దాదాను 80 కోట్ల మందికి పోషకాహార సహాయం అందజేస్తోందని వెల్లడించారు. కొన్ని ప్రాంతాల్లో ప్రజాస్వామ్యం సమర్థంగా పని చేస్తుండగా, మరికొన్ని ప్రాంతాల్లో సవాళ్లు ఎదురవుతున్నాయనే విషయాన్ని మాత్రం అంగీకరిస్తున్నానని ఆయన చెప్పారు. అన్ని ప్రాంతాల్లో దీనిని ఒకే విధంగా పరిగణనలోకి తీసుకోరాదని ఆయన అన్నారు. భారత్ బలమైన ప్రజాస్వామ్య దేశం అని మంత్రి స్పష్టం చేశారు. దేశంలో రాజకీయ నిరాశావాదం ప్రబలంగా ఉందన్న వాదనలను జైశంకర్ ఖండించారు.

## కేజ్రీవాల్ 'అద్దాలమేడ'పై పిడబ్లుడి దర్యాప్తు



న్యూఢిల్లీ : ఢిల్లీలోని నంబర్ 6, ఫ్లాగ్ స్టాఫ్ రోడ్ బంగళా విస్తరణ నిమిత్తం ఆస్తులు విలీనం చేశారని, భవనం లోపల మార్పులకు చేసిన ఖర్చులకు సంబంధించిన ఆరోపణలపై సమగ్ర దర్యాప్తు నిర్వహించవలసిందిగా ఢిల్లీ ప్రభుత్వ పబ్లిక్ వర్క్ శాఖ (పిడబ్లుడి)ని కేంద్ర విజిలెన్స్ కమిషన్ (సివిసి) ఆదేశించిందని భారతీయ జనతా పార్టీ (బిజెపి) నేత విజేందర్ గుప్తా శనివారం వెల్లడించారు. ఆప్ అధినేత అర్విండ్ కేజ్రీవాల్ 2015 నుంచి నిరుడు అక్టోబర్ మొదటి వారం వరకు ఢిల్లీ ముఖ్యమంత్రిగా నివసించిన ఆ బంగళాకు సంబంధించిన అవినీతి ఆరోపణ నేపథ్యంలో బిజెపి దానికి 'శీష్ మహల్' (అద్దాల మేడ) అని నామకరణం చేసింది. ఈ వ్యవహారంపై ఆప్ నుంచి గాని, పార్టీ కన్వీనర్ కేజ్రీవాల్ నుంచి గాని వెంటనే ఎటువంటి స్పందనా రాలేదు. తాను గతంలో దాఖలు చేసిన రెండు ఫిర్యాదులను సివిసి పరిగణనలోకి తీసుకుందని, సమగ్ర దర్యాప్తు జరిపి వాస్తవాలతో నివేదిక సమర్పించవలసిందిగా పిడబ్ల్యుడిని సివిసి కోరిందని గుప్తా తెలియజేశారు. 40 వేల చదరపు గజాల (8 ఎకరాల) విస్తీర్ణంలో విలాసవంతమైన భవనాన్ని నిర్మించేందుకు భవనం నిబంధనలను కేజ్రీవాల్ ఉల్లంఘించారనే ఆరోపణతో రోహిణి బిజెపి ఎంఎల్ఎ విజేందర్ గుప్తా సివిసికి మొదటి ఫిర్యాదు దాఖలు చేశారు. రాజ్‌పూర్ రోడ్‌లో నంబర్లు 45, 47 ప్లాట్లు (టైప్ 5 ఫ్లాట్లలోని సీనియర్ అధికారులు, న్యాయమూర్తుల నివాసాలు) సహా, రెండు బంగళాలు (8ఎ, 8బి ఫ్లాగ్ స్టాఫ్ రోడ్) సహా ప్రభుత్వ ఆస్తులను కూలగొట్టి, కొత్త నివాసంలోకి విలీనం చేశారని, మొత్తం స్థలం విస్తీర్ణం, ఫ్లోర్ ఏరియా నిష్పత్తి నిబంధనలు ఉల్లంఘించారని, వాటికి సరైన లే అవుట్ ప్లాన్ ఆమోదముద్రలు లేవని గుప్తా ఆరోపించారు. నంబర్ 6, ఫ్లాగ్ స్టాఫ్ రోడ్‌లోని బంగళా మార్పులు చేర్పులు, అంతర్గత అలంకరణపై 'విపరీతంగా ఖర్చు చేశారని గుప్తా తన రెండవ ఫిర్యాదు లేఖలో ఆరోపించారు. 'భారీ ఎత్తున ఆర్థికపరమైన అవకతవకలు' జరిగాయని, బంగళాలో విలాసవంతమైన సదుపాయాలపై పన్ను చెల్లింపుదారుల డబ్బు నుంచి కోట్లాది రూపాయలు ఖర్చు చేశారని కూడా గుప్తా ఆరోపించారు.

## ఉపాధి హామీలో తొలగించిన జాబ్ కార్డులను పునరుద్ధరించాలి

### సిఎం చంద్రబాబుకు వి.శ్రీనివాసరావు లేఖ



అమరావతి : 'ఉపాధి హామీలో' జాబ్ కార్డులు భారీగా తొలగింపులు - వాటిని పునరుద్ధరించాలి, వేతన బకాయిలు చెల్లింపు, అన్ని గ్రామాల్లో పనుల చేపట్టి, వలసలు నివారించాలని కోరుతూ ముఖ్యమంత్రి చంద్రబాబుకు సిపిఐ(యం) రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు లేఖ రాశారు. వివిధ కారణాల పేరుతో ఆంధ్రప్రదేశ్‌లో 2022-23 సంవత్సరంలో 4,85,757, 2023-24 సంవత్సరంలో 3,60,840 ఉపాధి హామీ జాబ్ కార్డులను రద్దు చేసినట్లు పార్లమెంటుకు ఫిబ్రవరి 4న సంబంధిత కేంద్రమంత్రి తెలిపారని, ఈ రెండేళ్లలో 8,46,597 మంది గ్రామీణ పేదలు తమ జాబ్ కార్డులు కోల్పోయారని చెప్పారు. అకారణంగా లక్షలాదిమంది పేదలకు ఉపాధి పనులు ఆపేశారని అన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో నివసిస్తూ 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరికీ జాబ్ కార్డు పొందే హక్కు చట్టం కల్పించిందన్నారు. ఈ కార్డుల్లో 2 లేదా 3 కుటుంబ సభ్యులు ఉంటున్నారనీ, అందులో జాబ్ కార్డు పొందిన వ్యక్తి చనిపోయినా ఇతర కారణాల వల్ల ఆ జాబ్ కార్డు రద్దు చేస్తే మిగిలిన కుటుంబ సభ్యులు పని కోల్పోతారని వివరించారు. అదేవిధంగా ఉన్న ఊళ్లో వ్యవసాయ పనులు లేక సూదూర ప్రాంతాలకు నెలల తరబడి వలసలుపోయినవారి జాబ్ కార్డులు రద్దు చేసినవి గణనీయంగా ఉన్నాయన్నారు. రాష్ట్రంలో వీరిలో కొద్ది వేల మంది మాత్రమే మరణం కారణంగా తొలగించదగినవి తప్ప అత్యధిక భాగం కార్డులను తొలగించడం అన్యాయమన్నారు. ఇపుడు వారు ఉపాధి హామీ పని చేయాలంటే కార్డు రద్దయిపోందని సూపర్‌వైజర్లు పనిలో చేర్చుకోవడం లేదని తెలిపారు. ఈ ఏడాది ఇప్పటికే రాష్ట్రంలో వేసవి మొదలైందన్నారు. పనుల కోసం పేదలు ఎదురు చూస్తున్నారని చెప్పారు. మార్చి నుంచి జూన్ దాకా ఉపాధిహామీ పనులే పేదలకు ఆధారమనీ, కాబట్టి 18 ఏళ్లు నిండిన ప్రతి ఒక్కరికీ జాబ్ కార్డు, కుటుంబంలో పెళ్లయినవారికి కూడా జాబ్ కార్డులు లేక పని కోల్పోతున్నారని తెలిపారు. కాబట్టి సిఎం చంద్రబాబు చొరవ తీసుకుని అర్హులైనవారందరి కార్డులను పునరుద్దరించాలని, లేదా కొత్త కార్డులు మంజూరు చేయడానికి సంబంధిత శాఖలకు ఉత్తర్వులీయాలని శ్రీనివాసరావు లేఖలో పేర్కొన్నారు. రాష్ట్రంలో ఉపాధి పనుల కనీస వేతన బకాయిలు 2025 జనవరి 27 నాటికి రూ.67.35 కోట్లున్నట్లు సదరు మంత్రివర్యులు తెలిపారని అన్నారు. ఇవే కాక సంబంధిత జిల్లాలలో కూలీలకు చెల్లించకుండా సస్పెన్షన్ అకౌంట్‌లో వంద కోట్లు రూపాయలకు పైగా బకాయిలు ఉన్నాయని, ఈ బకాయిలను వెంటనే చెల్లించడానికి తగు ఉత్తర్వులిచ్చి, గ్రామీణ పేదలకు న్యాయం చేయాలని శ్రీనివాసరావు కోరారు.

## బీసీ రిజర్వేషన్ల పేరుతో పెద్ద కుట్ర: కవిత



ఖమ్మం జిల్లా: కేసీఆర్‌పై కక్షతో రైతులను బాధపెడుతున్నారని బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత అన్నారు. శనివారం ఆమె మీడియాతో ఇష్టాగోష్టిగా మాట్లాడుతూ.. బీసి రిజర్వేషన్ల సర్వే పూర్తి చేసి ఫిగర్స్ స్పష్టం చేయాలని.. బీసీ రిజర్వేషన్ల పేరుతో పెద్ద కుట్ర జరుగుతోందన్నారు. 46 శాతం ఉన్న బీసీలకు అదే స్థాయిలో విద్య, ఉద్యోగాల్లో అవకాశాలు ఇవ్వాలన్న కవిత.. బీసీల విద్య, ఉద్యోగ, రాజకీయ రిజర్వేషన్ల కోసం ప్రత్యేక బిల్లులు పెట్టాలని డిమాండ్ చేశారు. మూడు బిల్లులు పెట్టకపోతే ప్రభుత్వానికి చిత్తశుద్ధి లేనట్టే. మీకు నిజాయితీ ఉంటే సిన్సియర్‌గా రిజర్వేషన్లు ఇవ్వాలనుకుంటే మూడు బిల్లులు పెట్టండి. రేవంత్ రెడ్డి తనకు అవసరమైనప్పుడు బీజేపీ నేతలతో మాట్లాడిస్తుంటారు. ఖమ్మంకి ముగ్గురు మంత్రులు ఉన్నారు. నిజామాబాద్‌లో మంత్రే లేదు. కాళేశ్వరం ప్రాజెక్టు చేపట్టాం. కేసీఆర్‌పై కక్ష సాధింపు చర్యలకు దిగుతున్నారని కవిత వ్యాఖ్యానించారు.

# ఉచితాలకు బ్రేక్ పడేనా ?



ఎన్నికలకు ముందు రాజకీయ పార్టీలు ఉచితాలను ప్రకటించేసంస్కృతిని తప్పుపడుతూ దేశ సర్వోన్నత న్యాయస్థానం అయిన సుప్రీంకోర్టు ధర్మాసనం ఈ నెల 12న తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసింది. నగదు బదిలీ పథకాలు, ఉచిత రేషన్, డబ్బు అందుతున్నందున ప్రజలు పని చేయడానికి ఇష్టపడకుండా ఉండటానికి ఈ పద్ధతిని అనుమతిస్తుందని వ్యాఖ్యానించింది. పట్టణ ప్రాంతాల్లో నిరాశ్రయులకు ఆశ్రయం కల్పించే హక్కుకు సంబంధించిన కేసును విచారించిన జస్టిస్ బిఆర్ గవాయ్, జస్టిస్ అగస్టిన్ జార్జ్ మాసిహ్‌లతో కూడిన సుప్రీం ధర్మాసనం ఎన్నికలకు ముందు ఉచితాలు ఇవ్వడంపై అసహనం వ్యక్తం చేసింది. దురదృష్టవశాత్తూ ఈ ఉచితాల కారణంగా పని చేయడానికి ప్రజలు సుముఖంగా లేరు. వారికి ఉచిత రేషన్ అందుతోంది. వారు ఏ పనీ చేయకుండానే డబ్బులు తీసుకుంటున్నారు' అని జస్టిస్ గవాయ్ వ్యాఖ్యానించారు. నిరాశ్రయులను సమాజంలో ప్రధాన స్రవంతిలో చేర్చి దేశాభివృద్ధికి దోహదపడేలా చూడాలని ధర్మాసనం అభిప్రాయపడింది. దేశాభివృద్ధికి తోడ్పడటం ద్వారా వారిని ప్రధాన స్రవంతిలో భాగం చేయడానికి బదులు, పరాన్నజీవుల వర్గాన్ని సృష్టించడం లేదా? అని ధర్మాసనం ప్రశ్నించింది. మహారాష్ట్రలోని రైతులకు కూలీలు దొరకడం లేదని, వారికి ఇంట్లో ఉచితంగా సరుకులు అందుతున్నాయని జస్టిస్ బీఆర్ గవాయ్ తన వ్యక్తిగత అనుభవాన్ని వివరించారు. అభివృద్ధికోసం ప్రజలను సమాజంలో విలీనం చేయాలని సూచించారు. ఇలాంటి పరిస్థితులలో అటు రాజకీయ పార్టీలు, ప్రజలు ఆలోచించాల్సిన సమయం ఆసన్నమైంది. ఇటువంటి ప్రలోభాలు దేశ ఆర్థికాభివృద్ధికి ఆటంకం కలిగిస్తాయని తెలుసుకోవాలి. వీటి వలన అధికారంలోకి వచ్చిన ప్రభుత్వాలకు కూడా ఆర్థికంగా చాలా ఇబ్బందులు పడతాయి. ఉచితాల వలన మిగిలిన అభివృద్ధి కార్యక్రమాలకు నిధులు కేటాయించడం కష్టం. ఇటువంటి పరిస్థితులలో గతంలో సుప్రీం కోర్టు ఎన్నిక మేనిఫెస్టోల విషయలో ఇచ్చిన మార్గదర్శకాలు ఏమిటి..? మొదలైన వాటికోసం పరిశీలిద్దాం. సుప్రీంకోర్టు ఆదేశాలు: యస్. సుబ్రమణ్యం బాలాజీ వెర్సెస్ తమిళనాడు ప్రభుత్వం కేసులో 5 జులై 2013న సుప్రీం కోర్టు ఎన్నికల సంఘానికి అన్ని గుర్తింపు పొందిన రాజకీయ పార్టీలతో సంప్రదించి ఎన్నికల మేనిఫెస్టోలోని అంశాలకు మార్గదర్శకాలను రూపొందించాలని తన తీర్పులో ఆదేశించింది. మార్గదర్శకాలను రూపొందించడానికి మార్గదర్శక సూత్రాలను తెలిపింది. 'ఎన్నికల మేనిఫెస్టోలోని వాగ్దానాలను ప్రజాప్రాతినిధ్య చట్టంలోని సెక్షన్ 123 ప్రకారం అవినీతి ఆచరణగా భావించలేమని చట్టంలో స్పష్టంగా ఉన్నా ఏ రకమైన ఉచితాల పంపిణీ అయినా నిస్సందేహంగా ప్రజలందరినీ ప్రభావితం చేస్తుందనే వాస్తవాన్ని తోసిపుచ్చలేమని, ఇది స్వేచ్ఛాయుతమైన న్యాయమైన ఎన్నికల మూలాన్ని పెద్ద స్థాయిలో కదిలిస్తుందని, ఎన్నికల ప్రక్రియ స్వచ్ఛత దెబ్బతినకుండా చూసేందుకు రాజ్యాంగంలోని ఆర్టికల్ 324 ప్రకారం ఎన్నికల సంఘానికి లభించిన అధికారాల ద్వారా గతంలో మోడల్ ప్రవర్తనా నియమావళి ప్రకారం ఆదేశాలు జారీ చేసిందని, రాజకీయ పార్టీలు ఎన్నికల తేదీని ప్రకటించక ముందే తమ ఎన్నికల మేనిఫెస్టోను విడుదల చేస్తారనే వాస్తవాన్ని సుప్రీంకోర్టు గుర్తించిందని, ఎన్నికల ప్రకటనకు ముందు చేసే ఏ చర్యనైనా నియంత్రించే అధికారం ఎన్నికల కమిషన్‌కు ఉన్నప్పటికీ ఎన్నికల మేనిఫెస్టో ఉద్దేశం నేరుగా ఎన్నికల ప్రక్రియతో ముడిపడి ఉన్నందున ఈ విషయంలో మినహాయింపు ఇవ్వవచ్చని సుప్రీంకోర్టు తెలిపింది. ఎన్నికల సంఘం సూచనలు: సుప్రీం కోర్టు ఆదేశాలను స్వీకరించిన తరువాత ఎన్నికల సంఘం గుర్తింపు పొందిన జాతీయ, రాష్ట్ర రాజకీయ పార్టీలతో సమావేశాన్ని నిర్వహించి వారి వైరుధ్య అభిప్రాయాలను పరిగణనలోకి తీసుకున్న పిదప స్వేచ్ఛాయుత నిష్పక్షపాత ఎన్నికల ప్రయోజనాల దృష్ట్యా పార్లమెంటు లేదా రాష్ట్రానికి ఏదైనా ఎన్నికల కోసం ఎన్నికల మేనిఫెస్టోలను విడుదల చేసేటప్పుడు పాటించవలసిన నియమాలను ప్రవర్తనా నియమావళిలో 8వ భాగం లో మేనిఫెస్టోను చేర్చుతూ 2015 ఏప్రిల్ 24న కేంద్ర ఎన్నికల సంఘం ఉత్తర్వులు జారీ చేసింది. ఈ ఉత్తర్వుల్లో ఎన్నికల మేనిఫెస్టోలో అంశాలు రాజ్యాంగంలో పొందుపరచబడిన ఆదర్శాలు సూత్రాలకు విరుద్ధంగా ఏవీ ఉండకూడదని, మోడల్ ప్రవర్తనా నియమావళిలోని ఇతర నిబంధనల స్ఫూర్తికి అనుగుణంగా ఉండాలని, రాజ్యాంగంలో పొందుపరచబడిన రాష్ట్ర విధాన నిర్దేశక సూత్రాలు పౌరులకోసం వివిధ సంక్షేమ చర్యలను రూపొందించాలని రాష్ట్రాన్ని ఆదేశిస్తున్నాయి కాబట్టి ఎన్నికల మేనిఫెస్టోలలో అటువంటి సంక్షేమ చర్యల వాగ్దానానికి ఎటువంటి అభ్యంతరం ఉండదని, రాజకీయ పార్టీలు ఎన్నికల ప్రక్రియ స్వచ్ఛతకు భంగం కలిగించే లేదా తమ ఓటు హక్కును వినియోగించుకోవడంలో ఓటర్లపై అనవసరమైన ప్రభావాన్ని చూపే అవకాశం ఉన్న వాగ్దానాలు చేయడం మానుకోవాలని, మేనిఫెస్టోలు వాగ్దానాల హేతుబద్ధతను కలిగి ఉండాలని, నెరవేర్చడానికి సాధ్యమయ్యే హామీలపైనే ఓటర్ల విశ్వాసాన్ని కోరాలని, ప్రజాప్రాతినిధ్య చట్టం 1951లోని సెక్షన్ 126 ప్రకారం నిర్దేశించినట్లు నిషేధిత కాలంలో మేనిఫెస్టో విడుదల చేయకూడదని, ఒకేవిడత ఎన్నికల విషయంలో పోలింగ్‌కు ముందు అమలుచేసే నిషేధాజ్ఞల కాల వ్యవధిలో మేనిఫెస్టోలు ప్రకటించరాదని, ఒకటికంటే ఎక్కువ విడతల్లో ఎన్నికలు జరిగితే ప్రతి విడత పోలింగ్‌కు ముందు ప్రకటించే నిషేధాజ్ఞల వ్యవధిలో మేనిఫెస్టోలు విడుదల చెయ్యకూడదని, ఎన్నికల మేనిఫెస్టో ప్రకటించిన మూడు రోజుల్లోగా రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారికి రాజకీయ పార్టీలు అభ్యర్థులు తప్పనిసరిగా ఆంగ్ల, హిందీ భాషల్లో మూడు ప్రతులు సమర్పించాలని ఎన్నికల ప్రవర్తన నియమావళిలోని 8వ భాగంలో పేర్కొన్న విధివిధానాలకు అనుగుణంగానే మేనిఫెస్టోలో హామీలు, కార్యక్రమాలు, విధానాలు

# వివక్షపై ఓ దళితుడి వీరోచిత పోరు

అది కేరళ రాష్ట్రం. కేరళలో కుట్టనాడు వ్యవసాయ ప్రధానమైన వనరులు కలిగిన ప్రాంతం. ఇది వరి పంటకు కూడా కేంద్రం. దాదాపు రెండు వందల ఏళ్ల క్రితం వరకు ఈ ప్రాంతం ఒక భయంకరమైన మూఢ నమ్మకానికి ఆలవాలం. గత వారం రోజుల క్రితం కేరళ రాష్ట్రంలోని గ్రామీణ ప్రాంతాల్లో దళితుల, ఆదివాసుల పరిస్థితిని పరిశీలించడానికి వెళ్లినప్పుడు ఒక సంఘటన గురించి తెలుసుకున్నాం. కుట్టనాడులో అంటే కేరళలోని ఒక ప్రాంతం. ఇది త్రివేంద్రంకు దగ్గరలో ఉంటుంది. ప్రధాన పర్యాటక కేంద్రమైన అలెప్పికి సమీపంలోనే ఈ ప్రాంతం ఉన్నది. దాదాపు రెండు వందల ఏళ్లక్రితం ఈ ప్రాంతంలోని ఒక గ్రామంలో వరదల ద్వారా చెరువు తెగిపోయే ప్రమాదం ఏర్పడింది. కొద్దిపాటి గండి కూడా పడింది. అయితే అక్కడి భూస్వాముల భూములు పూర్తిగా మునిగిపోయి, పొలాలు వరదల పాలయ్యే ప్రమాదం ఏర్పడింది. అయితే ఆ భూస్వాములు గ్రామంలో ఉన్న జ్యోతిష్యున్ని సంప్రదిస్తే, ఆయన ఒక పరిష్కారం సూచించాడు. చెరువుకు పడిన గండిని పూడ్చే సమయంలో ఒక వ్యక్తిని దేవతలకు బలి ఇవ్వాలని, దానితో దేవతల ఆగ్రహం చల్లారుతుందని ఆయన సూచించాడు. అయితే దానికి ఎవరిని ఎన్నుకోవాలనే విషయాన్ని కూడా ఆయన చెప్పారు. అది అంటరాని కులాలుగా ఉన్న పరయ, పులయలను ఎన్నుకోమని ఆయన సూచన. భూస్వాములు పనికోసం కూలీలను అంటే ఆ రోజు అంటరాని కులాలుగా వున్న పులయలను పిలిచి పనికి ఆజ్ఞాపించాడు. అయితే అందులో ఒక వ్యక్తిని వాళ్లే ఎంపిక చేసి గండిలో విసిరేసి దాని మీద మట్టి పోయించారు. ఇట్లా ఒక ఊరు కాదు, చాలా ఊళ్లల్లో ఇటువంటి నరబలులకు దళితులు బలైనట్టు అక్కడ నిర్మించిన స్మారక చిహ్నాలు చెప్పకనే చెబుతున్నాయి. ప్రతి సంవత్సరం పంటల కాలం ప్రారంభమయ్యే సమయంలో ఆ స్మారక స్థలాల దగ్గర పూజలు చేస్తారని స్థానికులు చెప్పారు. మన తెలంగాణ రాష్ట్రంలో కూడా బతుకమ్మ పండుగ పుట్టుక కూడా ఇటువంటి ఒక సంఘటన జరిగినట్టు మౌఖిక ప్రచారం ఉంది. ఇట్లాగే ఒక చెరువు గండిపడితే ఎంతకు ఆ గండి పూడకపోతే, ఒక యువతి వెళ్లి ఆ గండిలో కూర్చొని, తన మీద కట్ట నిర్మించాలని త్యాగం చేసినట్టు చెబుతుంటారు. కాని ఎవరో ఒకరు కింది కులాల నుంచే ఒక మహిళను నరబలి ఇచ్చి ఉంటారు. కేరళ రాష్ట్రంలో కుల వ్యవస్థ, దాని అరాచకాలు మిగతా ప్రాంతాల కన్నా చాలా దుర్మార్గంగా ఉండేవని గత చరిత్ర పరిశోధనలు చెబుతున్నాయి. మహిళలు మీద, వారి అవయవాల మీద వందకు పైగా కన్నులు వేసినట్టు మనం చదివి ఉన్నాం. సినిమాల్లో చూసి ఉన్నాం. బ్రాహ్మణుల్లో కూడా ఎన్నో మూఢనమ్మకాలు ఉండేవి. వాటిని వాళ్లు తొలగించుకోవడానికి నంబూద్రి యోగ క్షేమ సభను ఏర్పాటు చేసుకున్నారు. అట్లాగే శూద్ర కులాలైన వారు, దళిత కులాలు కూడా అటు రాజుల దౌర్జన్యాలకు, ఇటు బ్రాహ్మణ సామాజిక ఆధిపత్యానికి నిలబడి పోరాటాలు చేశారు. ముఖ్యంగా దళిత కులంలో ఉన్న వెనుకబాటును, వాళ్లు ఎదుర్కొంటున్న కులవివక్షను ఎదుర్కోవడానికి నారాయణ గురు సాగించిన ఉద్యమం ఆ సామాజిక వర్గాన్ని ఎంతో ముందుకు నడిపించింది. అయితే ఆయా కులాల ఉద్యమాలు ప్రధానంగా ఆయా సామాజిక వర్గాల సంక్షేమాన్ని, ప్రగతిని కాంక్షించాయి. అందువల్లనే అంటరాని కులాల సమస్యలను పరిష్కరించడానికి అయ్యన్ కాళి అనే పులియ సామాజిక వర్గానికి చెందిన దళిత యువకుడు సాగించిన ఉద్యమం మరో ప్రవాహంగా ముందుకు వచ్చింది. అయ్యన్ కాళి త్రివేంద్రంకు సమీపంలోని వెంగనూరులో 1863 ఆగస్టు 28న జన్మించారు. ఆయన తండ్రి పేరు అయ్యన్, తల్లి మాల. ఈయనకు ఎటువంటి చదువు సంధ్యలు లేవు. కాని పులయలు, పరయలు ఎదుర్కొంటున్న దుర్మార్గమైన కుల అణచివేతను, అంటరాని తనాన్ని సహించలేకపోయారు. భారత దేశంలో బాబా సాహెబ్ అంబేద్కర్ సాగించిన సామాజిక విప్లవ పోరాటానికి పునాదులు వేసిన ఉద్యమాల్లో ఇది ఒకటి. బాబా సాహెబ్ అంబేద్కర్ తన అమెరికా చదువులు ముగించుకొని భారత దేశానికి తిరిగి వచ్చిన అనంతరం 1919లో ఆయన మొదటిసారిగా తన ఉద్యమ ప్రస్థానాన్ని ప్రారంభించారు. అయితే అంతకు ముందుగానే కేరళలో అయ్యన్ కాళి, తమిళనాడులో అయోతీ దాసన్, హైదరాబాద్‌లో భాగ్యరెడ్డి వర్మ, ఉత్తర భారతంలో అచ్యుత్ ఆనంద్‌లు తమ నిరసన, ప్రతిఘటన స్వరాలను వినిపించారు. ఉద్యమాలను నడిపించారు. అన్నింటికి మించి ఆ రోజుల్లోనే స్వంతంగా పాఠశాలలను నిర్మించారు. అటువంటి యోధులలో ఒకరు అయ్యన్ కాళి ఒకరు. మిగతా వాళ్లందరి కన్నా భిన్నమైన వ్యక్తి, ప్రతిఘటన తరహాలో ఉద్యమం ఆయన ప్రత్యేకత.ం

అప్పటి కేరళలోని గ్రామాల్లో దళితులకు గ్రామాల్లో నడిచే అవకాశమే లేదు. బ్రిటిష్ వాళ్లు ప్రవేశపెట్టిన విద్యాలయాల్లో ప్రవేశమే లేదు. అదే విధంగా వ్యవసాయ కూలీలుగా పని చేస్తున్న దళితులకు సరైన కూలి లేదు. సాటి మనుషులతో సమానమైన హక్కులు పక్కన పెడితే, చివరకు సాటి మనుషులుగా చూసే స్థితి గ్రామాల్లో లేదు. అందుకే అయ్యన్ కాళి తన ఉద్యమాన్ని ప్రత్యక్ష సంఘర్షణగానే ఎంచుకున్నారు. నేను ఈ సందర్భంగా వెంగనూరులోని ఆయన నివసించిన గృహాన్ని, ఆయన తన కార్యకలాపాలు కొనసాగించిన ప్రదేశాన్ని చూశాను. ఆయన స్ఫూర్తి ఇప్పటికీ ఆ యువకులను ఉత్తేజితులను చేస్తూనే ఉంది. ఆయన ప్రారంభించిన మొదటి ప్రతిఘటన ఒక సినిమా దృశ్యాన్ని తలపింప చేస్తున్నది. 1893లో ఎక్కడైతే ఆధిపత్య కులాలు నివసించే ప్రాంతం ఉందో, ఆ ప్రాంతానికి ఎడ్ల బండి మీద బయలుదేరాడు. ఆయనకు ఒక డ్రెస్ కోడ్ ఉంది కేరళ సాంప్రదాయమైన తెల్ల లుంగీ, నల్లని లాల్చి లాంటి పొడుగు చొక్కా కిరీటాన్ని తలపింపజేసే తెల్లని తలపాగా. ఆ వేషధారణలో ఎడ్లబండి మీద బయలుదేరాడు. ఒక దొరలాగా వస్త్రధారణతో ఎడ్లబండి మీద అయ్యన్ కాళి వస్తున్నాడని, ఆధిపత్య కులాలకు చెందిన నాయర్‌లు కూడబలకుకొని, అయ్యన్ కాళిని అడ్డుకోవడానికి నిశ్చయించుకున్నారు. అడ్డుకున్నారు కూడా అయితే అయ్యన్ కాళి వెనుతిరగలేదు. ఆగిపోలేదు. తన నడుముకు బిగించిన కత్తిని బయటకు తీసి ఎడ్లబండి మీది నుంచి కిందికి దుమికాడు. ఈ సంఘటనను ఊహించని నాయర్‌లు చెల్లాచెదురయ్యారు. ఈ విషయాలను ప్రస్తావించిన కేరళ దళిత కార్యకర్తలు ఆవేశంతో ఊగిపోయారు. ఇది కేరళ దళితుల్లో ఇప్పటికీ ఒక మరవలేని, మరిచిపోని పోరాట దృశ్యం. అయ్యన్ కాళి తన పోరాటాన్ని ఇట్లాగే కొనసాగించారు. తన ఎడ్ల బండి మీద ప్రతి గ్రామం వెళ్లడం, ఆధిపత్య కులాల వాడల్లో నడవడం, ఎవరైతే ఎదిరిస్తే ప్రతిఘటించడం ఇది నిత్య పోరాట రూపం. ఆయన ఆనాటి ఉద్యమం కోసం 1904 లో సాధుజన పరిపాలన సంఘాన్ని స్థాపించారు. అంటరానితనాన్ని ఎదిరించి పోరాడటంతోపాటు ఈ కులాల్లో విద్యా వ్యాప్తి చేయడానికి ఎంతో కృషిచేశారు. ట్రావెన్‌కోర్ అప్పటి సంస్థానం. అయితే పులయ, పరయలు ఇతర అంటరాని కులాల కోసం పాఠశాలలు ఏర్పాటు చేయాలని వినతి పత్రాలు అందజేశారు. అప్పటి ట్రావెన్ కోర్ దివాన్ టి. రాజగోపాల చారి 1907లో అంటరాని కులాలకు విద్యను అందించడానికి ఉత్తర్వులు ఇచ్చారు. వెంటనే 1910లో ఆ ఉత్తర్వులు కార్యరూపంలోకి వచ్చాయి. ఈ ఉత్తర్వుల ప్రకారం, అంటరాని కులాల పిల్లలకు పాఠశాలలో ప్రవేశం కల్పించాలని, ఉరుట్టం బాలం లోని విద్యాలయానికి వెళ్లారు. అయితే ఆ పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఆ బాలికను చేర్చుకోవడానికి నిరాకరించాడు. అయితే ఈ సంఘటన పులయలకు, నాయర్‌లకు ఘర్షణకు దారి తీసింది. నాయర్‌లు పులయకు చెందిన ఒక ఇల్లును తగులబెట్టారు. ఈ ఘర్షణలు వెంగనూరు చుట్టు ప్రక్కల ప్రాంతాలన్నింటికీ విస్తరించాయి. అంతిమంగా ఆ పాఠశాల కూడా దగ్ధమైపోయింది. దీనిని చరిత్ర రికార్డుల్లో 'పులియరియట్స్' అని నమోదు చేశారు.

# కేరళలో కోల్డ్ కేసును ఛేదించిన కృత్రిమ మేధ




1992లో వచ్చిన బ్రహ్మ సినిమా చూశారా? అందులో హీరోకి చిన్నప్పటి ఫొటో ఇస్తే.. పెద్దయ్యాక ఎలా ఉంటారో బొమ్మ గీసి ఇచ్చేస్తాడు. విలన్లు ఓ అమ్మాయిని చంపడం కోసం ఆమె చిన్ననాటి ఫొటో ఇచ్చి.. పెద్దయ్యాక ఎలా ఉంటుందో గీసి ఇవ్వాలని కోరతారు.. అయితే, హీరో ఆమె బొమ్మ కాకుండా చనిపోయిన తన భార్య బొమ్మ గీసి ఆ అమ్మాయిని కాపాడతాడు. అది ఆ సినిమా కథ ఇప్పుడు ఇలాంటి పనులకు ఆ బ్రహ్మ అవసరం లేదు. కొత్తగా వచ్చిన ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్(ఏఐ).. అంతకంటే ఎక్కువ పనులే చేస్తోంది. దైనందిన జీవితంలోనే కాదు.. నేర పరిశోధనలోనూ కీలకపాత్ర పోషిస్తోంది. పోలీసులకు సవాల్‌గా నిలిచిన కేసుల చిక్కుముళ్లను సునాయాసంగా విప్పి.. నేరస్తులను కటకటాల వెనక్కి నెడు తోంది. కేరళలో 19 ఏళ్లుగా మూలనపడి ఉన్న కేసును ఈ అభినవ బ్రహ్మ సునాయాసంగా ఛేదించింది.

19 ఏళ్ల క్రితం..

అది కేరళ కొల్లాం జిల్లాలోని అంచల్ పట్టణం 2006 ఫిబ్రవరి 10 సాయంత్రం ఆరు గంటలు.. స్థానిక పంచాయతీ కార్యాలయంలో పనిచేసే శాంతమ్మ అప్పుడే ఇంటికొచ్చి లోపలకు వెళ్లారు. అంతే.. ఒక్కసారిగా నిర్ఘాంతపోయారు. గది మొత్తం రక్తసిక్తంగా కనిపించింది. తన ఒక్కగానొక్క కుమార్తె, రంజని, ఆమె 17 రోజుల కవలు పిల్లలు రక్తపు మడుగులో విగతజీవులుగా పడి ఉన్నారు. ఎవరో వారు ముగ్గురినీ అత్యంత పాశవికంగా గొంతు కోసి చంపేశారు. 17 రోజుల పసిపిల్లలనే కనికరం లేకుండా దారుణానికి తెగబడ్డారు. దర్యాప్తు ప్రారంభించిన పోలీసులు.. అక్కడ లభించిన ద్విచక్ర వాహనం ఆధారంగా ఆర్మీలో పనిచేస్తున్న దివిల్, రాజేశ్ ఈ హత్యలకు కారణమని ప్రాథమిక నిర్ధారణకు వచ్చారు. కానీ ఎంతగా గాలించినా వారి ఆచూకీ దొరకలేదు. 2010లో ఈ కేసు సీబీఐకి బదిలీ అయింది. అయినా నిందితుల జాడ తెలియలేదు.

ఏఐ రాకతో..

ప్రస్తుతం నేరపరిశోధనలోనూ ఏఐ కీలకంగా మారింది. ఈ నేపథ్యంలో రంజని, ఆమె పిల్లల హత్య కేసును ఏఐ సాయంతో పరిష్కరించాలనే ఆలోచనతో దర్యాప్తు అధికారులు మళ్లీ రంగంలోకి దిగారు. ఇప్పటికే ఈ ఘటన జరిగి 19 ఏళ్లు పూర్తయింది. తమ దగ్గర ఉన్న ఆధారం రాజేశ్ ఫొటో ఒక్కటే. అది కూడా 19 ఏళ్ల క్రితం నాటిది. ఆ ఫొటో సాయంతో అతడిని పట్టుకోవడం ఎలా అని ఆలోచించిన అధికారులకు ఓ ఐడియా వచ్చింది. వెంటనే రాజేశ్ పాత ఫొటోను ఉపయోగించి.. అతడు 19 ఏళ్ల తర్వాత ఎలా ఉంటాడో ఏఐ సాయంతో ఓ ఫొటో సృష్టించారు. అనంతరం వివిధ సామాజిక మాధ్యమాల్లో ఉన్న లక్షలాది ఫొటోలను ఏఐను ఉపయోగించి జల్లెడ పట్టగా.. ఓ పెళ్లి ఫొటోలో ఉన్న వ్యక్తి 90 శాతం మేర మ్యాచ్ అయ్యాడు. వెంటనే వివరాలు సేకరించిన దర్యాప్తు అధికారులు పుదుచ్చేరి వెళ్లి రాజేశ్‌ను, అతడి ద్వారా దివిల్‌ను గుర్తించి అరెస్టు చేశారు.

ఇంతకీ ఏం జరిగింది?

ఒకే గ్రామానికి చెందిన రంజని, దివిల్ ప్రేమించుకున్నారు. ఈ క్రమంలో ఆమె గర్భవతి అయింది. దీంతో దివిల్ ఆమెకు దూరంగా ఉండటం ప్రారంభించాడు. 2006 జనవరిలో ఆమె కవల పిల్లలకు జన్మనిచ్చింది. తనను మోసం చేసిన దివిల్ పై న్యాయపోరాటానికి సిద్ధమైంది. ఈ విషయం తెలుసుకున్న దివిల్.. రంజని అడ్డు తొలగించుకోవాలని కుట్ర పన్నాడు. ఇందుకోసం ఆర్మీలోనే తనతో పనిచేస్తున్న రాజేశ్ సహాయం కోరాడు. వారి పథకంలో భాగంగా రాజేశ్ అంచల్ వచ్చి.. తనను అనిల్ కుమార్‌గా రంజనికి పరిచయం చేసుకున్నాడు. దివిల్‌పై పోరులో సహకరిస్తానని నమ్మబలికాడు. ఈ నేపథ్యంలో తన పిల్లలకు తండ్రి దివిల్ అని.. అతడికి డీఎన్ఏ పరీక్షలు చేయించాలని కేరళ మహిళా కమిషన్‌ను ఆశ్రయించిన రంజని.. ఆ మేరకు ఉత్తర్వులు పొందింది. దీంతో సాధ్యమైనంత త్వరగా రంజనిని అంతం చేయాలని దివిల్, రాజేశ్ నిర్ణయానికి వచ్చారు. ఫిబ్రవరి 10న రంజని ఇంటికి వచ్చిన రాజేశ్.. పిల్లల పుట్టినరోజు ధ్రువీకరణ పత్రాలు తీసుకురావాలని చెప్పి శాంతమ్మను పంచాయతీ ఆఫీసుకు పంపించాడు. ఆమె వెళ్లిన వెంటనే రంజనిని గొంతు కోసి చంపేశాడు. తర్వాత 17 రోజుల ఇద్దరు పసికందులను కూడా అలాగే చంపి, అక్కడ నుంచి జారుకున్నాడు. తర్వాత ఇరువురూ ఏమీ తెలియనట్టుగా పఠాన్ కోట్‌లోని ఆర్మీ బేస్ క్యాంపునకు వెళ్లిపోయారు. దర్యాప్తులో భాగంగా వీరిని నిందితులుగా గుర్తించిన పోలీసులు పఠాన్ కోట్ ఆర్మీ బేస్‌కు వెళ్లారు. అయితే, అప్పటికే ఇరువురూ అక్కడ నుంచి పరారయ్యారు. అక్కడ నుంచి పుదుచ్చేరి వెళ్లిపోయి విష్ణు, ప్రవీణ్ కుమార్ అనే తప్పుడు పేర్లతో ఇంటీరియర్ డిజైనర్లుగా అవతారమెత్తారు. ఈ క్రమంలో ఓ వివాహ వేడుకలో తీసిన ఫొటోలో ఉన్న రాజేశ్‌ను ఏఐ గుర్తించడంతో ఇరువురూ కటకటాల వెనక్కి వెళ్లారు.